# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

మార్చి - 2015

సంపుటి- 41 సంచిక : 03



## సంపాదక వర్గం

కె.జోజయ్య, ప్రధాన సంపాదకులు
పి.బాబురెడ్డి
ఐ.వెంకటేశ్వరరావు
సిహెచ్.సుభాష్‌చంద్రబోస్
ఎన్.కుమార్ రాజా
టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు
సిహెచ్.శ్రీహరి


## ఈ సంచికలో...


| | |
|---|---|
| ఏపిఎస్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం! | -04 |
| శాసన మండలి ఎన్నికలు - రెండు దృశ్యాలు | - 05 |
| యుటియఫ్, పిడిఎఫ్ బలపరచిన..... | -07 |
| రాము సూర్యారావు నామినేషన్ | -08 |
| కెఎస్ లక్ష్మణరావు నామినేషన్ | -09 |
| అంతర్జాతీయ మహిళా దినోత్సవం | -10 |
| ఎస్‌టిఎఫ్ఐ జాతీయ మహాసభలు | -12 |
| విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని ... | -13 |
| అవిశ్రాంత పోరాటయోధుడు విఎస్ఆర్ | -14 |
| మూలిగే ప్రభుత్వ విద్యపై అసర్ రిపోర్ట్ | -15 |
| బడ్జెట్ అంటే? | -17 |
| EQUAL? | -18 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -19 |
| ప్రశ్నోత్తరాలు | -20 |
| క్లస్టర్ స్కూల్స్‌పై పోరాటం - అనుభవం | -21 |
| ఉద్యమవార్తలు | - 23 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -32 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా : | ₹ | 1000-00 |
| 5 సం॥ చందా : | ₹ | 550-00 |
| సం॥ చందా : | ₹ | 120-00 |
| విడిప్రతి : | ₹ | 10-00 |

SBI Online
A/c No. 30206957939



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2573763
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya@gmail.com


# ఈ ఎన్నికల్లో సవాల్ని సవాలుగా స్వీకరిద్దాం!

ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలంటే నిజాయితీగా, నిరాడంబరంగా జరుగుతాయని, జరగాలని ఎవరైనా అనుకొంటారు, ఆశిస్తారు. విద్యారంగంపై విస్తృత చర్చ చేస్తారనీ, చెయ్యాలనీ ఎవరైనా నమ్ముతారు, కోరుతారు. ఉపాధ్యాయ సంఘాలే ఈ ఎన్నికల్ని శాసిస్తాయని చరిత్ర తెలిసిన రాజకీయ పార్టీలు జంకుతాయి, దూరంగా ఉంటాయి.

ఇప్పుడు వీటన్నిటిని తారుమారు చెయ్యాలనే కుట్ర పెద్దఎత్తున జరుగుతోంది. విద్యా రంగాన్ని కబళించాక కార్పోరేట్ శక్తులు సమాజాన్ని సైతం కబళించేందుకు రాజకీయాల్లోకొచ్చి, మరో ముందడుగేసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి సైతం జొరబడుతున్నాయి.

ఒకవైపు ప్రభుత్వం రేషనలైజేషన్ పేర పోస్టులు కుదిస్తోంది. క్లస్టర్ స్కూళ్ళ సాకుతో స్కూళ్ళను మూసేస్తోంది. ఆధునీకరణ అంటూ మున్సిపల్ స్కూళ్ళను కార్పోరేట్ విద్యా సంస్థలకు అప్పగిస్తోంది. ఇవన్నీ చాలక వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల పిల్లల్ని ప్రైవేట్ స్కూళ్ళలోకి ఫీజులు చెల్లించి మరీ పంపుతోంది. ఇవన్నీ బడా ప్రైవేట్ విద్యా సంస్థల కోసమే. శాసనమండలి ఈ విధానాల్ని చర్చిస్తుందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఈ పాత్రను శక్తివంతంగా పోషించాలని మనం కోరుకొంటాం. కానీ కార్పోరేట్ విద్యా శక్తులు దీన్ని మరో కోణం నుంచి చూస్తున్నాయి. సర్వ శక్తులూ వొడ్డి కోట్లు కుమ్మరించి, పాలక పార్టీల్ని తోడు పెట్టుకొని పోటీకి దిగుతున్నాయి.

కార్పొరేట్ విద్యారంగ విధానాలకూ విస్తరణకూ ప్రభుత్వ టీచర్ల నుంచి ఆమోదముద్ర వేయించుకోవడం, ఉపాధ్యాయుల ప్రతినిధులుగా అవతారమెత్తి ప్రైవేట్ విద్యను మరింత పదిలం చేసుకోవడం వీరి దుర్మార్గపు ఎత్తుగడ. దీనికి శిఖండి పాత్రను కొన్ని సంఘాలు పోషిస్తున్నాయి. భస్మాసురుణ్ణి కొన్ని సంఘాలు తలపిస్తున్నాయి.

దీంతో సకలవిధ కాలుష్యాలూ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లోకి ప్రవహించాయి. తాయిలాలతో టీచర్లను కొనుగోలు చేసి సమాజంలో వీరిపట్ల ఏవగింపు కల్గిస్తే తమ పని మరింత సజావుగా జరుగుతుందనే వ్యూహం తెరమీదికొస్తోంది.

నిజంగా మనమంత బలహీనులమా? అమాయకులమా? సవాల్ని సవాలుగా స్వీకరించి సగటు టీచరు విశ్వరూపాన్ని సాక్షాత్కరింపజేసుకొనే సందర్భమిది. తమల్ని చులకన చెయ్యాలనుకొంటే పలచ పడ్డంగాదు అగ్నిగోళాల్ని తలపిస్తామని ఎదురు సవాలు చెయ్యాల్సిన తరుణమిది.

కె.ఎస్.లక్ష్మణరావు, రాము సూర్యారావులు నిబద్ధతకు, నిజాయితీకి ప్రతిరూపాలు. వాళ్ళని గెలిపిద్దాం. రోజూ పిల్లలకు పాఠాలు చెప్పే మనం ఇప్పుడు కార్పొరేట్లకు గుణపాఠం చెబుదాం!

# ఏవిఎస్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం!

**పి.బాబురెడ్డి**
యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) నిర్మాతగాను, 25 సంవత్సరాలపాటు యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగాను, "ఐక్య ఉపాధ్యాయ" పత్రిక సంపాదకునిగాను బహుముఖ బాధ్యతలు నిర్వహించిన అప్పారి వెంకటస్వామి గురించి వ్రాయడమంటే యుటియఫ్ ఉద్యమ చరిత్రే అవుతుంది. యుటియఫ్ ఆవిర్భవించిన నాటి నుండి ప్రతి ఘట్టంలో ఏవిఎస్‌ది కీలకపాత్ర. ఇందుకోసం ఉన్న ఊరు విడిచి పూర్తికాలం కార్యకర్తగా, అసమాన త్యాగంతో ఉద్యమమే జీవితంగా పనిచేశారు ఏవిఎస్. యుటియఫ్ మొదటితరం నాయకత్వానికి మూల స్థంబాలలో ఒకరైన ఏవిఎస్, మైనేని, రామిరెడ్డిల సమన్వయంతో, చెన్నుపాటి వారసత్వ లక్షణాలతో సంఘాన్ని నిర్మించారు, నడిపించారు. శాఖోపశాఖలు గా విస్తరించిన నేటి మన ఉద్యమం ఆయన పెంచి పోషించిందే! ఇందుకోసం 16 సంవత్సరాల సర్వీస్ వదులుకొని పూర్తికాలపు కార్యకర్తగా సంఘం ఇచ్చే అలవెన్స్‌తో జీవితం గడిపారు.



చెన్నుపాటి భావాలకు వారసులైన వారికి, విరోధులైన వారికి, ప్రజాస్వామిక పద్ధతులకు, నిరంకుశత్వానికి మధ్య జరిగిన సంఘర్షణలో చెన్నుపాటి వారసునిగా ఏవిఎస్ నిలిచారు. ఫలితంగా 1974, ఆగస్ట్ 10న ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఆవిర్భవించింది. 1974 అక్టోబర్‌లో రాజమండ్రిలో ప్రథమ మహాసభ నిర్వహించారు. నాటి నుండి యుటియఫ్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు, అన్ని మేనేజిమెంట్లకు విస్తరించి, అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు నాయకత్వం వహిస్తూ తిరుగులేని శక్తిగా ఎదిగింది.

**నిర్మాణం పట్ల ప్రత్యేక దృష్టి :** పటిష్టమైన నిర్మాణమే పదునైన ఉద్యమానికి పునాదిగా ఏవిఎస్ భావించేవారు. అందుకే అన్ని స్థాయిల్లో నిర్మాణాల పట్ల పలు జాగ్రత్తలు తీసుకొనేవారు. అన్ని స్థాయిల్లో సంఘ నిర్మాణంలో నిబంధనావళిని ఖచ్చితంగా అమలు జరపాలని పట్టుబట్టే వారు. సమిష్టి నిర్ణయం, వ్యక్తిగత బాధ్యత అనే ప్రజాస్వామిక సూత్రాన్ని అమలు పరిచేవారు.

**ఆర్థిక క్రమశిక్షణ :** ఆర్థిక విషయాల్లో నిక్కచ్చిగా వుండడం. జమాఖర్చులు చెప్పడంలో ప్రత్యేక ఒరవడి తీసుకొచ్చారు. సంఘం డబ్బు ఒక్కపైసా కూడా దుర్వినియోగం, దుబారా కావడం సహించేవారు కాదు.

**కార్యకర్తల స్థాయి పెంచడం :** కార్యకర్తల పట్ల ఆదరాభిమానాలు కలిగి వుండడం, అప్యాయంగా మాట్లాడడం, చిరునవ్వుతో ప్రతి ఒక్కరిని పలకరించి యోగక్షేమాలడగడం ఆయన ప్రత్యేక శైలి. కార్యకర్తల్లో ఉద్యమ అవగాహన, రాజకీయ పరిజ్ఞానం పెంచడానికై సిలబస్ రూపొందించి శిక్షణా తరగతులు నిర్వహించేవారు. ఉద్యమచరిత్రను చెప్పడంలో ఆయనకు ఆయనే సాటి. కార్యకర్తలను గుర్తించి వారి స్థాయిని పెంచి నాయకత్వ స్థానాలకు ప్రమోట్ చేసేవారు. మంచి టీచరు మాత్రమే మంచి నాయకుడు కాగలడని పదేపదే కార్యకర్తలకు చెప్పేవారు.

**ఐక్యఉపాధ్యాయను తీర్చిదిద్దడం' :** 1975 జనవరిలో యుటియఫ్ అధికార వాణిగా ఐక్యఉపాధ్యాయ మాసపత్రికను ప్రారంభిం చడం జరిగింది. ఓ రచయితగా అనేక కథలు, వ్యంగ్య రచనలు పాఠకులను చైతన్యపరిచేలా వ్రాసేవారు. ప్రధాన సంపాదకునిగా ప్రభుత్వ విధానాలు ఎండ గట్టడంలో, ఉపాధ్యాయ సంఘాల విచ్ఛిన్నకర ధోరణులు ఎత్తి చూపడంలో నిరంతర కృషి చేసేవారు.

నేడు ప్రపంచీకరణ, సంస్కరణల ప్రభావం, కార్పొరేట్లకు కొమ్ముకాచే ప్రభుత్వ విధానాల ఫలితంగా సామాజిక పరిస్థితుల్లో తీవ్ర మార్పులు చోటు చేసు కొంటున్నాయి. పాలకుల విధానాలు సంఘాలను, ఉద్యమాలను నిర్వీర్యం చేస్తున్నాయి. హక్కులను కాలరాస్తున్నాయి. ప్రజాస్వామిక, లౌకిక విలువలపై దాడి పెరుగుతోంది. సామాజిక సంబంధాలు కుంచించుకపోతున్నాయి. వ్యక్తివాదం ముందు కొచ్చింది. వినిమయ సంస్కృతి జీవన విధానంగా, స్వంత ప్రయోజనాలే జీవిత లక్ష్యాలుగా మారి పోయాయి. ఆందోళనలు, పోరాటాల కోసం ఒకటి రెండ్రోజులు సెలవు పెట్టడమే పెద్ద త్యాగం క్రిందకు మారిపోయింది. తక్షణ ఫలితాల కోసం అన్ని విలువలు వదిలేసే తత్వం వ్యక్తిత్వంగా రూపు దిద్దుకొంటోంది.

ఈ సామాజిక విధ్వంసక నేపథ్యంలో మనం ఏవిఎస్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆయన ఆదర్శాలను అందుకోవాలి. ప్రజాతంత్ర ఉద్యమాల బలోపేతానికి మనవంతు కృషి చేయాలి. విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల హక్కుల కోసం, సమాజ మార్పుకోసం పునరంకితం కావడమే ఏవిఎస్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి!

## ఏవిఎస్ వర్ధంతి సభలు జరపండి


**ఉపాధ్యాయ ఉద్యమ అగ్రనాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 2001 మార్చి 21న మరణించారు. ఆదర్శ వంతమైన, త్యాగపూరితమైన ఆయన జీవితం నేటితరం ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకం. రాష్ట్రంలో అన్ని జిల్లా / డివిజన్ / పట్టణ / మండల కేంద్రాలలో మార్చి 21 నుండి 31 వరకు ఏవిఎస్ వర్ధంతి సభలు నిర్వహించి నివాళులర్పించాలని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగ పరిస్థితులను వివరించి తదుపరి కార్యాచరణ కు ఉపాధ్యాయులను సిద్ధం చేయాలని యుటియఫ్ కోరుతున్నది.**

# శాసనమండలి ఎన్నికలు – రెండు దృశ్యాలు

# మనవైపు ఎవరు? మనం ఎవరివైపు?

ప్రస్తుత శాసన మండలి ఎన్నికలు రెండు చిత్రాల్ని స్పష్టంగా ఆవిష్కరిస్తున్నాయి. ఒకటి రంగు రంగుల చేట సైజు కరపత్రాలతో, అభ్యర్థుల దరహాసాల్ని దర్పంగా ఒలకపోసే హోర్డింగులతో, పత్రికల నిండా వ్యాపార ప్రకటనలతో, రాజకీయ దిగ్గజాల రంగప్రవేశాలతో, భారీ విందులతో, పడవ కార్లతో, దినసరి వేతన ప్రచారాంగదళాలతో, తాయిలాల ఊరింపులతో సకల కాలుష్యాల సంగమంగా నడుస్తున్న దృశ్యం.

రెండోది నిజాయితీగా చేసింది చెప్పుకొంటూ, ఇంటింటికీ తిరుగుతూ, టీచర్లను ఒప్పించుకొంటూ, వినయంగా అడిగిన దానికి జవాబులుచెప్పుకొంటూ, వారినీ వెంట కలుపుకొంటూ, ఎవరి ఖర్చులు వారు భరించుకొంటూ, నిరాడంబరంగా మన సంఘాల కార్యకర్తలు చేస్తున్న ప్రచార దృశ్యం.



వి.బాలసుబ్రహ్మణ్యం
శాసనమండలి సభ్యులు

ఒకవైపు అన్నీ మేమే చేశామని, మేము లేకుంటే సూర్యోదయ సూర్యాస్తమయాలు జరగనే జరగవని టీచర్లంతా అమాయకులన్నట్లు, టీచర్ల సంఘాల అవసరమే లేదన్నట్లు సాగుతున్న కోలాహలం.

మరోవైపు ఉద్యమాలే అంతిమమనీ, ఎమ్మెల్సీలు ఉద్యమాలకు తోడుగా నిలబడుతూ శాసన మండలి లోపలా, బయటా పోరాటం చేసే బాధ్యత నెరవేర్చాలని, ఉపాధ్యాయుల్ని చైతన్యపరుస్తూ, వారిని మరోమెట్టు ఎక్కిస్తూ చేస్తున్న మన ప్రచారం.

కార్పొరేట్ విద్యాసంస్థల అధిపతులు ప్రభుత్వ టీచర్ల ఓట్లతో ఎమ్మెల్సీలై ప్రభుత్వ రంగాన్ని కూకటి వేళ్ళతో పెకలించాలనే దుర్మార్గం ఒక దృశ్యం. ప్రభుత్వ రంగానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఉపాధ్యాయుల్నే మోహరింపచేసి వారి భుజాలపై నుంచి తుపాకులు పేల్చాలనుకొనే రాజకీయ పన్నాగమిది. తమ విధానాల్ని, తమ విస్తరణనీ, తమ దిక్కుమాలిన విలువల్ని ప్రభుత్వ టీచర్ల చేత ఆమోదింపజేసుకొనే కుతంత్రమిది. ప్రభుత్వ విద్యారంగం కష్టాల గురించీ, వాటి పరిరక్షణావసరాల గురించీ, తాము దీనికోసం చేసిన కృషి గురించీ వీళ్ళు ఒక్క మాటంటే ఒక్క మాట చెప్పరు. ప్రపంచమంతా చూచినా, మన దేశంలోనూ చూచినా విద్యారంగంలో ముందున్న ప్రతిచోటా ప్రభుత్వ రంగంలోనే పాఠశాల విద్య పదిలంగా వున్న సంగతి వీరి నోట రాలితే ఒట్టు. అసలింత దూరం చర్చలోకే వీళ్ళు వెళ్ళరు. మనల్ని వెళ్ళనివ్వరు.

దీనికి భిన్నంగా మనవైపున వున్నవారు ప్రభుత్వ రంగంలో సుదీర్ఘకాలం పనిచేసి గొప్ప ఉపాధ్యాయులుగా పేరొంది, అపార శిష్యగణాదరణ పొంది, బోధనాధ్యయనాలే సర్వస్వంగా జీవితాంతం వ్యవహరిస్తున్నవారు. వీరిలో ఒకరైతే తన 42 ఎకరాల భూమిని పేద పిల్లల కోసం వెచ్చించి, వేలాది మందికి తన జీతం నుంచి ఫీజులు కట్టి, పదవీ విరమణ చేసినా తన ఇంటినే విద్యా శరణాలయంగా మార్చిన మేటి గురువు. మరొకరు మరిచిపోని గురువుగా పిల్లల హృదయాల్లో నిలిచిపోయి, ఏ అంశంపైలఃనయినా సాధికారికంగా విశ్లేషిస్తూ, ప్రభుత్వ విద్యారంగానికి ఈ ఎనిమిదేళ్ళూ కొండంత అండగా నిలబడి పోరాడిన యోధుడు. వాళ్ళకి ఆస్తుల్లేవు, ఆశయాలు తప్ప. వాళ్ళు విలాసా లెరుగరు, విద్యా దానాలు తప్ప. వీళ్ళు మన ప్రతినిధులు.

శాసనమండలి ఎనిమిదేళ్ళ నుంచి అస్తిత్వంలో వుంది. ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులుగా వున్నవారు ఈ కాలంలో ఎలాంటి ప్రసంగాలు చేశారో, ఏయే సూచనలు చేశారో, ఎన్నెన్ని ప్రశ్నలు వేశారో అద్దంలోలా మనం రికార్డుల్లో చూడవచ్చు. ఇవి ప్రభుత్వ విద్య పట్ల వీరికున్న నిబద్ధతనూ, సాధికారతనూ నిరూపిస్తాయి. వీటిని ప్రచురించి పంచిపెట్టవచ్చు. ఈ ఊసేలేని పార్శ్వం ఒకటి.

వందల ప్రశ్నలు వెయ్యడమేగాక ప్రతి అంశాన్ని ప్రతి రోజూ స్పృశించి, నిర్మాణాత్మక సలహాలిచ్చినవారు, అవసరమైతే నిర్మొహమాటంగా విమర్శించిన వారు రెండో పార్శ్వంలో వున్నారు. వారి ప్రసంగాలు పుస్తకాలుగా ప్రచురిత మవుతున్నాయి. అన్ని వర్గాల ప్రశంసల్ని చూరగొంటున్నాయి.

ఎవరు అధికారంలో వుంటే వారివైపు నిమిషాల్లో చంక్రమణాలు చేసిన టీచర్ ఎమ్మెల్సీలున్నారు. ఏక కాలంలో రెండు పార్టీల్నీ అలరించిన వారికీ కొరతేం లేదు. నిర్లజ్జగా ఇదంతా టీచర్ల కోసమేనని వీరు చెప్పుకొంటారు కూడా. కౌన్సిలింగుకు తూట్లు పొడిచి ప్రభుత్వ బదిలీలు చెయ్యించడం లాంటి పైరవీలు చెయ్యడం తప్ప వీరు సాధించిందేమీ లేదు.

నలుగురు ముఖ్యమంత్రులు మారినా, రెండు పార్టీలు మండలిలో అటూ ఇటూ సీట్లు మారినా మధ్యలో వున్న పిడియఫ్ ఎమ్మెల్సీలు నిశ్చలంగా వున్నారు. అచ్చమైన గురువుల్లా మంచి చేస్తే ప్రోత్సహించడం, దారితప్పితే నిర్మొహమాటంగా మందలించడం వీరు తొణుకూ బెణుకూ లేకుండా చేస్తున్నారు. ఎనిమిదేళ్ళు పదవుల్లో వున్నా వీరి నడకలో మార్పులేదు. మాటలో తేడా లేదు. వీరికున్న గౌరవం అడుగడుగునా స్పష్టమే.

ఇంకో ధోరణి ఏమంటే పాలక పక్షంతో మంచిగా వుంటే పనులన్నీ జరిగిపోతాయని జరిగినవన్నీ పాలక పార్టీల దయాదాక్షిణ్యాలతోనే జరిగాయని, దానికి తాము మధ్యవర్తిత్వం నడిపించి టీచర్లకన్నీ వార్చి వడ్డిస్తామని వొప్పించ బూనుకోడం "ఇక సంఘాల అవసరం లేదు. ఉద్యమాలతో పనిలేదు. అసలు ప్రభుత్వాలు మనకు ఏ కష్టాలు తీసుకురావు. అవి మాత్రం తప్పులు కూడా చెయ్యవు. ఒక పార్టీ ఏమిటి? ఏ పార్టీ వుంటే దానితో నెయ్యం కడతాం. మీరు నిశ్చింతగా నిద్రపొండి" అనేది వీరి తత్వం, తర్కం.

సంఘాలూ, ఉద్యమాలు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాయి. నిరంతరం నిఘాతో వుంటాయి. అవసరమైనపుడు పోరాటాలు చేస్తాయి. అందుకోసం టీచర్లను సంఘటిత పరుస్తాయి. సమైక్యం చేస్తాయి. సమరశీల చైతన్యాన్ని అలవర్చి, నాయకత్వం వహించి ముందుకు నడిపిస్తాయి. ఇలా అప్రమత్తంగా వుంటేనే ప్రభుత్వాలు అంతంత

మాత్రమైనా మన కనుకూలంగా వుంటాయి. వాటి సహజ స్వభావం మాత్రం కోటీశ్వరుల కొమ్ముగాయడం. బడుగు వేతన జీవుల్ని బలిపశు వుల్ని చేయ్యడం. ఇప్పటిదాకా మనం సాధించుకొన్నవన్నీ ఇలా పోరాడి, బేరసారాలాడి తెచ్చుకొన్నవే. ఇది మన తాత్వికత, మన అనుభవం.

ఇవన్నీ ఒక ఎత్తయితే మరో ఎత్తు వీటన్నిటినీ తలదన్నేది టీచర్లని టోకున కొనడం. తాయిలాలిచ్చి, ప్రలోభపెట్టి, దానికోసం దళారీ వ్యవస్థను సృష్టించుకొని, కార్పొరేట్ ఉద్యోగుల యంత్రాంగంతో చివరాఖరి రాత్రి అన్నీ నడిపించెయ్యడం. వినడానికే ఇది జుగుప్సాకరం. పిల్లలకు నీతి బోధచేసి మంచిని మంచిగా చెడును చెడుగా విడమర్చి చెప్పి భావి సమాజానికి నైతిక వీరతిలకం దిద్దాల్సిన ఉపాధ్యాయుల్ని, వీళ్ళ ఆత్మగౌరవాన్ని, సమాజంలో వాళ్ళకున్న మహోన్నత స్థానాన్ని ధ్వంసం చెయ్యడమిది. ఇదో రాక్షస రాజకీయ క్రీడ. ఇదో అధికారాహం కారాల దాష్టీకం. గురువుల్ని పలచన చేసి, పతనం చేసి సమాజానికి సమాజాన్నే కుళ్ళగింప జేసే హైన్యం. రాజకీయ పార్టీలు కూడా ఇంత నీచానికి ఒడిగట్టవు. పవిత్రమైన విద్యతో వ్యాపారం చేసి, చిటికలో కోట్లకు పడగలెత్తిన బేహారులు మాత్రమే దీనికి ఒడిగట్టగలరు. ఇదో క్షీణ సంస్కృతి. క్రోనీ క్యాపిటలిస్టుల క్షీణ సంస్కృతి!

దీనికి పోటీగా మనం చెపుతున్న దేమిటి? చూపుతున్న దేమిటి? చేస్తున్న దేమిటి? మన అభ్యర్థు లిద్దరూ మామూలు మాస్టార్లు. శిష్యగణమే గాదు సమాజం సైతం చేతులెత్తి నమస్కరించే మంచి మాస్టార్లు. గురువుల్ని తీర్చిదిద్దిన గురువులు. సాదా సీదా జీవితం వారికి తెచ్చి పెట్టుకొన్న ఆభరణం కాదు, సంతరించుకొన్న స్వభావం. మన దృష్టిలో టీచర్లు సమాజ నిర్మాతలు. పసిపిల్లల హృదయాల్లో చెరగని ముద్ర వేసే చైతన్యమూర్తులు. వాళ్ళు పలచబారితే తరానికి తరాలే డొల్లలుగా మారుతాయి. ఇంతకన్నా ప్రమాదం మరొకటి వుండదు. వాళ్ళని సంఘటితం చేసే మిత్రులం మనం. సమాజానికి దివిటీలు వారు. వాళ్ళకి తోడు మనం. వాళ్ళలో వాళ్ళం మనం. దీనికే మనం ఈ బరిలోకి దిగాం. ఓ కర్తవ్యంగా ఇందులో అడుగు పెట్టాం. సమర్థవంతంగా దీన్ని చేసి మరీ చూపిస్తున్నాం.

ఇక్కడితో ఈ కథ ముగిస్తే బాగుణ్ణు. చరిత్రలో మరో చీకటి అధ్యాయమూ ఇటీవల మొదలైంది. ఉపాధ్యా సంఘాలే, గతమెంతో ఘనకీర్తి గల సంఘాలే ఈ కార్పొరేట్, ధనిక వర్గాలకు వత్తాసు పల్కుతున్నాయి. కొన్ని సంఘాలు అప్పటికప్పుడు పుట్టుకొస్తున్నాయి. కొన్ని ప్రవాహంలో కొట్టుకుపోతూ పవిత్ర స్నానం చేస్తున్నామను కొంటున్నాయి. అందరూ మాటల్లో ప్రభుత్వ విద్యా పరిరక్షణా కంకణ ధారులే! అందరూ ఉపాధ్యాయ సేవాతత్పరోత్తములే. ఈ ఎన్నికల యుద్ధంలో మాత్రం ఈ కోటలు దాటే మాటల్ని మూటగట్టి, జమ్మిచెట్టు మీది కెక్కించి కుబేరుల కనుసన్నల్లో నడుస్తున్నారు. వారిని తాము నడిపిస్తున్నామని భ్రమపడి భస్మాసుర హస్తం నెత్తిన పెట్టుకొంటున్నారు.

ఈ కట్టె వంకర కూడా ఎన్నికల సంఘర్షణ పొయ్యిలో సరిగావల్సిందే. మథనంలో నుంచే మంచీ చెడూ వేరు వేరవుతాయి. దీనికీ సిద్ధపడాల్సిందే. దీన్ని ఒక సవాలుగా స్వీకరించాల్సిందే. అట్టడుగు అనుభవం ఏమంటే ఏ సంఘ సగటు కార్యకర్తకైనా ఒక విచక్షణ వుంటుంది. ఒక ఒత్తిడి వుంటుంది. వాస్తవాన్ని విడిచి అతడు పారిపోలేడు. తప్పుదారి బట్టి వెంటనున్న వారిని వదలుకోలేడు. సమాజంలో చులకన కాలేడు. అతన్ని అతని అనుభవం నిలబెడుతుంది. అనుబంధాలు నడిపిస్తాయి. వాళ్ళకు వాస్తవం వాస్తవంగానే కన్పిస్తుంది. ఇదే ఏ సమాజానికైనా శ్రీరామరక్ష.


ఇప్పుడు టీచర్లుగా మనం తేల్చుకోవాల్సింది ఎవరం ఏవైపు అని. ఎవరితో నడిస్తే ఎక్కడికి పోతామని. ఈ తేల్చుకోడం మనల్ని మనంగా వుంచుకోడం కోసం, కాపాడుకోవడం కోసం.

ఎన్నికలంటే ఓట్లు, ప్రచారాలూ, పంపకాలూ, పదవులూ కాదు. మన మెక్కడున్నామో అద్దంలో లాగా ఎన్నికలు చూపిస్తాయి. వినమ్రంగా ఎగాదిగా చూచుకొని సరిచేసుకోవాల్సిన బాధ్యత మనది. ఎన్నికలు ఒక విస్తృత చర్చకు, సంభాషణకు చెప్పలేనంత గొప్ప అవకాశాలు. శక్తివంతంగా నిజాయితీగా దీన్ని నడిపించి నిగ్గు తేల్చాల్సిన వాళ్ళం మనం. ఎన్నికలు ఒక ప్రజాస్వామిక ప్రక్రియ. బాధ్యతగా టీచర్లతో మమైకమవుతూ, మనల్ని మనం సంస్కరించుకొని వాళ్ళకి మరింత సన్నిహితమయ్యే తరుణమిది. మరీ ఈ ఎన్నికలు మన విద్యారంగాన్ని అతలాకుతలం చేస్తున్న సందర్భంలో జరుగుతున్నవి. దీని వెనకవున్న శక్తుల్ని, విధానాల్ని బట్టబయలు చేసితీరాలి మనం. మనం ఓ మెట్టు ఎక్కి, టీచర్లని ఇంకో మెట్టు ఎక్కించి, సమాజపు సందిగ్ధతల్నీ, సంఘర్షణల్నీ తేరిపార చూడ నేర్చుకోడం కోసమే ఈ ఎన్నికల్లో మనం పాల్గొంటున్నాం.

ఈ దారి వదలనంత కాలం, ఈ లక్ష్యం చెదరనంత కాలం మనది ఎప్పుడూ విజయమే.

## 43% ఫిట్‌మెంట్ సాధన - రాష్ట్ర జెఏసి ఉద్యమ విజయం

10వ పీఆర్‌సిలో 43% ఫిట్‌మెంట్ సాధించుకోవడం చారిత్రాత్మక విజయం. రాష్ట్ర జెఏసి ఉద్యమ ఫలితం. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆనందించిన రోజు. 2015 ఫిబ్రవరి 9వ తేదీన మధ్యాహ్నం గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ యనమల రామకృష్ణుడు, పల్లె రఘునాథరెడ్డి, ఘంటా శ్రీనివాసరావు, కామినేని శ్రీనివాసులతో రాష్ట్ర జెఏసీ నాయకత్వం మధ్యాహ్నం 4 గం॥లకు ఫిట్‌మెంట్‌పై చర్చించడమైనది. ఏపిలో 43% ప్లస్‌గా ఫిట్‌మెంట్ ఉండాలని, ఈరోజే ఫిట్‌మెంట్‌పైన నిర్ణయం తీసుకోవాలని జెఏసి తరపున గట్టిగా చెప్పాము. అదేరోజు రాత్రి సిఎంతో జరిగిన చర్చల్లో 43% ఫిట్‌మెంట్‌తో ఐఆర్ తేదీ నుండి ఆర్థిక లాభం అమలు చేయాలన్నాము. ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని జెఏసి నాయకత్వానికి వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగునున్నప్పుడు పిఆర్‌సి రాదని చెప్పాము. జులై 2013 నుంచి 43% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి ఫిక్సేషన్‌కి అనుమతిస్తూ, జూన్ 2014 నుండి మార్చి 2015 వరకు ఆర్థిక లాభాన్ని పిఎఫ్ రూపంలో లేదా బాండ్ల రూపంలో చెల్లించుటకు ఏప్రిల్ నుండి నగదుగా చెల్లించుటకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగీకరించిన విషయాన్ని మీడియాకు తెలియజేశారు. రాష్ట్ర జెఏసీ డిమాండ్ మేరకు 43% ఫిట్‌మెంట్ అంగీకరించినందుకు రాష్ట్ర జెఏసీ తరపున, యుటియఫ్ తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అగ్రిమెంట్ మేరకు ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. పీఆర్‌సి నివేదికను ఆమోదించి అమలుకు ఉత్తర్వులు ఇవ్వాలని, పిఆర్‌సికి సంబంధించి రాష్ట్ర జెఏసి డిమాండ్లు ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.



# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి యుటియఫ్, పిడిఎఫ్ బలపరచిన అభ్యర్థుల్ని గెలిపించండి



రాష్ట్రంలో ఉభయ గోదావరి మరియు గుంటూరు-కృష్ణా రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలలో ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 22వ తేదీన జరుగనున్నాయి. విద్యారంగం, ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రజా ఉద్యమాలతో అనుబంధంకల్గిన ఉద్యమ అభ్యర్థులతో పాటు, రాజకీయ పక్షాలు, కార్పొరేట్ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. వీరిలో ఎవరైతే ప్రభుత్వ విద్యారంగ వికాసం కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటు పడగలరో వారికే ఓటు వేసి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

శాసనమండలి పునరుద్ధరణ అనంతరం 2007లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో యుటియఫ్ బలపరిచిన అభ్యర్థులు 7గురు చుక్కా రామయ్య, డి.రామిరెడ్డి, కెఎస్ లక్ష్మణరావు, వి.బాలసుబ్రహ్మణ్యం, ప్రొ॥ కె.నాగేశ్వర్, కె.జార్జివిక్టర్, ఎంవిఎస్ శర్మలు ఎన్నికయ్యారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కారానికి కోసం నిత్యం కృషి చేస్తూ ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచారు. రాష్ట్ర ప్రభుత్వం శాసనమండలి సభ్యులకు ఆనాటి రాష్ట్ర రాజధాని నగరం (హైదరాబాద్) జాబ్లీ హిల్స్‌లో కేటాయించిన కోట్ల రూపాయలు విలువచేసే ఇంటి స్థలాలను తిరస్కరించడం ద్వారా నిజాయితీకి, నిబద్ధతకు నిలువుటద్దంగా నిలిచారు. వీరంతా ఒక్కొక్కరు ఒక్కోరంగంలో నిష్ణాతులు, విద్యారంగం పట్ల స్పష్టతగల ఉద్యమ నాయకులు. శాసనమండలిలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)గా ఏర్పడి సమన్వయపరుచుకుంటూ నిత్యం అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా, నిజాయితీగా సేవలందించారు. తదనంతరం జరిగిన ద్వైవార్షిక ఎన్నికల్లో కె.ఎస్. లక్ష్మణరావు, కె.నాగేశ్వర్, వి.బాలసుబ్రహ్మణ్యం, ఎంవిఎస్ శర్మలతో పాటు వై.శ్రీనివాసులురెడ్డి, బి.నాగేశ్వరరావు, డా॥ ఎం.గేయానంద్‌లు ఎన్నికయ్యారు.

9వ పీఆర్‌సిలో మెరుగైన స్కేల్స్ సాధించుటలోను, 2009లో అడ్‌హాక్ రూల్స్‌తో 35వేల ప్రమోషన్స్ రావడంలో, ఉపాధ్యాయ నియామకాలలో అప్రెంటిస్ విధానం రద్దుకు జరిగిన పోరాటంలోను విశేషమైన కృషి చేశారు. కాంట్రాక్టు లెక్చరర్లకు, సిఆర్‌టిలకు కనీస వేతనం సాధించారు. ఎయిడెడ్ టీచర్లకు 60 సం॥ల రిటైర్మెంట్ ఉత్తర్వులు సాధనలో ప్రధాన పాత్ర వారిదే. మున్సిపల్ పాఠశాలలకు ఆర్ఎంఎస్ఏ పోస్టుల కేటాయింపు 2014 డిఎస్‌సిలో మున్సిపల్ పాఠశాలల్లోని ఖాళీలు కలపడంలో వారు విజయవంతం అయినారు.

ఎయిడెడ్, మున్సిపల్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల, భాషా పండితుల, వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలపై కృషి చేస్తున్నారు. ఆయా కేడర్ల సంఘాలకు నిరంతరం తోడ్పాటు అందిస్తున్నారు. కళాశాల అధ్యాపకులు, గురుకులాల ఉపాధ్యాయులు, పెన్షనర్లు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కంప్యూటర్ టీచర్లు, గెస్టు టీచర్ల వంటి వారెందరో సంఘటితమై తమ సమస్యల పరిష్కారానికి చేపట్టిన పోరాటాలన్నింటిలో తోడుగా నిలిచారు. వారి సమస్యలు ప్రభుత్వం దృష్టి తేవడంతో పాటు శాసన మండలిని సైతం వేదికగా ఉపయోగించడం ద్వారా పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

విద్యారంగంలో కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించారు. సక్సెస్ స్కూళ్ళలో రెండు రకాల సిలబస్ బోధనను వ్యతిరేకించారు. ఇంగ్లీషు మీడియంలో స్టేట్‌సిలబస్ ప్రవేశపెట్టేలా పోరాడి విజయం సాధించారు. అప్రెంటిస్ టీచర్ల సమస్యలపై 2008లో జరిగిన చారిత్రాత్మక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపి, ప్రభుత్వంతో రాజీపడకుండా ఉపాధ్యాయుల పక్షాన నిలిచారు. కౌన్సిలింగ్ విధానానికి విరుద్ధంగా చెక్‌స్లిప్ (పైరవీ) బదిలీలకు వ్యతిరేకంగా నిలిచారు. అన్ని కీలక సందర్భాలలో ఉపాధ్యాయ ఉద్యమాలకు తోడుగా ఉన్నారు. ఉపాధ్యాయులతో కలిసి పోరాటాల్లో పాల్గొన్నారు తప్ప పైరవీలు చేయలేదు. సంఘాలకు తోడుగా, వెంట నడిచే వారిమే తప్ప, సంఘాలకు ప్రత్యామ్నాయం కాదు అని ప్రకటించారు. ఆచరణలో అమలు చేశారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సంస్కరణల ప్రభావం విద్యారంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. కేంద్రంలో విద్యారంగానికి బడ్జెట్‌లో కోతలు విధించారు. పాఠ్యాంశాలను కాషాయీకరించేందుకు ప్రయత్నిస్తున్నారు. కార్పోరేటీకరణకు అనుకూలంగా విద్యాహక్కు చట్టం సైతం మార్చే ఆలోచనలు చేస్తున్నారు.

రాష్ట్రంలో క్లస్టర్ పాఠశాలల పేరుతో ఉన్న పాఠశాలలను మూసి వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. మున్సిపల్ పాఠశాలలు (చైనా సంస్థలాగా అంటూ) కార్పొరేట్ వారికి అప్పజెప్పే పథకం అమలులోకి రానుంది. మారిన సిలబస్, పరీక్షా విధానంలో స్పష్టతరావాలి. ఎంఇఓ / డివైఇఓ/ డైట్ పోస్టుల భర్తీకి సర్వీస్ రూల్స్ సాధించుకోవాలి. అప్‌గ్రేడేషన్స్, ఎయిడెడ్ 37 యాక్ట్ రద్దు, మున్సిపల్ టీచర్ల సమస్యలు పరిష్కరించుకోవాల్సి ఉంది.

వీటి పరిష్కారం కోసం నిజాయితీగా, నిబద్ధతతో కృషి చేయగల్గిన ప్రజాప్రతినిధుల సంఖ్య మండలిలో మరింత పెరగాల్సిన అవసరం ఉంది. అదే విధంగా ప్రజా ప్రయోజనాలను విస్మరించి, స్వప్రయోజనాల కోసం పాలక పక్షాల పంచన చేరి ఉద్యమాలను పాలకులకు తాకట్టు పెట్టే దళారీ నాయకులకు, విద్యను వ్యాపారంగా మార్చి సంపాదించిన కోట్లు (సొమ్ము)తో ఓట్లు కొనుగోలు చేస్తామంటూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కార్పొరేట్ శక్తులకు మండలిలో స్థానం లేకుండా చేయాలి.

ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో పిడిఎఫ్, యుటియఫ్‌తోపాటు అనేక ఉపాధ్యాయ, అధ్యాపక, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సంఘాలు, ఉద్యోగ సంఘాలు బలపర్చిన అభ్యర్థుల్ని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

కృష్ణా-గుంటూరు నియోజకవర్గం నుండి కెఎస్ లక్ష్మణరావు, ఉభయగోదావరి జిల్లాల నుండి రాము సూర్యారావు (ఆర్ఎస్ఆర్ మాస్టారు)ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆయా నియోజక వర్గాల ఉపాధ్యాయ, అధ్యాపక సోదరులకు యుటియఫ్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.



# పిడిఎఫ్, ఉపాధ్యాయ, అధ్యాపక మద్దతుతో రాము సూర్యారావు (RSR మాస్టర్) నామినేషన్

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన రాము సూర్యారావు (ఆర్ఎస్ఆర్ మాస్టారు) ఫిబ్రవరి 24న కాకినాడ కలెక్టరేట్‌నందు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఎంవిఎస్ శర్మ, వి.బాలసుబ్రహ్మణ్యం, డా॥ఎం.గేయానంద్, బి.నాగేశ్వర రావు, మాజీ ఎమ్మెల్సీ కచ్చా జార్జివిక్టర్, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి మరియు ఆర్ఎస్ఆర్ మాస్టార్ అభ్యర్థిత్వానికి మద్దతునిస్తున్న అధ్యాపక, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు. తొలుత పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు నుండి ర్యాలీగా బయలుదేరిన జాతాకు తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం వద్ద కార్యకర్తలు ఆహ్వానం పలికారు. తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ర్యాలీగా తరలి వచ్చిన కార్యకర్తలు కాకినాడలోని బాలాజీ చెరువు సెంటర్‌వద్దకు చేరుకున్నారు. అక్కడ నుండి ప్రజానాట్య మండలి బృందంతో కలిసి కాకినాడ పురవీధులలో కార్యకర్తలు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కాకినాడ అన్నమ్మ ఘాటీవద్ద ఆర్ఎస్ఆర్ మాస్టార్ ర్యాలీకి ఆహ్వానం పలికి అక్కడనుండి కలెక్టరేట్‌కు భారీగా తరలి వచ్చిన అధ్యాపక, ఉపాధ్యాయులతో ర్యాలీగా వెళ్ళారు.

తదుపరి కలెక్టరేట్ ఎదురుగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. అధ్యక్షోప న్యాసంలో ఈసారి జరిగే ఎన్నికలలో ఆర్ఎస్ఆర్ మాస్టారి విజయం తథ్యమన్నారు. ఆర్ఎస్ఆర్ మాస్టారు విజయానికి కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ శాసన మండలిలో ఒక్కసారి కూడా సమస్యలపై మాట్లాడని సిట్టింగ్ ఎమ్మెల్సీ ఈ ఆరు సంవత్సరాలకాలంలో వచ్చిన ఉత్తర్వులన్నీ తానే సాధించానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఉద్యమాలు, పోరాటాలు ఫలితంగా వచ్చిన రాయితీలను తన ఖాతాలో వేసుకోవడాన్ని విజ్ఞులైన ఉపాధ్యాయులు గమనిస్తున్నారన్నారు. పిడిఎఫ్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ ఎన్నికలలో కార్పోరేట్ శక్తులను నిలువరించి ఉభయగోదావరి జిల్లాలలో చరిత్ర తిరగరాయాలన్నారు. ఈ ఎన్నికలు ప్రభుత్వ విద్యారంగమునకు, ప్రైవేట్ కార్పోరేట్ శక్తులకు మధ్య జరుగుతున్నవిగా అభివర్ణించారు. కార్యకర్తలు డోర్ క్యాంపెయిన్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరాడం బరుడు, నిస్వార్ధపరుడు అయిన రాము సూర్యారావుని గెలిపించాలని పిలుపునిచ్చారు. డా॥ ఎం.గేయానంద్ మాట్లాడుతూ ప్రలోభాలు, తాయిలాలతో కార్పోరేట్ అభ్యర్ధులు గెలవచ్చుననే భ్రమలను ఈసారి ఉపాధ్యాయులు తొలగించాలన్నారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ మన అభ్యర్ధికి సంఘాలకు అతీతంగా అందరి ఉపాధ్యాయుల మద్దతు లభిస్తోందని, దానిని ఉపయోగించుకోవాలన్నారు. సభలో మాజీ ఎమ్మెల్సీ కచ్చా జార్జివిక్టర్, ఏపిఆర్ఐఇఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి.మధుసూదనరావు, ఏజెసిఇఏపి తూర్పుగోదావరి జిల్లా అర్ధిక కార్యదర్శి జె.రఘురామ్, తూర్పుగోదావరి జిల్లా ప్రిన్సిపాల్ సంఘ మాజీ అధ్యక్షులు పాకా చంద్రరావు, ఏపిఎస్‌డబ్లుఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్.నారారావు, మహిళా ప్రతినిధి శ్యామల, అక్టా రాష్ట్ర నాయకులు ఎల్.వెంకటేశ్వర రావు, కాంట్రాక్ట్ లెక్చరర్స్ సంఘ నాయకులు బిజె గాంధీ, జిసిసిఎల్ఏ నాయకులు వి.కనకరాజు, జివిల్ మాణిక్యం, జిఎల్ఏ నాయకులు సుబ్బరావులు మరియు ఆర్ఎస్ఆర్ శిష్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, ఎస్.శ్రీకాంత్, ఎస్‌కె సాబ్జీ, రాష్ట్ర కార్యదర్శులు ఎం.రామకృష్ణ, జయప్రభ, జి.ప్రభాకరవర్మ, పివి నరసింహారావు తదితరులు ఆధ్వర్యంలో వహించారు.

## నివాళి



ప్రముఖ కార్టూనిస్ట్ రాగతి పండరి వయసు 50 సం॥లు. ఆమె అనారోగ్యంతో ఫిబ్రవరి 19న మరణించారు. ఆమె పోలియోతో రెండుకాళ్ళు పనిచేయుని స్థితిలో ఆత్మవిశ్వాసంతో ఇంట్లోనే విద్యనభ్యసించారు. తొలి మహిళా కార్టూనిస్టుగా గుర్తింపు పొందారు. అనేక పత్రికలకు 16000పైగా కార్టూన్లు గీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 2011లో కళారత్న పురస్కారం పొందారు. ఆత్మవిశ్వాసంతో ఘనత సాధించిన మహిళామణికి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) నివాళులర్పిస్తున్నది.




# 29 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో

# కెఎస్ లక్ష్మణరావు నామినేషన్




శాసనమండలి ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావు, నామినేషన్ సందర్భంగా ఫిబ్రవరి 25న గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో భారీ సభ జరిగింది. 3500మందిపైగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అభిమానులు ఈ సభలో పాల్గొన్నారు. ఈ సభకు ఆక్టా నాయకులు సాంబిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కెఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు. గత ఎనిమిదేళ్లలో మండలిలో ఎన్నో సమస్యలపై పోరాటం చేశామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విద్యా సంస్థల భవిష్యత్తు సంక్షోభంలో పడిందని, వీటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలదని, మీ అందరి తరపున శాసన మండలిలో తాను పోరాటం చేస్తానని చెప్పారు. 29 అధ్యాపక, అధ్యాప కేతర సంఘాలకు చెందిన వారు తనకు మద్ధతు పలికినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, డా॥ ఎం.గేయానంద్, వై.శ్రీనివాసులురెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కె.జార్జివిక్టర్ తదితరులు మాట్లాడుతూ కేవలం విద్యారంగ సమస్యలు కాకుండా అన్ని రకాల సమస్యలపై కెఎస్ లక్ష్మణరావు శాసన మండలిలో అలుపెరగని పోరాటం చేస్తుంటారని చెప్పారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిజాయితీగా ఉండి ప్రజా సమస్యలపై మండలిలో పోరాటం చేస్తున్నారని తెలిపారు. లక్ష్మణరావు గెలుపు ప్రభుత్వ విద్యారంగ గెలుపు అవుతుందన్నారు. మైనార్టీ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఎండి ఖాసీం మాట్లాడుతూ క్రమ శిక్షణ, నిజాయితీ, నిరాడంబరతతో పనిచేసే వ్యక్తి కెఎస్ లక్ష్మణరావు అని పేర్కొన్నారు. ఏపి గురుకుల పాఠశాలల టీచర్సు అసోసియేషన్ నాయకులు మధుసూదనరావు మాట్లాడుతూ విద్యారంగం సంక్షోభానికి పాలకపక్షాలే కారణమన్నారు. ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల అసోసియేషన్ నాయకులు పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలే ప్రాణంగా పనిచేసే లక్ష్మణరావు ఎంతోకాలం ఎమ్మెల్సీగా ఉన్నా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల అధ్యక్షులు రాము మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాడే వ్యక్తి లక్ష్మణరావు గెలుపు ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్లు అసోసియేషన్ నాయకులు పి.లీలావతి మాట్లాడుతూ అధ్యా పకుల సమస్యలపై ప్రతిసారి అసెంబ్లీఓ మాట్లాడిన ఘనత లక్ష్మణరావు దేనని అన్నారు. ఈ సభలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఉపాధ్యాయ సంఘాల నయాకులు, అధ్యాపక, అధ్యాపకేతర సంఘాల నాయకులు ప్రసంగించారు.

### భారీ ర్యాలీ

నామినేషన్ సందర్భంగా వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అగ్రభాగాన లక్ష్మణరావు తన అభ్యర్థిత్వానికి మద్ధతు ప్రకటించిన ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల నాయకులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నడవగా వెల్లువలా తరలివచ్చిన వేలాదిమంది ఉపాధ్యాయ, అధ్యాపకులు వారి వెంట నడిచారు. ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించాలని, విద్యా కార్పోరేటీకరణను వ్యతిరేకించాలని, లక్ష్మణరావును గెలిపించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

ఏపియుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వర రావు, పి.బాబురెడ్డి, ఆక్టా నాయకులు సాంబిరెడ్డి, ప్రభుత్వ కళాశాలల టీచర్స్ అసోసియేషన్ నాయకులు పుల్లారెడ్డి, జూనియర్ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు అయిబుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల అసోసియేషన్ నాయకులు మధుసూదన్ రావు, ఏపి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఖాదర్, ప్రభుత్వ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు నరేంద్ర, మైనార్టీ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఎండి ఖాసీం, ప్రాథమి విద్యా టీచర్స్ అసోసియేషన్ నాయకులు పి.వెంకటరత్నం, పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు వినయ్‌తుల్లా, ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ నాయకులు జవహర్‌బాబు, ఎయిడెడ్ లైబ్రరీయన్ అసోసియేషన్ నాయకులు శారద, ప్రభుత్వ లైబ్రరీయన్స్ అసోసియేషన్ నాయకులు రమేష్‌బాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు నాగేశ్వరరావు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డీ అసోసియేషన్ నాయకులు రామ్మోహన్, మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు రామకృష్ణ, ఏపి ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సిహెచ్ ఆంజనేయులు, నవోదయ విద్యాలయ సమితి నాయకులు ఆదినారాయణ, ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ నాయకులు రాజేశ్వర రావు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ టీచర్స్ అసోసియేషన్ నాయకులు విజయలక్ష్మి, ఏపి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఆరీఫ్, ఎయిడెడ్ జూనియర్ కళాశాల వొకేషనల్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు మురళీకృష్ణ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు ప్రభాకర్, ఏపి సోషల్ రెసిడెన్షియల్ కళాశాల టీచర్సు నాయకులు సాల్మన్, సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాన్ టీచింగ్ అసోసియేషన్ నాయకులు రవిబాబు, ఉర్దూ పండిట్ అసోసియేషన్ నాయకులు అబ్దుల్లా, పాలిటెక్నిక్ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు స్వాతి, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గానికి మా అసోసియేషన్ నాయకులు సిహెచ్ నాగభూషణం, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తిరుపతయ్య, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు సోమేశ్వరరావు, మాలమహానాడు గుంటూరు జిల్లా అధ్యక్షులు కొర్రపాటి చెన్నకేశవులు, ప్రజా సంఘాల నాయకులు డి.వి. కృష్ణ, పరమేశ్వరరెడ్డి, ఎస్సి, ఎస్టి మైనార్టీ సంఘాల నాయకులు జాషువా, అన్‌ఎయిడెడ్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు, ఏపి కళాశాల అధ్యాపకులు లెక్చర్ అబ్దుల్లా, యుటియఫ్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె. నాగ మల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, కృష్ణా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌పి మనోహర్‌కుమార్, కెఏ ఉమామహేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, కోశాధికారి కె.సంజీవరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీశైలం, మల్లిఖార్జునరావు వివిధ సంఘాల నాయకులు టి.అంజిరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




"తక్షణమే విధిగా సాధించుకోవడమే నినాదంగా"

# 105వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రపంచంలో యుద్ధాలు జరుగుతున్న రోజులు, స్వేచ్ఛకోసం, జాతి విముక్తికై పోరాటాలు జరుగుతున్న రోజులు, సమాజ పరిణామ క్రమంలో మహిళలు ఎదుర్కొనే అనేక సమస్యలపై ఉద్యమాలు పదునెక్కుతున్న రోజులు, ఈ నేపథ్యంలో మహిళలు సంఘటితం కావాలని ఉద్బోధించే రోజు మార్చి 8 వచ్చింది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి స్ఫూర్తినిచ్చిన ఘటన 1857 మార్చి 8న న్యూయార్క్‌లో జరిగింది. ఇదొక తీవ్రమైన పోరాటం. పనిచేసే ప్రదేశాలలో సౌకర్యాల కోసం, వేతనాల పెంపుకోసం, పని గంటలు తగ్గింపు కోసం, ఓటు హక్కు కోసం వేలాదిమంది మహిళలు సమ్మె చేశారు. బట్టల మిల్లులలో పనిచేసే కార్మికుల, "ఆకలి కడుపులతో పనిచేయడంకన్నా పోరాడుతూ చావటం మేలు" అనే నినాదం మహిళను కదిలించింది. ఆ సందర్భంగా యాజమాన్యం కాల్పులు జరిపింది. 146మంది యువతులు చనిపోయారు. అయినా పట్టుదలతో పోరాటం కొనసాగించారు. యజమానులు తలొగ్గక తప్పలేదు. బేరసారాలకు వచ్చారు. పురుషులకి ఏ మాత్రం తీసిపోమని మహిళలు నిరూపించారు. తమను తాము బలమైన ఉద్యమం ద్వారానే రక్షించుకోగలమనే విశ్వాసం పొందగలిగారు. ఈ ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా అనేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చింది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం, హక్కుల కోసం, వృత్తి శిక్షణ కోసం డిమాండ్ పెరిగింది. మహిళా విముక్తి ఉద్యమాల గుర్తుగా మార్చి 8ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ప్రతి యేటా ఒక అంశాన్ని ప్రకటిస్తూ పురోగతి సాధించాలని సారాంశం. ఈ యేడాది "తక్షణమే విధిగా సాధించుకోవడమే" మహిళల లక్ష్యంగా ప్రకటించింది.



**కె.విజయగౌరి**
రాష్ట్ర సహాధ్యక్షులు

తక్షణమే సాధించుకోవడంలో అనేక అంశాలు ఉంటాయి. సమాజం నిరంతరం అభివృద్ధి చెందుతూ ఉంటుందనేది పరిణామక్రమం చెప్పే సత్యం. ఈ పరిణామక్రమంలో మహిళల స్థానం ఎక్కడ? ప్రత్యేకంగా ఇప్పటికీ మహిళల సమస్యల గురించి చర్చించవలసిన అగత్యం ఎందుకు వస్తుంది? మనువు కాలం నుండి ఉండే భావజాలం ఎందుకు కొనసాగుతోంది? మతోన్మాదులు మహిళలపై ఎందుకు రకరకాల వ్యాఖ్యానాలు చేస్తున్నారు? వంటి అంశాలు నేటికీ చర్చనీయాంశాలుగా ఉన్నాయి. ఇది మన దేశ పాలకుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని చెప్పక తప్పదు. అయినా తన శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటున్నా ప్రగతి నిరోధక శక్తులు ఆటంకంగానే ఉన్నాయి. కాని స్త్రీల దృక్పథం సార్వత్రిక మైంది. తాము తక్కువ వారము అనే సాంప్రదాయ భావజాలాన్ని ఛేదించి ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుంది అనే గురజాడ విశాల దృక్పథానికి చేరువకావాలంటే మహిళలను పట్టి పీడిస్తున్న సమస్యలపై పోరాటాలు చేయాలి. అతి పెద్ద ప్రజా స్వామ్య దేశంలో ప్రతి పౌరునికి నిర్దేశించిన రాజ్యాంగపరమైన హక్కులను




సాధించి అమలు చేసుకోవాలి. ఇదే ఐక్యరాజ్యసమితి పిలుపు.

**మరి మహిళల స్థానం :** అభివృద్ధి చెందుతున్న మాట వాస్తవమైనా అంతే మోతాదులో వివక్షత అన్నింటా కొనసాగుతుంది. బాలికల పట్ల కొనసాగుతున్న వివక్ష, తల్లిదండ్రుల నిరక్షరాస్యత, పేదరికం, ఆహార భద్రత, బ్రతుకు భద్రత లేకపోవడం, మూఢవిశ్వాసాలు, సాంప్రదాయాలలో మహిళలు మగ్గడం, వ్యవసాయ పనులలో ఆడ పిల్లలూ భాగస్వామ్యం కావడం, హింస వేధింపులలో భారత్ ప్రథమ స్థానంలో ఉండడం, కులవ్యవస్థ వెంటాడటం, ప్రేమపేరుతో, కట్నం పేరుతో జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు, ప్రధానంగా ప్రకృతి సమతుల్యాన్ని దెబ్బతీసే లింగవివక్షత నేటి సమాజానికే సవాళ్లుగా ఉన్నాయి.

**లింగవివక్షత :** అత్యంత ఆందోళన కలిగించే అంశం భారత దేశంలో 10 యేండ్లకొకసారి సెన్సెస్‌ను పరిశీలిస్తే మహిళల సంఖ్య తగ్గడాన్ని చూపిస్తున్నాయి ఈ గణాంకాలు.

| సంవత్సరం | స్త్రీలు | సంవత్సరం | స్త్రీలు |
|---|---|---|---|
| 1901 | 972 | 1961 | 941 |
| 1911 | 964 | 1971 | 930 |
| 1921 | 955 | 1981 | 934 |
| 1931 | 950 | 1991 | 924 |
| 1941 | 945 | 2001 | 933 |
| 1951 | 946 | 2011 | 940 |

ప్రతి 1000మంది పురుషు లకు, స్త్రీల సంఖ్యను గమనిస్తే స్త్రీలు అదృశ్యం అయిపోతున్నారని అర్థం అవుతుంది. ఐక్య రాజ్యసమితి రిపోర్టు ప్రకారం అదృశ్యం అయ్యే ఆడవారి సంఖ్య 6 నుండి 11% ఉందని, 6 ఖండాలలో దేశాలతో పోల్చినప్పుడు భారత్‌లో సమస్య తీవ్రంగా ఉందని ఐక్యరాజ్యసమితి ఆందోళన 2040నాటికి వధువులు కరువవుతారని కూడా ప్రకటించింది. ఒక రకంగా మానవ హక్కుల సమస్యగా ఉందని చెప్పింది. ఇది అభివృద్ధి, ఆర్థిక పరిస్థితి, పేదరికం అనే అంశాలు కాకుండా ఆసియా ఖండంలో భారత దేశంలో వేళ్లూనుకొని ఉన్న పురుషాధిక్య, పితృస్వామ్య భావజాలం ఆడ పిల్లల పట్ల చులకన భావాన్ని కొనసాగిస్తోంది.

తాజాగా సాంకేతికత పేరుతో వచ్చిన లింగనిర్ధారణ యంత్రాలు, భ్రూణహత్యలకు దోహదపడుతున్నాయి. అబ్బాయి అయితే+, అమ్మాయి అయితే – (మైనస్) అనే భావజాలం కొనసాగుతుందంటే మహిళల పట్ల, సమాజ గౌరవం ఏ పాటిదో అర్థం అవుతుంది. ప్రస్తుత పరిస్థితి కూడా 1000మంది బాలురకు బాలికలు ఉన్నారు. నివారించే పిఎన్‌డి యాక్టు అభాసుపాలయింది. ప్రపంచీకరణ విధానాల అమలు తర్వాత ఈ పరిస్థితి దాపురించింది.

**మహిళా సాధికారత :** ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా తనకాళ్ళపై తాను నిలబడగలిగే అభివృద్ధి సాధికారత అటువంటి సాధికారికతలో ఎక్కడ ఉన్నాము? అభివృద్ధి నాణానికి రెండువైపుల కనపడాలి. పాలకులు చెప్పే అభివృద్ధి ఒకవైపే. సామాజికంగా గమనిస్తే లింగవివక్షత, వేధింపులు,

అత్యాచారాలు, హత్యలు, ఆడ పిల్లలను గర్భంలో చంపేయడం, ఆడ పిల్లలను అక్రమ రవాణా చేయడం, కులం మతం సాంప్రదాయాలతో ఆంక్షలు విధించడం, మహిళల పట్ల అనుచితవ్యాఖ్యలు చేయడం వంటివి, వీటికి తోడు వరకట్నం ఇవన్నీ మహిళల స్థానాన్ని కించపరిచేవిగా ఉన్నాయి తప్ప వారి గౌర వాన్ని పెంచేవిగాలేవు. సాంఘిక దురాచారాలు నేటికీ కొనసాగు తున్నాయి. ఈ స్థితిని సామాజికంగా సాధికారత అనగలమా?

రాజకీయంగా చట్ట సభలల్లో ఎక్కడ మన స్థానం? పార్లమెంట్‌లో 11% మించి మహిళల భాగస్వామ్యం లేకపోవడం అవమానకరం కాదా? 3 దశబ్దాలుగా పార్లమెంట్‌లో 33% మహిళా రిజర్వేషన్ బిల్లు అనేక నాటకీయ పరిణామాల మధ్య ఆగుతూనే ఉంది. ఆటంకాలకంటే ఏలుతున్న పార్టీలకు సీట్లు ఆడవాళ్లకే కేటాయిస్తే మన సంగతేమిటని ఆందోళన ఎక్కువ. అందుకే ఆ బిల్లు పాస్ చేయడానికి అన్ని వంకలు పెడతారు. ముఖ్యమైన అంశాలు ఆరోగ్యం, వైద్యం, ఆహారభద్రత, విద్యవంటివి మహిళలకు ప్రాథమిక అవసరాలు అయినా ఇప్పటికీ ఆ అంశాలలో వెనుకబాటుతనం పౌష్టికాహారలోపం, బాలింతలు, చంటిబిడ్డలు చనిపోవటంలో కూడా మన దేశమే అగ్రస్థానంలో ఉంది. మహిళా నాయకులు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం ఎక్కువగా ఉంటే ఇటువంటి బిల్లులపై పూర్తిస్థాయి చర్చ జరుగుతుంది. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల కారణంగా భాగస్వామ్యం పెరిగింది కానీ అతి ప్రాధాన్యత కలిగిన చట్టసభల్లో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. దీనిని రాజకీయ సాధికారత అనగలమా?



ఆర్థికంగా మహిళలు నిలదొక్కుకుంటేనే సమాజాభివృద్ధి అని పాలకులు చెబుతారు. ఆర్థిక సంస్కరణల పుణ్యమా అంటూ ఉత్పాదక రంగం పెరగకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి. అసంఘటిత రంగం బాగా పెరిగింది. వేతనాల్లో వ్యత్యాసాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, పనిగంటలు పెంపు, రాత్రిపూట కూడా మహిళలు పనిచేసే సెక్టారులు చూస్తున్నాము. ఉద్యోగాల నుండి తొలగించాలంటే ముందు మహిళలనే తొలగిస్తారు. వలసలు ఎక్కువ, బలహీన వర్గాల మహిళలకు ఉపాధి ప్యాకేజీలు అమలు చేయకపోవడం వంటివి మహిళలు ఆర్థికంగా వెనుకబాటుకు దారితీస్తున్నాయి. గత 2 దశాబ్దాలుగా చేపట్టిన ఆర్థిక సంస్కరణల మూలంగా కొన్ని వర్గాల మహిళలకు నేటికీ ఆర్థిక స్వాలంబన సంపూర్ణంగా లేదు. ఇది ఆర్థిక సాధికారిత అనగలమా?

**విద్య :** ఉచిత నిర్బంధ విద్య రాజ్యాంగపరమైన హక్కు. దీనికి సపోర్టుగా విద్యాహక్కు చట్టం కూడా వచ్చింది. బాలికలు వందశాతం ఇప్పటికీ బడులలో చేరటం లేదు. 1 నుండి 5వ తరగతిలోపే 29% డ్రాపవుట్స్ అవుతున్నారు. 10వ తరగతిలో 40% డ్రాపవుట్సు. వీరిలో ఎక్కువ మంది ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాల బాలికలు. ప్రధానంగా వలసలు పోవడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడం, బడులకు వెళ్లినా సరైన సౌకర్యాలు కల్పించకపోవడం వంటివి వెంటాడుతున్నాయి. ప్రభుత్వ విధానాలలో భాగంగా విద్యా రంగంలో వస్తున్న సంస్కరణలు మరింత దూరం చేసేవిగా ఉన్నాయి. తాజాగా క్లస్టర్ పాఠశాలల విధానాన్ని అమలుకు పూనుకున్నారు. ఈ విధానంతో గ్రామాలలో బడులు మూతపడతాయి. 10కి.మీ. దూరం ప్రయాణం చేసి బడులకు చేరాలంటే గ్రామీణ ప్రాంతాలలో సాధ్యం కానిది. ఈ విధానంలో బాలికలే ముందుగా డ్రాపవుట్స్‌గా మారి చదువుకు దూరం అవుతారు.

విద్య కోసం తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విధానాలు ఉండాలేతప్ప నిరక్షరాస్యతను పెంచేవిగా ఉండకూడదు. విద్యావంతురాలైన మహిళ సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తారు. కాని విద్యారంగం పట్ల పాలకులు బాధ్యత నుండి తప్పుకోవాలనే సంస్కరణలు బాలికా విద్యాభివృద్ధికి ఆటంకంగానే ఉంటాయని గమనించాలి.

**ప్రచార ఆర్భాటాలలో మహిళాభివృద్ధి :** మహిళను గౌరవించి, నిర్ణయాలలో భాగస్వామ్యం కాగలిగే అభివృద్ధి కావాలి. మీకోసమే ఇన్ని పథకాలు తెస్తున్నామని చెప్పడం ప్రచారానికే తప్ప నిజమైన సాధికారతకు దోహదపడటం లేదు. కేంద్ర ప్రభుత్వం తాజాగా మతతత్వాన్ని అన్ని వర్గాలపైన ఏదోఒక రూపంలో తీసుకొస్తుంది. మహిళలు ప్రగతిశీలంగా అభివృద్ధి చెందడానికి మతం, కులం వంటి సాంప్రదాయాలు ఆటంకాలే. కనుకనే ఆటంకాలను తొలగించటం ప్రభుత్వాల బాధ్యత. సామాజిక చైతన్యాన్ని కలిగిన మహిళలుగా తయారుచేసే ప్రణాళికలు ఉండాలి. అదిలేకుండా అన్నింటా అభివృద్ధి చెందారని ప్రచారం చేయడం ఆర్భాటమే. తాజాగా మీరు ఎక్కువమంది పిల్లల్ని కనండి అని ఏపి ముఖ్యమంత్రి ప్రకటన కూడా అభివృద్ధి నిరోధకమైనదే.

మహిళల కోసం, బాలికల కోసం తెచ్చే పథకాలు, వస్తున్న అవకాశాలు, చట్టాలు అమలు చేయించుకోవడానికీ పోరాటాలు తప్పవు.

**తక్షణమే విధిగా సాధించుకోవాలంటే ఏమిటి? :** విశాల భారత దేశంలో కోట్లాది మహిళలు మరుగుదొడ్లు లేక బహిర్భూమికి ఆరు బయటకు వెళ్లే ప్రతి వందమందిలో ముగ్గురు అత్యాచారాలకు గురౌవుతున్నారు. పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు చెందిన సుప్రీంకోర్టు తీర్పు అమలు కావడం లేదు. నిర్భయ చట్టం తెచ్చినా నానాటికీ అత్యాచారాలు, వేధింపులు కొనసాగుతున్నాయి. పని హక్కును గ్యారంటీ చేయడం లేదు. ఆడ పిల్లలు యాచకులుగా తిరుగుతున్నారు. కట్నం కష్టాలు తగ్గడం లేదు. వలసలు తగ్గడం లేదు. అక్షరాస్యత ఆశించిన విధంగా లేవు. చట్టసభలలో రిజర్వేషన్లు అమలు కావడం లేదు. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. 80% మహిళలు పనిచేస్తున్న అసంఘటిత రంగాలలో రక్షణ, భద్రత కరువు. అనేక దశాబ్దాలుగా చేసిన పోరాటాల ఫలితంగా కొంత అభివృద్ధిని సాధించగలిగినా, మహిళలను ప్రథమ శ్రేణి పౌరురాలుగా గౌరవించబడాలంటే పై ఆటంకాలన్నింటిపై ప్రత్యేక మైన కృషిచేసి విధిగా సాధించుకోవాలి. దీనికోసం అన్ని వర్గాల మహిళలు సంఘటితం కావడం వల్లనే సాధ్యపడుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం, పని హక్కు కోసం, వృత్తి శిక్షణ కోసం చేసిన ఆనాటి చారిత్రాత్మక పోరాటాలు ప్రభుత్వ రంగాన్ని నిలబెట్టగలిగాయి. అటువంటి వ్యవస్థ గురించి, మహిళల వీరోచిత పోరాటాల గురించి చర్చించుకునే ప్రాధాన్యత కలిగిన రోజు మార్చి 8. క్లారాజట్కిన్, రోజాలగ్జెంబర్గ్, అలెగ్జాండ్రా కొల్లంతాయ్, కృపస్కయావంటి అంతర్జాతీయ శ్రామిక మహిళా నాయకులను ఒక పరి మరిమరి తలచుకొని సామాజిక మార్పుతోనే మౌలిక లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించి అత్యధిక సంఖ్యాక మహిళలను సంఘటితం చేయడమే కర్తవ్యంగా ఈ యేడాది మహిళా దినోత్సవం కావాలి.

# ఎస్‌టిఎఫ్ఐ జాతీయ మహాసభలు

**ప్రారంభ సభలో వక్తల ఉద్ఘాటన**

## ప్రభుత్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి! విద్యలో లౌకిక, ప్రజాస్వామిక పాఠ్యాంశాలే వుండాలి

ఫిబ్రవరి 15-17 తేదీల్లో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ జిల్లా కేంద్రంలో ఎస్‌టిఎఫ్ఐ అఖిల భారత మహాసభలు విజయవంతంగా నిర్వహించారు. దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన 21 ఎస్‌టిఎఫ్ఐ అనుబంధ సంఘాల నుండి 15 లక్షలమంది సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తూ ఆయా రాష్ట్రాల ప్రధాన నాయకులు, మహాసభ ప్రతినిధులు 600 మంది హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుండి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావుతో పాటు 35మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

### బహిరంగ సభ

ఉదయం 11 గం॥కు రాంలీలా మైదానం ఆయా రాష్ట్రాల ప్రతినిధులతోపాటు, రాజస్థాన్ రాష్ట్రం నలుమూలల నుండి హాజరయిన వేలాదిమందితో ప్రాంగణమంతా నిండిపోయింది. రాజస్థాన్ శిక్షక్‌సంఘ్ (షెకావత్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎస్‌టిఎఫ్ఐ కార్యదర్శి అయిన మహావీర్ సింగ్ సిహాగ్ సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌టిఎఫ్ఐ అధ్యక్షులు అభిజిత్ ముఖర్జీ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.



**నాగటి నారాయణ**
ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు

ఎస్‌టిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి కె.రాజేంద్రన్ మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్ఐ అఖిలభారత కార్యదర్శి, ఆర్ఎస్ఎస్ (షెకావత్) రాష్ట్ర అధ్యక్షుడైన కా॥ సుల్తాన్‌సింగ్‌ఓలా ఆకస్మిక మరణం ఎంతోబాధ కల్గించిందనీ, ఉపాధ్యాయవర్గానికే కాక రాజస్థాన్ రాష్ట్ర ఉద్యోగ, కార్మిక సంఘాల సమాఖ్యలో (జెఎసి) ప్రముఖ పాత్ర పోషించారనీ ఈ మహాసభ తన రాష్ట్రంలో జరగాలని కోరుకున్న కా॥ ఓలా ఈ మహాసభలో మనమధ్య లేకపోవడం విచారకరం అన్నారు. 70 ఏళ్ళ స్వాతంత్ర్యానంతర భారతంలో ఇంకా 26% పిల్లలు నిరక్షరాస్యులుగా ఉండడం గర్హించాల్సిన విషయం అన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్, జర్మనీ, చైనాలు పాఠశాల విద్యారంగాన్ని ప్రభుత్వ రంగంలో నడుపుతుంటే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారత్‌లో విద్యను వ్యాపారమయం చేస్తున్నారని, నాడు కాంగ్రెస్ అయినా, నేడు బిజెపి అయినా అదేబాటన నడుస్తున్నారని, ప్రస్తుత కేంద్రప్రభుత్వం అదనంగా తన హిందూమత ఎజెండాను ముందుకుతెచ్చి విద్యను కార్పొరేటీకరణకు తోడు కాషాయీకరణ చేయబూనుకుంటుందని, ప్రజాస్వామ్య, లౌకికశక్తులు ఈ ప్రక్రియను అడ్డుకోవాలని కోరారు. సంపూర్ణ అక్షరాస్యతలో ప్రథమస్థానంలో కేరళ ఉండగా ద్వితీయ స్థానంలో మిజోరం ఉందని 2016 నాటికి త్రిపుర రాష్ట్రం కూడా సంపూర్ణ అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా నిలవనుందని అన్నారు. విద్యాహక్కుచట్టం 2009ని సవరించి ప్రీప్రైమరీ నుండి ఇంటర్ స్థాయి 3-18 సం॥ వరకు ఉచిత నిర్బంధవిద్యను అందించాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి చివరి వారంలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు పెంచాలని 2,3 శాతాల బడ్జెట్‌లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం సాధ్యం కాదని, రాజకీయ చిత్తశుద్ధితో విద్యారంగ బడ్జెట్‌ను రూపొందించాలన్నారు.

కాంగ్రెసు, బిజెపిలు ఒక్కటై కోట్లాది ఉద్యోగుల పెన్షను హక్కును హరించారని, కొత్త పెన్షను స్కీమువల్ల ఉద్యోగులకు తీవ్ర నష్టం, ఫండ్‌మేనేజర్లకు అధికలాభం సమకూరుతాయన్నారు. బెంగాల్, త్రిపుర, కేరళలో వామపక్ష ప్రభుత్వాలు అమలులో ఉన్నప్పుడు ఈ స్కీమును ప్రవేశపెట్టలేదని ఇప్పటికీ త్రిపురలో పాత పెన్షన్ స్కీం కొనసాగుతున్నదని అన్నారు. వామపక్షాల మద్దతుతో ఉనికిలోకి వచ్చిన ఉపాధి హామీ పథకం కారణంగా పేదలు బాగుపడ్డారని, వారి పిల్లలను చదివించుకో గలుగుతున్నారని ఇప్పుడు కేంద్రప్రభుత్వం ఆ పథకం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని దీనివలన పాఠశాలలపైనా ప్రభావముంటుందని అన్నారు. ఉపాధి హామీ చట్టం దేశవ్యాప్తంగా అమలుచేయాలని కోరుతూ జరుగుతున్న ఉద్యమాలకు ఎస్‌టిఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకురావడం ద్వారా అంతర్జాతీయ కార్మిక చట్టాలను, హక్కులను సైతం బిజెపి ధిక్కరిస్తున్నదని స్వదేశీ, విదేశీ పెట్టుబడి దారులకు తప్ప సగటు ప్రజలకు మేలు కూర్చే ఒక్క పనీ బిజెపి ప్రభుత్వం చేయడం లేదన్నారు. విద్యారంగంలో కేంద్రప్రభుత్వం తీసుకురాబోతున్న ప్రమాదకర మార్పులపై దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని ఈ మహాసభలో ఈ అంశాలపైనే ప్రధానంగా చర్చ జరుగుతుందన్నారు. అనంతరం మహాప్రదర్శన మతోన్మాదాన్ని తిరస్కరించాలని నినదిస్తూ సాగింది.

### ప్రతినిధుల సభ

ఎస్‌టిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి కె.రాజేంద్రన్ గత మూడు సంవత్సరాల ఉద్యమ నివేదికను ప్రవేశపెట్టారు. ఎస్‌టిఎఫ్ఐని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు చేపట్టిన కృషిని, కేంద్రనాయకత్వం ఆయా రాష్ట్రాలలో చేస్తున్న కృషిని వివరించారు. హిందీ రాష్ట్రాల్లో విస్తరణకై భవిష్యత్తులో మరింత వేగవంతంగా ఉద్యమాన్ని విస్తరించాలన్న భవిష్యత్ ప్రణాళికను ముందుంచారు. కోశాధికారి సి.ఎన్. భారతి ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. మహాసభకు అభిజిత్‌ముఖర్జీ, సుకుమారన్, ఎం.సంయుక్త, శాంతీరామ్‌లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.

### ముఖ్యగమనిక

**ఐక్యఉపాధ్యాయ** పత్రిక డిసెంబర్ నెల నుండి విజయవాడ కేంద్రంగా నడుపబడుతుంది. పత్రికకి పంపే వ్యాసాలు, ఉద్యమ వార్తలు, కథలు-కవితలు-గేయాలు, ప్రశ్నలు అన్ని రకాల వార్తలు **ఎడిటర్ ఐక్యఉపాధ్యాయ, యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ- 520002** అడ్రసుకు పంపాలి, లేదా
**E-Mails : ikyopadhyaya@gmail.com;**
**aputf2000@yahoo.com**కి పంపాలి.

పత్రిక చందాలుకూడ విజయవాడకి పంపవలెను. జనవరి నుండి ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించాలి. పత్రికల సంఖ్య పెంచాలి. ప్రతి పాఠశాలకు పత్రిక వెళ్ళేలా చూడాలి. అడ్వర్‌టైజ్ మెంట్‌లు సేకరించి పంపాలి.

# విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థుల్లో కల్గించాలి

## STFI విద్యా సదస్సులో ఎంఏ బేబి




కేరళ పూర్వ విద్యాశాఖామంత్రి, పూర్వ పార్లమెంటు సభ్యులు ఎం.ఏ.బేబి ఎస్‌టిఎఫ్‌ఐ విద్యాసదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ మహాసభలో ప్రవేశపెట్టిన ఉద్యమ అనుభవాలు, భవిష్యత్ ప్రణాళికకు సంబంధించిన నివేదికలను చూశానని, విద్యారంగ పటిష్టతకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి మంచి కృషి చేస్తున్నారని అభినందించారు. దేశంలో పెట్టుబడిదారుల దోపిడీ కొనసాగుతూనే ఉందని, ఫ్రీమార్కెట్ సొసైటీగా పిలువబడుతున్న మన సమాజంలో ఏదీ ఉచితంగా లభించడం లేదన్నారు. అంతర్జాతీయంగా సోవియట్ యూనియన్ కుప్పకూలడంతో సామ్రాజ్యవాదులకు అడ్డులేకుండా పోయిందని, ఏకధృవ ప్రపంచంగా ఏలుదామని భ్రమిస్తున్న వీరికి 'బ్రిక్స్' కూటమిద్వారా బహుళధృవ ప్రపంచం ఒకటి అవతరించిందని అన్నారు. సామ్రాజ్యవాదుల ప్రపంచీకరణ, సరళీకరణ లతో దెబ్బతిన్న దేశాలు వారిపై పోరాటం చేస్తున్నాయని, అమెరికా పెత్తనాన్ని వివిధరీతుల్లో ప్రశ్నిస్తున్నాయని, లాటిన్ అమెరికా అనుభవాలు వామపక్ష, ప్రజాతంత్ర వాదులకు గొప్ప స్ఫూర్తినిస్తున్నాయన్నారు.

**కేరళ భూభాగంలో సగం కూడాలేని క్యూబాను చూసి అమెరికా భయపడుతున్నదని** అనివార్యంగా అర్థశతాబ్దం క్రితం క్యూబాపై విధించిన ఆంక్షలను భేషరతుగా ఎత్తివేసిందని అన్నారు. క్యూబా సహకారంతో సగం గ్లోబు ఉత్తేజితమైందని అన్నారు. భారత్‌వంటి అతిపెద్ద దేశం, మానవవనరులు, సహజ వనరులు పుష్కలంగా ఉన్నదేశం అమెరికాకు సాగిలపడడం ఎవరి ప్రయోజనం కోసమో ఉపాధ్యాయులు ఆలోచించాలన్నారు. మన వేతనాలకు సంబంధించి దేశ ప్రజల ఆర్థిక పరిస్థితిని గురించి మాట్లాడాల్సి వచ్చినప్పుడు తప్పనిసరిగా అమెరికా గురించి, సామ్రాజ్యవాద లక్ష్యాన్ని గురించి మాట్లాడవలసి వస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఆర్థిక, ప్రజాస్వామ్య పోరాటాల్లో ఒక సారూప్యత ఉంది. అది అర్థం చేసుకోవాలి. గ్రీస్, స్పెయిన్‌లో జరిగిన పోరాటాల ఫలితాలు మేధావివర్గంగా మనం అర్థం చేసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యను వ్యాపారం చేయడం సామ్రాజ్యవాద లక్షణం, ప్రజలమీద ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ ఉద్యమాల ఉధృతి పెరుగుతుంది. పెట్టుబడిదారులందరూ ఏకమవుతారు. దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష వ్యతిరేకశక్తులు ఏకం అవుతున్నాయి. అనుకూలశక్తులు ఏకం కావాల్సిన తరుణం ఆసన్నమయ్యింది. లౌకికత్వానికి నష్టం జరిగితే ప్రజాస్వామ్య పునాదులే కదిలిపోతాయి. జనాభాలో పదిశాతం మందికి మాత్రమే ప్రయోజనం చేకూర్చే విధానాలకు రూపకల్పన జరుగుతున్నది. జాగరూకులుగా ఉండాలి. భారత రాజ్యాంగ ముఖసూచిక నుండి సెక్యులర్, సోషలిజం అనేపదాలను తొలగించాలనే వ్యాఖ్యలు, వాటి సమర్థనలు ఏం తెలియచేస్తున్నాయి? సాధు, సంతులు చేసే వ్యాఖ్యానాల్లో రెండు రంగులు కనబడుతున్నాయని, ఒకటి **ప్రజాస్వామ్య వ్యతిరేకత, రెండవది మహిళా వ్యతిరేకత**గా ఉన్నాయన్నారు.

విద్యారంగంలో వినాశకరమైన విధానాలను చొప్పించేందుకు సంఘ పరివార్ వివిధ సబ్ కమిటీలను నియమించిందని వారు అధికారులతో చర్చలు జరుపుతున్నారని. విధానాల రూపకల్పన చేస్తున్నారని ఉపాధ్యాయులు, సంఘాలు, అప్రమత్తంగా ఉంటూ లౌకికతను కాపాడేందుకు పాటు పడాలన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలపట్ల సమగ్రదృక్పథాన్ని విద్యార్థులకు అందించడం అభ్యుదయ ఆలోచనలుగల ఉపాధ్యాయుల కర్తవ్యం అన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని వాళ్ళల్లో పెంచాలన్నారు. మనదేశ ప్రథమ ప్రధాని పండిట్ నెహ్రూ విద్యారంగంలో శాస్త్రీయ దృక్పథం ఉండాలనే విషయంలో ముందుండేవారని అన్నారు. అభ్యుదయ శక్తులు తమనుతాము ప్రచారం చేసుకోవడం, అలాంటి ఆలోచనలున్నవారిని సమీకరించడం చాలా అవసరమని అన్నారు.

ప్లాస్టిక్ సర్జరీ గురించి మోదీ వ్యాఖ్యానించిన తీరు శాస్త్ర విజ్ఞానాన్నే కలవరానికి గురిచేసిందని ఆ సందర్భంలో అక్కడ హాజరయిన ఒక్క శాస్త్రవేత్త, ఒక్క వైద్యుడు ఆ వ్యాఖ్యల్ని ఖండించకపోవడం తీవ్ర ప్రమాదకరమని అన్నారు.

భవిష్యత్ పోరాటాలు విజయం సాధించాలంటే కలిసివచ్చే అన్ని సెక్షన్లనూ సమీకరించాలని, మహిళా నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని, నాయకత్వంలోనూ వారి వాటా పెంచాలని అన్నారు.

### మహిళా ఉపాధ్యాయుల సదస్సు




మహిళా సదస్సుకు ఎస్‌టిఎఫ్‌ఐ కార్యదర్శులు సీమాదత్త, పి.డి.శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఎస్‌టిఎఫ్‌ఐ మహిళా విభాగం కన్వీనర్ ఎం.సంయుక్త చర్చాపత్రాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో మహిళల బాలికల రక్షణ ఒక సమస్యగా మారిందని, నియంత్రణ లేని మద్యం అమ్మకాల కారణంగా మహిళలపై అత్యాచారాలు దాడులు అధికం అవుతున్నాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, బాలికలకు పాఠశాలల్లో ఆత్మరక్షణ విద్యను అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును రాబోయే పార్లమెంటు సమావేశాల్లో ఆమోదించి చట్టం చేయాలని కోరారు. మహిళా ఉపాధ్యాయులు తమ తమ ప్రాంతాల్లో విస్తృత సదస్సులు నిర్వహించి ప్రచారం చెయ్యాలని అన్నారు. ఈ సదస్సులో ఎపియుటిఎఫ్ పక్షాన రామలక్ష్మి చర్చల్లో పాల్గొని రాష్ట్రంలో మహిళా ఉద్యమ వ్యాప్తికి చేస్తున్న కృషిని వివరించారు. ఎపియుటిఎఫ్ పక్షాన యం.వెంకటేశ్వర రెడ్డి, జి.గిరిధర్ చర్చలలో పాల్గొన్నారు.

## సంస్మరణ

# అవిశ్రాంత పోరాటయోధుడు అమరజీవి వి.సూర్యనారాయణరాజు




ఉమ్మడి ఫెడరేషన్ రెండుసార్లు చీలినప్పుడు చెన్నుపాటి ఆశయాలకు అంకితమై కార్యకర్తలను నిలబెట్టి జిల్లా ఉద్యమాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ కొన ఊపిరి ఉన్నంతవరకు అవిశ్రాంత పోరాటం చేసిన యోధుడు వి.సూర్యనారాయణరాజు తూర్పుగోదావరి జిల్లా ఉద్యమాన్ని బలమైన ఉద్యమంగా నిర్మించడంలో ఆయన పాత్ర చిరస్మరణీయం. అమలాపురం మున్సిపాలిటీలో టీచరుగా వృత్తిలో ప్రవేశించిన వివిఎస్ఆర్ పట్టణ నాయకులుగా, జిల్లా ప్రధానకార్యదర్శిగా, అధ్యక్షునిగా, రాష్ట్ర కార్యదర్శిగా, ఐక్యఉద్యమాల నేతగా ఆయన నాయకత్వంలో జరిగిన ఎన్నెన్నో పోరాటాలతో అధికాలకే కాదు, పెత్తందారీ రాజకీయ నాయకులకు సింహస్వప్నమయ్యారు. జిల్లాలో ఆయన నడిపిన పోరాటాల ద్వారా వందలాదిమంది మిలిటెంట్ కార్యకర్తలను ఉద్యమానికి అందించారు. సమస్యల పరిష్కారానికి వినూత్నమైన పద్ధతిలో పోరాటాలు చేయడం, సమస్యలు పరిష్కరించడం ఆయనకే సాధ్యం.

1974 ఆగస్ట్ 10న తూర్పుగోదావరి జిల్లాశాఖ ఆధారంగా స్థాపించిన యుటియఫ్ మొదటి రాష్ట్ర కార్యాలయం అమలాపురం నుండే పనిచేసి కాకినాడలో రిజిస్ట్రేషన్ కావడం, అనంతర కాలంలోనే రాజమండ్రి ప్రథమ మహాసభలు నిర్వహించడం, అమలాపురం ఎంప్లాయిస్ హోమ్, కాకినాడ టీచర్స్ హోం నిర్మాణం, విజయవాడ, హైదరాబాద్ యుటియఫ్ భవన నిర్మాణానికి అత్యధిక విరాళాలు సేకరించడంలో ఆయన కృషి మరువలేము.

ఆ కాలంలో పోరాడి సాధించుకొన్న అనేక రాయితీలు, పిఆర్‌సి ప్రయోజనాలు ఉపాధ్యాయులకు అందించడానికి అవినీతికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శం కావాలి. జిల్లా ఉద్యమ అవసరాలకు వాయిస్ ఆఫ్ టీచర్స్‌ను శక్తివంతంగా నడిపారు. ఇతర ప్రజాసంఘాల ఉద్యమాలకు సహకారం అందించారు. అత్యవసర పరిస్థితిలో జిల్లాలో జరిగిన అక్రమ బదిలీలపై పోరాటానికి పిలుపునిచ్చి ప్రభుత్వ నిర్బంధానికి గురికాబడి రాజమండ్రి సెంట్రల్‌జైల్‌లో 6 నెలలు ఖైదు చేయబడ్డారు. ఉద్యమానికి అంకితమై పని చేయడంలోనే ఆయన ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. ఆయన సహచరులు అమరజీవి అప్పారి వెంకటస్వామి, వివిఎస్ ఆరోగ్యం విషయమై చేసిన సూచనలు వినకుండా మొండిగా వ్యవహరించారు. 1993 మార్చి 26న 53వ యేటనే మనకు దూరమయ్యారు.

**-ఐ.వెంకటేశ్వరరావు**


### మహాసభ సందర్భంగా చేసిన తీర్మానాలు

1. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని స్థాయిల్లోనూ మార్చి 8న సదస్సులు జరపాలి.
2. పశ్చిమబెంగాల్‌లో ఉపాధ్యాయులపై తృణమూల్ గూండాలు జరుపుతున్న దాడులను వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయులకు మద్దతుగా విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేయాలి. మార్చి 20వ తేదీన అన్ని స్థాయిల్లోనూ సదస్సులు, ఊరేగింపులు జరపాలి.
3. విద్యారంగంలో వ్యాపారీకరణ, కాషాయీకరణను నిరసిస్తూ, సమగ్రవిద్య, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచవలసిన ఆవశ్యకతను తెలుపుతూ విస్తృతంగా ప్రచారం చేపట్టాలి. రాబోయే ఆరునెలల్లోగా జాతీయ స్థాయి సదస్సును జరపాలి.
4. ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జన్మదినం జనవరి 3ను మహిళల, బాలికల విద్యా దినోత్సవంగా జరపాలి.
5. ఉద్యోగుల ఇన్‌కంటాక్సు రాయితీ పరిధిని 5 లక్షలకు పెంచాలని. 8 లక్షల వరకు 10% పన్నును, 13 లక్షల ఆదాయం వరకు 20% పన్ను విధించాలి. హెచ్ఆర్ఎతో పాటు అన్ని రకాల అలవెన్సులను పన్ను పరిధినుండి తప్పించాలి.
6. కేంద్ర ప్రభుత్వ మానవ వనరులశాఖ సిద్ధం చేయబోతున్న విద్యారంగ విధానాల వివరాలు అందినవెంటనే ఎస్‌టిఎఫ్ఐ కేంద్రకమిటీ చర్చించి ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలి.
7. భవిష్యత్తులో ఉత్తర భారతదేశంలోని ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎస్‌టిఎఫ్ఐ విస్తృతికి కృషి చేయాలి.

### ఎస్‌టిఎఫ్ఐ నూతన కమిటీ

అధ్యక్షులు **అభిజిత్ ముఖర్జీ** (పశ్చిమబెంగాల్), ప్రధాన కార్యదర్శి **సిఎన్.భారతి** (హర్యానా), ఉపాధ్యక్షులు **ఐ.వెంకటేశ్వరరావు,** కార్యదర్శిగా **పి.బాబురెడ్డి** (ఎపియుటిఎఫ్)లతో కలిపి మొత్తం 22మందితో నూతన ఆఫీస్‌బేరర్ల జాతీయ కమిటీ ఏర్పడింది. మన రాష్ట్రం నుండి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా కె.విజయగౌరి, ఎం.వెంకటేశ్వరరెడ్డి, కె.ఎస్.ఎస్. ప్రసాద్, జి.ప్రభుదాస్, ఎస్‌కె సాబ్జీ, బి.లక్ష్మీరాజా, బి.శ్రీదేవి, కె.సురేష్ కుమార్ ఎన్నికైనారు.

### మూవీ మొఘల్‌కి నివాళి



పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుగ్రహీత, 13 భాషల్లో 150 చిత్రాలకుపైగా చిత్రాలు నిర్మించిన డి.రామానాయుడు ఫిబ్రవరి 18న మరణించారు. 1999లో బాపట్ల నుండి ఎంపిగా గెలుపొందారు. 2003లో ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం అందుకొన్నారు. అత్యధిక చిత్రాల నిర్మాతగా గిన్నీబుక్‌లో చోటుపొందారు. పట్టుదల, అచంచల విశ్వాసం, అపారకృషి రామానాయుడిని ఉన్నత శిఖరాలకు చేర్చాయి. ఆయనకు ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) నివాళులర్పిస్తున్నది.

# మూలిగే ప్రభుత్వ విద్యపై అసర్ రిపోర్టులు

అసర్-2014 **(Annual Status on Education Report)** విడుదలైంది. గ్రామీణ విద్యార్థుల్లో అభ్యసన ఫలితాల దీనావస్థను మరోసారి చూపింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎంతమంది పిల్లలు నమోదు అవుతున్నారు, ఎంత చదవ గలుగుతున్నారు, రాయగలుగుచున్నారు. ఎంతమేరకు చతుర్విధ ప్రక్రియలు చేయగలుగుతున్నారు. ఇత్యాది విషయాలపై గత 10 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం పెద్ద సర్వే నిర్వహిస్తోంది. దేశ వ్యాప్తంగా గ్రామాలకు వెళ్ళి ఇంటింటి సర్వే చేస్తోంది. 2009 నుండి సర్వే చేస్తున్న గ్రామంలో ఒక ప్రభుత్వ పాఠశాలను, 2010 నుండి విద్యాహక్కు చట్టాన్ని పరిగణనలో తీసుకొని సర్వే చేపడుతోంది. ఒకవైపు ప్రభుత్వ సహకారంతో మరోవైపు కాలేజీలు, యూనివర్శిటీలు, స్థానిక స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వయం సహాయక బృంధాల ప్రతినిధులతో సర్వే చేస్తోంది. జిల్లాస్థాయి ట్రైనింగ్ తరువాత ప్రతి గ్రామానికి ఇద్దరు వెళ్ళి రెండురోజులు వుండి కనీసం 20 కుటుంబాల్ని, ఒక ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సమాచారం సేకరిస్తారు. 2014 సర్వే 30,000 మందితో, 577 జిల్లాల్లో, 16497 గ్రామాల్లో, 3,40,000 కుటుంబాల్ని, 5,70,000మంది పిల్లల్ని కలిసి ఈ రిపోర్టు తయారు చేసింది. అందులో 15206 ప్రభుత్వ బడులను కూడా సందర్శించింది.



సిహెచ్.శ్రీహరి
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

**కీలక నిర్ధారణలు :**

1. ప్రపంచంలో అత్యుత్తమ విద్యా వ్యవస్థలకు తీసిపోని విధంగా మన దేశంలో 96% నమోదు వుంది.
2. బడి జరిగే రోజుల్లో పిల్లల హాజరు 71% వుంది. రాష్ట్రాలవారీగా ఈ విషయంలో అనేక తేడాలున్నాయి. కేరళ, తమిళనాడులో పిల్లల హాజరు 90% పైన వుండగా, అత్యంత తక్కువగా ఉత్తర ప్రదేశ్, బీహార్‌లలో 59%లోపు వుంది. ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి)లో పిల్లల హాజరు 70%పైన వుంది.
3. టీచర్ల హాజరు సగటున 2009లో 89% వుండగా 2014 నివేదికలో 85%గా వుంది.
4. చిన్న పాఠశాలల సంఖ్య (60లోపు పిల్లలు వుండే) నానాటికీ పెరుగుతోంది. 2010లో ఈ పాఠశాలలు 27.3% వుండేవి. 2014 నాటికి 36%కు పెరిగాయి. ఈ సంఖ్య ఆంధ్రప్రదేశ్‌లో 31%కు అటుఇటుగా గత నాలుగేళ్ళనుండీ స్థిరంగా వుంది.
5. ప్రైవేట్ స్కూళ్ళలో 6-14 వయస్సు పిల్లల నమోదు 2010లో 18.7% ఉండింది. 2014 నాటికి 30.8%కు పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 36.7%గా వుంది. కేరళ, నాగాలాండ్, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరాఖండ్ మినహా అన్ని రాష్ట్రాలలో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళే పిల్లల సంఖ్య ఏడాదికేడాదికి పెరుగుతోంది.
6. 11-14 వయస్సుగల బడిబయటి ఆడ పిల్లల సంఖ్య రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ మినహా అన్ని రాష్ట్రాల్లో తగ్గుతోంది. ఈ విషయంలో బీహార్ మంచి పురోగతి సాధించింది. 2006లో బీహార్‌లో బడిబయటి ఆడపిల్లలు 17.6% వుండగా 2014కు 5.7%కు తగ్గించగలిగింది.
7. బడి వసతుల్ని మొత్తంగా చూస్తే పెద్ద పురోగతి లేదు. విద్యాహక్కు చట్టం నిబంధనలకనుగుణంగా టీచర్ విద్యార్థి నిష్పత్తి ఉన్న స్కూళ్ళు 2010లో 38.9% వుంటే 2014లో 49.3%. ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిష్పత్తి 2010లో 61.77% వుండగా 2014కు 52%కు పడిపోయింది. అలాగే క్లాస్‌రూం, టీచర్ నిష్పత్తి (విద్యాహక్కు చట్టం ప్రకారం గల స్కూళ్ళు) ఆంధ్రప్రదేశ్ 2010లో 53.4%వుండగా 2014కు 72%కు పెరిగాయి. కాంట్రాక్టర్ల కోసమో, మన కోసమో గాని మొత్తం మీద బిల్డింగులు పెరిగాయి. ప్రహరీ గోడలు ఉన్న స్కూళ్ళు దేశవ్యాప్తంగా 58.8% అయితే మన రాష్ట్రంలో 50.3%. ఆట స్థలంగల స్కూళ్ళు దేశంలో, మన రాష్ట్రంలో 65.3%. అలాగే టాయిలెట్ల సౌకర్యం గల స్కూళ్ళు దేశంలో, రాష్ట్రంలో 65% వున్నాయి. కేరళ, హిమాచల్‌ప్రదేశ్, హర్యానాలో టాయిలెట్ సౌకర్యం 85% పాఠశాలలకు వుంది.
8. దేశవ్యాప్తంగా 5వ తరగతి విద్యార్థులు 50%మంది మాత్రమే 2వ తరగతి పుస్తకం చదువగలుగుతున్నారు. తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, బీహార్‌లలో కొంతపురోగతి కన్పిస్తుంది. మిగిలిన రాష్ట్రాలలో తగ్గుతూ వుంది. ఇంగ్లీషులో 5వ తరగతి పిల్లలు 25%మంది మాత్రమే సాధారణ వాక్యాలు చదువగలుగుతున్నారు. 5వ తరగతిలో భాగాహారం చేయగలిగిన వారు 26% (ఆంధ్రప్రదేశ్‌లో 36%), తీసివేత చేయగలిగిన వారు 50%. 2వ తరగతిలో అక్షరాలు గుర్తించలేని వారు 2010లో 13.4% వుంటే 2014 నాటికి 32.5%కు పెరిగారు. 1వ తరగతి మీద శ్రద్ధ పెట్టక పోవడం, స్కూల్లో ఉత్తమ టీచర్ని 1వ తరగతికి కేటాయించక పోవడం కారణంగా 2వ తరగతి స్థాయి పడి పోయిందని సర్వే సూచిస్తోంది.

వ్యవస్థీకృత వైఫల్యాలు అనేకం ఈ స్థితికి కారణంగా కన్పిస్తున్నాయి. అయినా 5 సంవత్సరాలుగా బడికి వస్తున్న 5వ తరగతి విద్యార్థికి కనీసం 2వ తరగతి చదువులేకపోవడం తీవ్ర ఆందోళన కల్గించే విషయమే. ఈ వైఫల్యాన్ని ఎవరికి తగిలించగలం? ఇదేదో ఆషామాషీగా చూసే వ్యవహారం కాదు. ప్రభుత్వ విద్యా వ్యవస్థకు, ఉపాధ్యాయ వృత్తి భద్రతకు, ముఖ్యంగా పేదల చదువుకు పెనుముప్పు తెచ్చే విషయం. సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు పడిపోతున్నాయి అని పదేపదే చెబుతున్నా సరిచేసుకోలేమా? నిజమే క్లాసుకొక టీచరు లేకపోవచ్చు, మల్టీగ్రేడ్ బోధన చేయాల్సి రావచ్చు, పుస్తకాలు భారం కావచ్చు.... అయినా, కేవలం ఇద్దరు టీచర్లు వున్నా గానీ 5 సంవత్సరాల కాలంలో చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు నేర్పలేమా? ఇకనైనా నా స్కూల్లో పిల్లవాడికి ఏం వచ్చు అని చెక్ చేసుకొంటామా, సిలబస్ ప్రవాహంలో పడి కొట్టుకుపోకుండా కాస్త ఆగి బేసిక్స్ నేర్పపూనుకుంటామా లేక ఇలానే వుంటామా తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. లేకపోతే ప్రభుత్వ పాఠశాలల్లో చదువు రాదు, రాదు అని చెప్పే అసర్ నివేదికలు మూలిగే నక్కమీద తాటికాయల్లా ప్రభుత్వ విద్యను మరింత సంక్షోభంలో ముంచేస్తాయి.

**అసర్ ఏమిటి? ఎందుకోసం ఇదంతా?**

అమెరికాలో టెక్సాస్‌లో వున్న ప్రథమ్ అనే స్వచ్ఛంద సంస్థ ఈ అసర్ సర్వే చేస్తోంది. అమెరికాలో పన్ను మినహాయింపులో భాగంగా పన్నుదారులు ఇచ్చే డొనేషన్ల (ప్రస్తుతం 14 మిలియన్ల డాలర్లు) ఆధారంతో, ఇంకా గూగుల్, హెవ్‌లెట్ ఫౌండేషన్ తదితర కార్పొరేట్ల ఫండింగ్‌తో ఈ సంస్థ నడుస్తోంది. ప్రపంచబ్యాంక్ ప్రతినిధి ప్రొ॥కౌశిక్ బసు ఈ సంస్థ అడ్వయిజరీ బోర్డులో సభ్యుడు. ఇదీ దీని నేపథ్యం.

కొంత పరిశీలనగా రిపోర్టును చూస్తే **ప్రైవేట్ పాఠశాలల పట్ల, వాటిలో ప్రమాణాల పట్ల అసర్ మౌనం వహించడం కన్పిస్తోంది.** సర్వేలో భాగంగా వెళ్ళిన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను సర్వే చేస్తున్నారు గానీ ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళడం లేదు. "భారత దేశంలో ప్రతి పిల్లవాడు బడికి వెళ్ళాలి, బాగా చదవాలి" అనేది మా లక్ష్యం అని చెప్పుకొంటున్న ప్రథమ్ సంస్థ, తనే సర్వేలో తేల్చినట్లుగా 50% పైగా ప్రైవేట్ స్కూళ్ళలో వున్న పిల్లల స్థాయి పట్ల, ఆ పాఠశాలల పట్ల ఎందుకు దూరంగా వుంటున్నది? వాటివైపు చూడకపోగా రిపోర్టు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు దిగజారిపోతున్నాయని చెబుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెరుగుతోందని, అందులో ప్రమాణాలు మంచిగా వున్నాయని కితాబిస్తున్నది. ప్రథమ్ సంస్థ సిఇఓ మాధవ్ చవాన్ "గ్రామాల్లో ప్రైవేట్ స్కూల్‌కు వెళ్ళేవారు, వెళ్ళని వారి మధ్య అంతరం రోజురోజుకీ పెరుగుతోందని" అంటాడు. అంటే ప్రైవేట్ స్కూళ్ళు మంచివైనట్లు, అక్కడకు వెళ్ళేవాడికి బాగా చదువు వస్తున్నట్లుగా చూపుచున్నాడు. గ్రామాల్లో నడిచే ప్రైవేట్ పాఠశాలల్ని మనం చూస్తూనే వున్నాం. అవెంత గొప్పగా నడుస్తున్నాయో మనకు తెలుసు. గాలి, వెలుతురు సరిగా రాని షెడ్లు, రేకుల తరగతి గదులు. (ప్రిన్సిపాల్ గది మాత్రం ఆకర్షణీయంగా వుంటుంది) పిల్లలకు స్వేచ్ఛ వుండదు. క్రమశిక్షణ భయంతో నిశ్శబ్దంగా వుంటారు. చర్చ వుండదు. బోధన యాంత్రికంగా, తూతూ మంత్రంగా హోంవర్క్‌ల చుట్టూ తిరుగుతూ వుంటుంది. పాఠ్యపుస్తకాల తాత్వికతపట్ల, బోధనా పద్ధతులపట్ల టీచర్లకు అవగాహన శూన్యం. మరి పిల్లలు ఏం అవగాహన చేసుకోగలరు? అయినా "50% మంది చదువుకొనే ప్రైవేట్ పాఠశాలలు దేశ ఆర్థిక ఇంజన్‌కు మానవ పెట్టుబడిని అందిస్తు న్నాయని" అంటాడు మాధవ్ చవాన్. "నేర్చుకోవడం విద్యార్థి వెళ్ళే స్కూలు ప్రైవేటా, ప్రభుత్వ అనే దానిమీద మాత్రమే నిర్ణయించడం శాస్త్రీయం కాదు. సామాజిక, సాంస్కృతిక, వైవిద్యాలు, వైరుధ్యాలు నేర్చుకోవడాన్ని ప్రభావితం చేస్తాయి" అంటారు విద్యావేత్తలు. ఇవన్నీ అసర్ చూడదు. కేవలం గ్రామానికి ఇద్దరిని పంపి సమాచారం సేకరించి మీడియాలో హల్‌చల్ చేస్తుంది. అసర్ సర్వే పద్ధతులు, విశ్లేషణలు, సమగ్రత, కార్యకర్తల స్థాయి పట్ల అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఇలా ఉంది అలా వుంది అని చెప్పడమే కానీ అసర్ పరిష్కారాలు సూచించదు.

NUEPAఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా శాస్త్రీయంగా జరిగే డైస్ సర్వే ప్రతియేటా జరుగుతుంది. యూనిసెఫ్ కూడ ఈ సర్వేను తన పరిశీలనలకు ప్రామాణికంగా తీసుకొంటుంది. అయినా డైస్ పట్ల, దాని నిర్ధారణల పట్ల **(Disparities in Education Development, Quality Concerneds in Primary School)** ఎక్కడా చర్చ ఉండదు.

అసర్ పరిశీలన, స్టేట్‌మెంట్‌లు చూస్తే అమెరికా కేంద్రిత ప్రథమ్ సంస్థ స్వభావం మనం అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతున్నాయని పదేపదే గొంతెత్తి ప్రపంచ మంతా వినబడేలా అరవడంలో ఉద్దేశ్యము ఏమైవుంటుందో ఊహించ వచ్చు. **వెనుకటికి ప్రేమతో చూసుకొనే పెంపుడు జంతువునైనా చంపించాలంటే దానికి పిచ్చిపట్టిందని ప్రచారం చేస్తే చాలు జనమే దాన్ని చంపుతారనే నానుడి వుంది. అసర్ ఆ పనే చేస్తోందా? అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రభుత్వరంగ సంస్థల్ని నిర్వీర్యం చేసే బృహన్నాటకంలో ఇదొక భాగామా?**

**క్రీడావార్త**

**34వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో 35 సం॥ల నుండి 90 సం॥ వారి విభాగాలలో కృష్ణా జిల్లాకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు పలు బంగారు, వెండి పథకాలు సాధించారు. రామవరప్పాడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని యు.భాగ్య లక్ష్మి 100 మీ, 400 మీ, 800 మీ, 4 X 400 హార్డిల్‌రన్ పోటీలలో 2 బంగారు, ఒక వెండి, 2 బ్రాంజ్ పథకాలు సాధించారు. ఘంటశాల మండల హైస్కూల్ ఉపాధ్యాయిని ఎం.అరుణ 1 బంగారు, 1 బ్రాంజ్ మెడల్స్‌ను సాధించారు. విజయవాడ రూరల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.సత్యనారాయణ ఈ పోటీలలో 4 స్వరణ పథకాలు సాధించారు. వీరు ఇంతవరకూ రాష్ట్రస్థాయిలో 26, జాతీయ స్థాయిలో 3 పథకాలు సాధించారు. ఈ ముగ్గురుకు ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అభినందనలు తెలుపుతున్నది.**





## ఫారం IV — ఐక్య ఉపాధ్యాయ
### యాజమాన్యం, తదితర వివరాల స్టేట్‌మెంట్

| | |
|---|---|
| ప్రచురణ స్థలం | : విజయవాడ |
| ప్రచురణ కాలం | : మాసపత్రిక |
| ముద్రాపకుని పేరు | : **పి. బాబురెడ్డి** |
| జాతీయత | : భారతీయుడు |
| చిరునామా | : 27-31-11, చెన్నుపాటి భవన్ పాలపర్తి వారి వీధి, రాఘవయ్యపార్క్ దగ్గర, జయవాడ-02 |
| ప్రచురణకర్త పేరు | : **పి.బాబురెడ్డి** |
| జాతీయత | : భారతీయుడు |
| చిరునామా | : పైన తెలిపినదే |
| సంపాదకుడు | : **కె.జోజయ్య** |
| చిరునామా | : పైన తెలిపినదే |
| యాజమాన్యము | : పత్రిక ఆస్తులన్నీ **ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్** రాష్ట్ర కమిటీకి చెందినవి. |

**పి.బాబురెడ్డి** అను నేను పైన ప్రకటించిన వివరములు యదార్థములని పేర్కొనుచున్నాను.

(సం॥) **పి.బాబురెడ్డి**
ప్రచురణకర్త

# BUDGET బడ్జెట్ అంటే?

కేంద్రబడ్జెట్ విడుదల అయింది. రాష్ట్ర బడ్జెట్ విడుదలకావల్సి వుంది. బడ్జెట్ అంటే ఏమిటి, దానిలోని పదజాలం ఎలా అర్థం చేసుకోవాలి అనేది తెలుసుకొంటే బడ్జెట్‌ను విశ్లేషణాత్మకంగా చూడడానికి ఉపయోగపడుతుంది.

స్వాతంత్ర్యం పొందిన తరువాత మొట్టమొదటగా బడ్జెట్ 1947- 1948 సం॥నికి ఆర్‌కె షణ్ముఖంశెట్టి 1947 నవంబర్ 26న లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఎక్కువసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత మొరార్జీదేశాయ్‌కి దక్కుతుంది. దేశాయ్ 8సార్లు ప్రవేశపెట్టారు.

**పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే కొన్ని ప్రధాన డాక్యుమెంట్లు**

పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టే సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రధాన డాక్యుమెంట్లను ప్రవేశ పెడతారు. అవి ప్రధానంగా వార్షిక ఆర్థిక నివేదిక, డిమాండ్ ఫర్ గ్రాంట్స్, అప్రోప్రియేషన్ బిల్లు, ఫైనాన్స్ బిల్లు, సంబంధిత సంవత్సరానికి మాక్రో ఎకనామిక్ ఫ్రేమ్‌వర్క్, సంబంధిత ఆర్థిక సంవత్సరానికి పాలసీ స్ట్రాటజీ స్టేట్‌మెంట్ మరియు మీడియం టర్మ్ ఫిస్కల్ పాలసీ స్టేట్‌మెంట్, ఎక్స్‌పెండిచర్ బడ్జెట్, రిసీట్స్ బడ్జెట్, బడ్జెట్ హైలైట్స్ మొదలైన కొన్ని వివరణాత్మక పత్రాలను సభకు సమర్పిస్తారు.

**వార్షిక నివేదిక అంటే :** సంబంధిత ఆర్థిక సంవత్సరంలో అంటే ఏప్రిల్ 1న ప్రారంభమై మార్చి 31 తేదితో ముగిసే కాలంలో భారత ప్రభుత్వానికి సమకూరే వసూళ్లు వ్యయాల అంచనాల లెక్కలను వార్షిక ఆర్థిక నివేదిక అంటారు. ఇందులో ప్రస్తుత సంవత్సరానికి చెందిన అంచనాలను, గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నికర వ్యయాల లెక్కలను పొందుపరుస్తారు.


**బడ్జెట్ రకాలు :** ప్రభుత్వానికొచ్చే ఆదాయంకంటే వ్యయం ఎక్కువగా ఉంటే బడ్జెట్‌లో లోటు ఉంటుంది. అందుకని దానిని లోటు బడ్జెట్ అంటారు. ఆదాయం కంటే వ్యయం తక్కువగా ఉంటే ఆ బడ్జెట్‌ను మిగులు బడ్జెట్ అంటారు. ఆదాయం వ్యయం సమానంగా ఉంటే దానిని సంతులిత బడ్జెట్ అంటారు. బడ్జెట్ అసమానంగా ఉండే దానిని అసంతులిత బడ్జెట్ అంటారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సాధారణంగా 'లోటు బడ్జెట్' ఉంటుంది.

**బడ్జెట్‌లో లోట్లు రకాలు :**

1. **రెవెన్యూ లోటు :** రెవెన్యూ వ్యయ, ఆదాయముల భేదం.
2. **బడ్జెట్ లోటు :** రెవెన్యూ మూలధన పద్దులలో మొత్తం వ్యయము మొత్తం ఆదాయముల భేదం.
3. **కోశ లోటు :** బడ్జెట్ లోటు ఋణాలు, ఇతర అప్పుల మొత్తం.
4. **ప్రాథమిక లోటు :** కోశ లోటు వడ్డీ చెల్లింపుల భేదము.

**బడ్జెట్ తయారీ విధానం :** బడ్జెట్ తయారీ బాధ్యత కార్యానిర్వాహక శాఖ చూస్తుంది. దేశంలో రెండు విధాలయిన బడ్జెట్‌లు ఉన్నాయి. అవి సాధారణ బడ్జెట్, రైల్వే బడ్జెట్. సాధారణ బడ్జెట్‌ను ఆర్థికశాఖ తయారు చేస్తుంది. రైల్వే బడ్జెట్‌ను రైల్వే మంత్రిత్వ శాఖ తయారు చేస్తుంది. సాధారణ బడ్జెట్ తయారీలో మొత్తం 4 శాఖలు పాల్గొంటాయి.

(1) ఆర్థికమంత్రిత్వ శాఖ (2) వివిధ మంత్రిత్వ శాఖలు (3) ప్రణాళిక సంఘం (4) కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్. సాధారణంగా బడ్జెట్ తయారీకి ముందు సంవత్సరం సెప్టెంబర్ మాసం నుంచే మొదలవుతుంది. ఆర్థిక మంత్రిత్వ వివిధ శాఖలకు పంపే నమూనా ఫారాల్లో అయిదు అంశాలుంటాయి. (1) కిందటి సంవత్సరం ప్రస్తావిక గణాంకాలు (2) ప్రస్తుత సంవత్సరానికి మంజూరైన అంచనాలు (3) ప్రస్తుత సంవత్సరానికి పునఃసమీక్ష జరిపిన అంచనాలు (4) వచ్చే సంవత్సరపు బడ్జెట్ అంచనాలు (5) అంచనాల ను తయారుచేసే నాటికి లభించిన ప్రస్తుత సంవత్సర వాస్తవిక గణాంకాలు. ఇలా పంపిన నమూనా ఫారాల్లో వివిధ శాఖలు నింపిన వివరాల ప్రకారం ఆర్థిక మంత్రిత్వశాఖ సాధారణ బడ్జెట్‌ను రూపొందిస్తుంది.




**జి.సి.మధుసూదనరావు**
నెల్లూరు జిల్లా

**బడ్జెట్‌కు పార్లమెంట్ ఆమోదం :** కార్యనిర్వాహక శాఖ రూపొందించిన బడ్జెట్ అంచనాలకు పార్లమెంట్ ఆమోదం తప్పనిసరి. పార్లమెంట్ అనుమతి లేకుండా కార్యనిర్వాహక శాఖ (ప్రభుత్వం) పైసా కూడా ఖర్చు చేయరాదు. బడ్జెట్‌ను పార్లమెంట్ వివిధ దశల్లో ఆమోదిస్తుంది. అవి (1) పార్లమెంట్‌కు సమర్పించటం (2) బడ్జెట్‌పై సాధారణ చర్చ (3) గ్రాంట్ల కోసం డిమాండులపై ఓటింగ్ (4) ఉపకల్పన బిల్లు ఆమోదం (5) ఆర్థిక బిల్లు ఆమోదం.

1. **పార్లమెంట్‌కు సమర్పించటం :** రాజ్యాంగంలో 214 నిబంధన ప్రకారం రాష్ట్రపతి సిఫారసు మేరకు స్పీకర్ అనుమతితో లోక్ సభలో ఆర్థిక మంత్రి ఫిబ్రవరి చివరి తేదీన ప్రవేశ పెడతారు. ఆర్థికమంత్రి ఈ సందర్భంగా చేసే ప్రసంగం రెండు భాగాలుగా ఉంటుంది. మొదటి భాగంలో గత సంవత్సరంలోని, ప్రస్తుత సంవత్సరంలోని దేశ ఆర్థిక పరిస్థితి సమీక్ష ఉంటుంది. రెండవ భాగంలో ఆర్థిక సంవత్సరానికి అవసరమయ్యే ధనాన్ని సమకూర్చు కోవడానికి విధించబోయే పన్నుల వివరణకు సంబంధించిన అంశాలుంటాయి. ఆర్థికశాఖ సహాయమంత్రి బడ్జెట్‌ని రాజ్యసభలో ప్రవేశపెడతారు.
2. **బడ్జెట్‌పై సాధారణ చర్చ :** బడ్జెట్‌ను లోకసభలో ప్రవేశపెట్టిన రోజున బడ్జెట్‌పై ఏరకమైన చర్చ జరగదు. సంప్రదాయ సిద్ధంగా బడ్జెట్‌పై చర్చ బడ్జెట్ సమర్పించిన నాలుగు లేదా అయిదు రోజులకు జరుగుతుంది. దీనిని స్పీకర్ నిర్ణయిస్తారు. ఈ సందర్భంగా జరిగే చర్చలో సాధారణాంశాలు చర్చిస్తారు. ప్రభుత్వానికి చెందిన సభ్యులు బడ్జెట్‌ను ప్రశంసించడం, విపక్ష సభ్యులు విమర్శించడం కొందరు అభినందించడం జరుగుతుంది. చర్చ చివరన ఆర్థికమంత్రి సమాధానమిస్తారు.
3. **గ్రాంట్ల కోసం డిమాండ్‌లపై ఓటింగ్ :** వివిధ మంత్రిత్వ శాఖల అంచనాలను పరిశీలించి గ్రాంట్ల కోసం డిమాండ్లను మంత్రిత్వ శాఖ వారీగా సమర్పిస్తారు. సాధారణ బడ్జెట్‌లో 109 డిమాండ్లు వుంటాయి. వీటిలో 103 సివిల్ ఖర్చుల డిమాండ్‌లు, 6 రక్షణ శాఖకు చెందిన డిమాండ్లు ఉంటాయి. రైల్వే బడ్జెట్‌లో రైల్వే శాఖకు చెందిన 32 డిమాండులుంటాయి. ఈ డిమాండులన్ని కూడా సభ పూర్తయ్యే 26 రోజులలో పూర్తి చేయాలి. ఏ కారణం చేతనైనా మొత్తం డిమాండ్‌లు లోక్‌సభ ఆమోదించకపోతే మిగిలిన డిమాండ్‌లను స్పీకర్ ఎలాంటి చర్చ లేకుండా ఆమోదిస్తాడు. (దీనినే గెలెటిన్ అంటారు)

బడ్జెట్ ఆమోదం పొందే సమయంలో పార్లమెంట్‌లోని సభ్యులకు వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన బడ్జెట్ నిధులపై కోత విధించడానికి వీలుంది. ఎందుకంటే ఆ శాఖ విధానాలు నచ్చనప్పుడు, డబ్బు దుబరాను నివారించాలని సభ్యులు కోత వేయవచ్చు. ఈ కోత తీర్మానాలు 3 రకాలు అవి (ఎ) విధానకోత తీర్మానం (బి) మితవ్యయ కోత తీర్మానం (సి) టోకన్‌కోత తీర్మానం




ఏటా సమావేశమయ్యే ప్రపంచ ఆర్థికవేదిక వెల్లడించిన లింగ వివక్ష సూచీని చూస్తే సిగ్గుతో తలదించుకోనే పరిస్థితి. లింగ వివక్షత విషయంలో ప్రపంచంలోని 142 దేశాల్లో మనది 114వ స్థానం. మనకంటే మెరుగ్గా బంగ్లాదేశ్ 68వ, శ్రీలంక 79, ఇండోనేషియా 97, మల్దీవులు 109, నేపాల్ 112వ స్థానంలో వున్నాయి. ఇక పాకిస్తాన్ మనకంటే దిగజారి వుందని తృప్తి పడదామా?

భారత దేశం త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న దేశంగా వుందని, అనతికాలంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతున్నదని నాయకులు గొప్పలు చెబుతున్నారు. అయితే సగభాగమైన మహిళల పరిస్థితి అత్యంత వెనుకబడిన సమాజాల సరసన వుంది. భారతీయ సమాజం విద్య, సాంకేతిక, నైపుణ్యం, ఆర్థిక ప్రగతిలో ఆధునికత సాధించినా అభ్యుదయ సామాజిక దృక్పథంలో యుగాలు వెనుకబడి వుంది. భ్రూణహత్యలు లేదంటే గౌరవ హత్యలు కాదంటే రేప్ హత్యలు. భారతీయ మహిళ స్థితి దయనీయంగా వుంది. ఇక్కడ కుటుంబంలో సైతం వివక్ష, విద్యావకాశాలు తక్కువ, పని పరిస్థితుల్లో అనేక ప్రతిబంధకాలు, సమాన పనికి సమాన వేతనం లేకపోవడం సర్వసాధారణం. స్త్రీని సరుకులా మార్చేశారు.

లింగవివక్ష సూచీలో ఇంకా మనల్ని చూసుకొంటే విద్యావకాశాల్లో 126వ స్థానం. ఆయుఃప్రమాణ విషయంలో మనది 141 స్థానం. అంటే కింది నుండి రెండవ స్థానం అన్నమాట. 2006లో ఈ విషయంలో 103 స్థానంలో వుంది. పని కల్పనలో 2006లో 110 స్థానంలో వుంటే నేడు 134వ స్థానానికి దిగజారాము.

ఆర్థిక వ్యవస్థ, ఉపాధి కల్పన విషయం ఇలాగే కొనసాగితే వివక్ష రూపుమాపేందుకు భారత్‌కు కనీసం 81 యేళ్ళు పడుతుందని నివేదిక పేర్కొంది. పాలకులు అభివృద్ధి గురించి డంబాలు పలుకుతున్నా వారి చర్చల్లో ఈ విషయాలు కనబడవు. నిజానికి పెట్టుబడికి కొమ్ముకాసే, దాని ఎంగిలి మెతుకులు ఏరుకునే ఈ పెద్ద మనుషులకు అభివృద్ధి రేటు, జిడిపి తప్ప ఇంకేమీ అర్థంకావు. అందుకే సంస్కరణలు, సరళీకరణను మించి వీరు ఏమీ ఆలోచించటం నేర్చుకోలేదు. వీరు అభివృద్ధిని కోరుకుంటారు. కానీ దాని ఫలితాలు కొద్దిమంది సంపన్నులకు పరిమితం చేయాలనుకుంటారు. అభివృద్ధికి సంబంధించి కాంగ్రెస్, బిజెపి రెండింటిది ఒకే పంథా. మోడీ మరో అడుగు ముందుకేసి కార్పొరేట్ సేవకే పెద్దపీట వేసి సంస్కరణల తుపానులో దేశాన్ని ముంచెత్తాలనుకుంటున్నారు. ఉదారవాద విధానాలు, సంస్కరణలు ప్రపంచంలో ఎక్కువ దేశాల్లో లింగ వివక్షను పెంచుతున్నట్లు చరిత్ర చెబుతున్న నిజం. ఈ విషయంలో భారత్ ముందు పీఠాన ఉంది.

**ఎ. విధానకోత తీర్మానం :** ఏదైనా ప్రభుత్వ ఆర్థిక విధానం సభ్యులకు నచ్చనప్పుడు ఆ విధానాన్ని వ్యతిరేకిస్తూ విధానకోత తీర్మానాన్ని ప్రవేశపెడతారు. ఈ తీర్మానం సభలో ఆమోదం పొందితే ఆ శాఖ డిమాండ్‌ను రూపాయలు 1/-కి తగ్గిస్తారు.

**బి. మితవ్యయకోత తీర్మానం :** ఒకశాఖ అంచనాలలో మితవ్యయం పాటించడం లేదని సభ్యులు భావించినప్పుడు ఈ తీర్మానాన్ని ప్రవేశ పెడతారు. ఒక డిమాండ్‌లో ఎంతవరకు మితవ్యాయాన్ని సూచించ దలుస్తారో అంతవరకు డిమాండ్‌లోంచి డబ్బులు తగ్గిస్తారు.

**సి. టోకెన్‌కోత తీర్మానం :** ఒకశాఖ యొక్క పాలనలో లోపం లేకపోవచ్చు. కాని దాని ద్వారా ప్రజలకు ప్రత్యేకంగా కష్టం కలిగినప్పుడు ఆ నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చే ఉద్దేశ్యంతో మంత్రి కోరే మొత్తం నుంచి వంద రూపాయిలు తగ్గిస్తారు. ఈ కోత తీర్మానాలు సాధారణంగా సభ ఆమోదం పొందాలి. ఈ తీర్మానాలు సభ ఆమోదం పొందితే ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాల్సి ఉంటుంది. కాని మెజార్టీ వుంటుంది కాబట్టి సాధారణంగా ప్రతిపక్ష కోత తీర్మానాలు ఆమోదం పొందవు. మొత్తం మీద వివిధ డిమాండ్లకు పార్లమెంట్‌కు ఆమోదం లభించ గానే వాటికి రావలసిన సొమ్మును సాధారణ ఖాతా నుండి 'డ్రా' చేసుకునేందుకు ప్రభుత్వానికి అధికారం లభిస్తుంది. ఈ ప్రక్రియ పూర్తికావడానికి మే నెలాఖరుపడుతుంది. అందువల్ల మార్చిలో 'ఓట్ ఆన్ అక్కౌంట్' ప్రవేశ పెట్టి సాధారణ ఖాతా నుంచి డబ్బు 'డ్రా' చేసుకునేందుకు పార్లమెంట్ అనుమతి పొందుతుంది. అందువల్ల ప్రభుత్వ పనులు స్తంభించవు.

**4. ఉపకల్పన బిల్లు ఆమోదం :** వివిధ మంత్రిత్వ శాఖలకు కేటాయించిన నిధుల డిమాండ్‌లు ఆమోదం పొందిన తరువాత సంఘటిత నిధి నుండి డబ్బు డ్రా చేయుటకు ఈ బిల్లు ఆమోదం అవసరం. ఈ బిల్లు ఆమోదించేటప్పుడు ఎటువంటి సవరణలు చెయ్యరు. లోక్‌సభ ఆమోదం పొందగానే ఉపకల్పనా బిల్లును ద్రవ్య బిల్లుగా నమోదు చేస్తారు. ద్రవ్య బిల్లును ఆ తరువాత రాజ్యసభకు పంపుతారు. రాజ్యసభ ఆ బిల్లును చర్చించి 14 రోజుల లోపున లోక్‌సభకు తిరిగి పంపాలి. ఉభయ సభల ఆమోదం పొందిన తరువాత ఉపకల్పనా బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపుతారు. రాష్ట్రపతి ఆమోదంతో ఆ బిల్లు చట్టంగా మారుతుంది.

**5. ఆర్థిక బిల్లు :** రాష్ట్రపతి ఆమోదంతో బడ్జెట్ ప్రక్రియ పూర్తికాదు. ఖర్చుకు తగినట్టుగా ఆదాయ మార్గాలను సమకూర్చుకోవాలి. రాష్ట్రపతి అనుమతి లేకుండా పన్నులు పెంచడం, తగ్గించడం చేయరాదు. అందుకే రానున్న సంవత్సరంలో ప్రభుత్వం ఖర్చుల నిమిత్తం ధనం సమకూర్చే పన్నులను కార్యనిర్వాహక శాఖ రూపొందించి పార్లమెంట్ అనుమతి కోరుతూ ఈ ప్రతిపాదనలను బిల్లు రూపంలో పార్లమెంట్‌కు సమర్పిస్తారు. దీనినే ఆర్థిక బిల్లుగా వ్యవహరిస్తారు. కొన్ని పన్నులు శాశ్వతమైన పన్నులు. ఈ పన్నులను ప్రభుత్వం చట్టం సూచించిన పద్ధతుల్లో మార్చవచ్చు. ఈ ఆర్థిక బిల్లు లోక్‌సభ ఆమోదం తరువాత రాజ్యసభకు పంపుతారు. రాజ్యసభ 14 రోజుల్లో దీన్ని ఆమోదించి పంపాలి. ఆమోదించక పోయినా బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపుతారు. రాష్ట్రపతి ఆమోదంతో పన్నుల విధింపు, వసూళ్లు నూతనంగా ప్రారంభమవుతాయి.

**విమర్శ :** బడ్జెట్‌పై చర్చా సమయం సరిపోక 109 డిమాండ్‌లలో సగానికిపైగా డిమాండ్‌లు ఎలాంటి చర్చలేకుండా (గెలెటిన్) స్పీకర్ ఆమోదం తెలపడం వలన వివిధ శాఖల డిమాండ్‌లపై చర్చ పూర్తిగా జరగక ప్రభుత్వ శాఖల తప్పిదాలు మరుగునపడే అవకాశం ఉందని అందుకే బడ్జెట్ సమావేశాల కాలాన్ని పెంచాలని ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నారు.

పాఠశాలల సమస్యలపై రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ. వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డిలు పాఠశాల కమీషనర్‌ను హైదరాబాద్‌లో ఫిబ్రవరి 4న కలిసి లేఖ ఇవ్వడం జరిగింది. అందులో ప్రధాన అంశాలు....

ప్రజల్లో మంచి నాణ్యత గల విద్యకోసం ఆకాంక్షలు పెరిగాయి. అందుకు తగినట్లుగా మన ప్రాథమిక పాఠశాలలు ప్రతి పంచాయితీలో తరగతికి ఒక టీచర్, టీచర్‌కి ఒక గది, ప్రధానోపాధ్యాయులు, కంప్యూటర్ విద్య, ఇంగ్లీషు బోధనకు తగిన టీచర్లు మరియు మౌలిక సౌకర్యాలు ఉండాలి. పంచాయితీలలోని దూర ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న పాఠశాలలు ఇద్దరు టీచర్లతో కొనసాగించాలి. ప్రతి పాఠశాలలో టాయిలెట్స్, త్రాగునీరు సౌకర్యం ఉండేలా చర్యలు చేపట్టాలి.

విద్యా సంవత్సరం ప్రారంభం ముందే (వేసవి సెలవుల్లో) అన్ని రకాల ట్రైనింగ్‌లు, నియామకాలు, బదిలీలు పూర్తి చేయాలి. ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో రిపోర్టుల భారం తగ్గించాలి. రిపోర్టులు ఎక్కువకావడం వలన బోధనకు నష్టం కలుగుతుంది. 8వ తరగతి ప్రారంభించిన అన్ని యుపి పాఠశాలల్లో అన్ని సబ్జెక్టులకు స్కూల్ అసిస్టెంట్స్‌ని కేటాయించాలి. ఉన్నత పాఠశాలల్లో ఎల్‌పి, పిఇటి పోస్టులు అన్ని అప్‌గ్రేడ్ చేయాలి.

ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం తరగతులను వేరు వేరు సెక్షన్‌లుగా పరిగణించి ఉపాధ్యాయులను కేటాయించాలి. ఉన్నత పాఠశాలల్లో నాన్‌టీచింగ్ సిబ్బందిని కేటాయించాలి. ఖాళీలు వెంటనే భర్తీ చేయాలి. నాన్‌టీచింగ్ లేని పాఠశాలల్లో టీచర్లే ఈ పనిచేయుటవల్ల బోధన కుంటుబడుతోంది. వాచ్‌మెన్, తప్పనిసరిగా ఉండాలి.

స్కూల్ గ్రాంట్లు కేటాయింపు విద్యార్థుల సంఖ్యని బట్టి ఉండాలి. నూతన సిలబస్ మీద ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలి. పరీక్షల పద్ధతి స్పష్టంగా ప్రకటించాలి. ప్రస్తుతం ఉన్న సిలబస్ ప్రకారం పరీక్షలు నూతన పద్ధతిలో జరగాల్సి ఉంది. కాని పదవ తరగతి పరీక్షలు క్రొత్త పద్ధతా? పాత పద్ధతా? స్పష్టం చేయాలి. పరీక్ష పత్రాలు తయారీకి తగిన బడ్జెట్ కేటాయించాలి.

విద్యార్థులకు భారంగా మారిన స్కూల్ టైమింగ్స్ మార్చాలి. సహ పాఠ్యాంశాలకు, కంప్యూటర్ బోధనకు ఇన్‌స్ట్రక్టర్స్‌ని నియమించాలి. ఉన్నత పాఠశాలలు పనివేళలు ఉ॥ 9:30 నుండి సా॥ 4:30 వరకు మార్పు చేసి 8 పీరియడ్లు ఉండేలా విద్యా ప్రణాళిక మార్చాలి. విద్యా ప్రమాణాలు పెరుగదలకు పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలి. అందుకనుగుణంగా సర్వీస్ రూల్స్ రూపొందించాలి. పాఠశాలల పరిశుభ్రత దృష్ట్యా శానిటేషన్ నిర్వహణకు నిధులు కేటాయించాలి. మున్సిపల్ పట్టణం / నగరం శివార్లలో పెరిగిన జనాభాకి అనుగుణంగా నూతన పాఠశాలలు ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు కేటాయించరాదు.

**ఎయిడెడ్ రేషనలైజేషన్, నియామకాలు, ప్రమోషన్లపై కమిటీ**

ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రమోషన్లు వెంటనే అమలు చేయాలని విద్యాశాఖ కార్యదర్శికి, కమీషనర్‌కి విజ్ఞప్తి చేయడమైనది. ప్రమోషన్లు రేషనలైజేషన్, నియామకాలు తదితర అంశాలపై విధివిధానాలు రూపొందించుటకు ఫిబ్రవరి 21వ తేదీన విద్యాశాఖ కార్యదర్శి సిసోడియా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముగ్గురు ప్రభుత్వ ప్రతినిధులు, ముగ్గురు ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులతో ఒక కమిటీ వేసి చర్చించినట్లు తెలియజేశారు. కమిటీతో కాలయాపన చేయకుండా న్యాయపరమైన ఆటంకాలను అధిగమించి వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని యుటియఫ్ డిమాండ్ చేసింది.

**పండిట్, పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలి**
**మారిన సర్వీస్ రూల్స్ మేరకు ప్రమోషన్స్ ఇవ్వాలి**

సవరించిన సర్వీస్ రూల్స్‌కనుగుణంగా పండిట్స్‌కు పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేసి ప్రమోషన్లు యిప్పించాలని, మొత్తం పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని విద్యాశాఖ అధికారులకు ప్రాతినిధ్యం చేయడమైనది. మొత్తం భాషా పండితుల పోస్టులు, పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చేయాల్సి వుండగా అరకొర పరిష్కారంగా భాషా పండితుల 1000 పోస్టులు మాత్రమే అప్‌గ్రేడేషన్ కొరకు 3.62కోట్లు అంచనాతో ప్రతిపాదనలు విద్యాశాఖకు పంపడమైనది. పిఇటి 1200 మాత్రమే అప్‌గ్రేడేషన్ కొరకు ప్రతిపాదనలు విద్యాశాఖకు పంపడమైనది.

**మున్సిపల్ సమస్యలపై**

మున్సిపల్ సర్వీస్ రూల్స్ ఫైనల్ చేయుటకు ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశాము. మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రావిడెంట్‌ఫండ్ పునరుద్ధరణకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రశ్నావలికి వెంటనే సమాధానం పంపించాలని సిడిఎంఏకు విజ్ఞప్తి చేయడమైనది. మున్సిపల్ ఉపాధ్యాయులకు ఎన్‌ఓసి మంజూరు చేసే అవకాశం కమీషనర్/మేయర్‌కు అధికారాలు బదలాయించాలని విజ్ఞప్తి చేశాము. విజయవాడ, విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ ఉపాధ్యాయులకు 01.04.2009ముందు ఏరియర్లు చెల్లింపుకు అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఇప్పించాలని విజ్ఞప్తి చేశాము.

**సర్వీస్ రూల్స్‌పై ఫైలు ఢిల్లీకి**

నూతన ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ రూపొందించాలని గత కొన్ని నెలలుగా చేసిన విజ్ఞప్తి మేరకు అడిషనల్ అడ్వకేట్ జనరల్ అనుమతితో ఢిల్లీకి ఫైలు పంపుటకు సిద్ధం చేశారు. క్రొత్తగా సర్వీస్ రూల్స్ రూపొందించుటకు కేంద్రప్రభుత్వం అనుమతించాలని కోరుతూ కేంద్ర హోంశాఖకు ఫైల్ పంపుతున్నారు.

**నివాళి**





ప్రముఖ కార్టూనిస్ట్ ఆర్‌కె లక్ష్మణ్ (94) ఫిబ్రవరి 18న మరణించారు. కామన్‌మ్యాన్ కార్టూన్‌ను సృష్టించి రాజకీయ వ్యంగ్య చిత్రాలతో సామాజిక సమస్యలను వెలికితీసి పలువురి మన్ననలు పొందారు. 1951లో టైమ్స్ ఆఫ్ ఇండియాలో కార్టూనిస్ట్‌గా చేరిన లక్ష్మణ్ తదుపరి పలు పత్రికలలో పనిచేసి ఆ తర్వాత ఫ్రీలాన్సర్‌గా ఉన్నారు. పత్రికా రంగానికి ఆయన అందించిన సేవలకుగాను భారతప్రభుత్వం పద్మభూషణ్ పద్మవిభూషణ్ బిరుదులతో సత్కరించింది. రామన్‌మెగసెసే, గోయెంకా, దుర్గారతన్ గోల్డ్‌మెడల్ తదితర అవార్డులు పొందారు. పూణేలో కామన్ మ్యాన్ విగ్రహాన్ని నెలకొల్పడం, తపాలా బిళ్ళను విడుదల చేయడం ద్వారా లక్ష్మణ్‌కు సముచిత గౌరవం లభించింది. ఆర్‌కె లక్ష్మణ్ మృతి పట్ల యుటియఫ్ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నది.

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* **టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,**
**ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు**
**mail : ikyopadhyaya@gmail.com**

ప్రశ్న : **ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఫండ్‌కు గెజిటెడ్ హెచ్ఎం ఎంత చెల్లించాలి?** -**కె.శ్రీనివాసరాజు**, చిత్తూరు జిల్లా

**జవాబు** : గెజిటెడ్ హెచ్ఎంలు కూడా అందరు ఉపాధ్యాయుల మాదిరిగానే ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఫండ్ చందాగా రూ.20/- చెల్లిస్తే సరిపోతుంది.

ప్రశ్న : **మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న పిజిటిలకు ప్రసూతి సెలవు ప్రిన్సిపాల్స్ మంజూరు చేయవచ్చా?** - **కేధార్‌నాథ్**, గురజాల, గుంటూరు జిల్లా

**జవాబు** : అడిషనల్ డైరెక్టర్, మోడల్ స్కూల్స్ ఉత్తర్వులు ఆర్.సి.నం. 1777/ఎ1/ఎంఎస్/ఆర్ఎంఎస్-ఎ/2013; తేది. 07.04.2014 ప్రకారం మోడల్ స్కూల్స్‌లో పనిచేసే పిజిటిలకు జిల్లా విద్యాశాఖాధికారి ప్రసూతి సెలవు మంజూరు చేస్తారు.

ప్రశ్న : **ఉద్యోగి నియామకాలకు గరిష్ఠ వయోపరిమితి ఎంత?** - **జి.సుదర్శన్**, కడప జిల్లా

**జవాబు** : జిఓఎంఎస్ నం.295; తేది.23.09.2014 ప్రకారం ఉద్యోగాలలో నేరుగా నియామకం కొరకు గరిష్ఠ వయోపరిమితి 40 సం॥లుగా పెంచబడింది. గరిష్ఠ వయోపరిమితికన్నా అదనంగా వయోపరిమితి రాయితీగల వర్గాలకు ఆ రాయితీ కూడా కొనసాగుతుంది.

ప్రశ్న : **ఉన్నత పాఠశాలలో పనిచేసే ఒక స్కూల్ అసిస్టెంట్ గ్రేడ్-2 హెచ్ఎంగా ప్రమోషన్ తీసుకొనే సమయంలో రిలింక్విష్ ఇవ్వడం అంటే ఏమిటి? వ్యక్తిగత కారణము లపై ప్రమోషన్ శాశ్వతంగా నిరాకరిస్తే జరగబోవు పర్యవ సానాలు ఏమిటి?** - **పి.సత్యనారాయణ**, మండపేట

**జవాబు** : రిలింక్విష్ చేయడమంటే పదోన్నతిని నిరాకరించడమే స్టేట్ & సబార్డినేట్ సర్వీస్ రూల్స్ నం.28 ప్రకారం రిలింక్విష్ చేసే అవకాశం ఉద్యోగికి ఉంది. ప్రమోషన్ శాశ్వతంగా నిరాకరిస్తే స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో 12 సం॥ల స్కేల్ ఇవ్వబడదు. ఒకవేళ అప్పటికే 12 సం॥లు పొందుతూ వుంటే అదే స్కేల్‌లో కొనసాగుతూ 24 సం॥ల స్కేలు మంజూరు చేయబడదు.

ప్రశ్న : **మా స్నేహితుడు ఒకరు ప్రభుత్వ ఉద్యోగిగా చేస్తూ ఆత్మహత్య చేసుకొన్నారు. వారి వారసులకు ఉద్యోగం వచ్చే అవకాశం వుందా?** - **శ్రీరాములు**, నెల్లూరు

**జవాబు** : సర్క్యులర్ మెమో నం.41758 తేది.19.07.2007 ప్రకారం ఉద్యోగి ఆత్మహత్య చేసుకొంటే వారసులకు కారుణ్య నియామకం ఇస్తారు.

ప్రశ్న : **నేను పిఇటిగా 01.01.2002న విధులలో చేరినాను. నా విద్యార్హతలు బిఏ, యుజిడిపిఇడి. నేను 29.09.2014న పిఏటి పాస్ అయ్యాను. నాకు 12 సం॥ల స్కేలు ఎప్పటి నుండి వర్తిస్తుంది.** - **సిహెచ్.వి.నాగేశ్వరరావు**,

**జవాబు** : జిఓ 270 జిఏడి తేది.30.04.1984 ప్రకారం పరీక్ష వ్రాసిన మరుసటి రోజు నుండి స్కేల్ వర్తిస్తుంది. మీరు పిఏటి పరీక్ష వ్రాసిన మరుసటి రోజు నుండి మీకు 12 సం॥లు స్కేలు మంజూరు చేయబడు తుంది.

ప్రశ్న : (1) **నేను ఎస్‌జిటిగా 1998 నుండి పనిచేస్తున్నాను. బిఎడ్‌లో థర్డ్ మేథడాలజీగా తెలుగు చేస్తున్నాను. ఆంధ్రా యూనివర్సిటీ ఆఫర్ చేస్తున్న బిఏ స్పెషల్ తెలుగు చేస్తే ప్రమోషన్‌కు అర్హత ఉందా?**
- **ఎస్.వీర్రాఘవరెడ్డి**, పాలమూరు, తూ॥గో॥ జిల్లా

(2) **నా భార్య గ్రేడ్-2 తెలుగు పండిట్‌గా నియామకమై ఎంఏ తెలుగు అర్హత కలిగి వుంది. డిగ్రీలో సెకండ్ లాంగ్వేజ్ తెలుగుగా వున్నది. ఆమె స్కూల్ అసిస్టెంట్ తెలుగు ప్రమోషన్ కొరకు ఏ అర్హతలు కలిగి వుండాలి.**

**జవాబు** : జిఓ నం.15 & 16 తేది.07.02.2015 ప్రకారం స్కూల్ అసిస్టెంట్ తెలుగుగా పదోన్నతి పొందడానికి డిగ్రీలో తెలుగు ఒక సబ్జెక్ట్‌గా (మెయిన్ లేదా ఆప్షనల్స్‌లో ఒకటి) లేదా ఓరియంటల్ లాంగ్వేజ్ లేదా తత్సమాన మరియు తెలుగు మెథడాలజీగా బిఇడి, పండిట్ ట్రైనింగ్ తత్సమాన అర్హతలు కలిగి వుండాలి. పిజిలో తెలుగు ఉన్నత మాత్రాన ప్రమోషన్ ఇవ్వబడదు.

ప్రశ్న : **నేను, నా భర్త ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా పని చేస్తున్నాము. ప్రెగ్నెన్సీ కారణంతో డాక్టర్ సలహా మేరకు 6 నెలలు అర్ధజీతపు సెలవు పెట్టుకోవచ్చా? నా భర్త కూడా భార్య గర్భవతి కారణంగా చూపి అర్ధజీతపు సెలవు కోరవచ్చా?** - **ఎస్.నసీబ్‌జాన్**, అనంతపురం జిల్లా

**జవాబు** : ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనలు రూల్ (3) (బి) ప్రకారం అర్ధజీతపు సెలవు వైద్య కారణములపై కాని, వ్యక్తిగత కారణములపైగాని ఎవ్వరైన వాడుకోవచ్చును.

ప్రశ్న : **నేను, మరొక ఉపాధ్యాయుడు ఎస్‌జిటిలుగా పనిచేస్తూ ఒకే తేదీన స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్)గా పదోన్నతి పొందాము. స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో ఎవరు సీనియర్? గెజిటెడ్ హెచ్ఎం పోస్టు ఎవరికి ముందుగా వస్తుంది?** - **వై.వెంకన్నబాబు**, సీతానగర్, తూ॥గో॥ జిల్లా

**జవాబు** : సి & డిఎస్ఇ ఉత్తర్వులు ఆర్‌సి నం.142/సి3-1/2011; తేది.11.08.2011 ప్రకారం ఎస్ఏ కేడర్‌లో సీనియార్టీ కేడర్ కేటగిరీ అయిన ఎస్‌జిటి సీనియార్టీ ప్రకారం నిర్ణయించబడుతుంది. ఎస్‌జిటిలో సీనియర్ అయిన ఉపాధ్యాయుడు ఎస్ఏలో సీనియర్ అవుతారు. వారికే ముందుగా హెచ్ఎం పదోన్నతి వస్తుంది.

ప్రశ్న : **నేను ఒక నెల జీత నష్టపు సెలవు పెట్టాను. ఇహెచ్ఎఫ్ ఎలా చెల్లించాలి? ప్రీమియం కట్టకపోయినా పథకంలో కొనసాగవచ్చా?** - **కె.వెంకటేశ్వర్లు**, విజయనగరం జిల్లా

**జవాబు** : ఉద్యోగి జీతం డ్రా చేయని మాసంలో చలానా ద్వారా ప్రీమియం చెల్లించాల్సి వుంది.



# క్లస్టర్ పాఠశాలల విధానంను ఉపసంహరించుకోవాలి

## విజయనగరం జిల్లా

# పోరాటం - అనుభవాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు విధానంపై విజయనగరం జిల్లాలో చర్చనీయాంశం అయింది. అధికారికంగా కూడా ప్రకటనలు, క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించడం, జిల్లా విద్యాశాఖ యంత్రాంగం కూడా కసరత్తు చేయడం వంటివీ జరిగాయి. గంట్యాడ మండలంలో 5 గ్రామాల నుండి ప్రజలు, విద్యార్థులు జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట ఈ విధానానికి వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. ఈ నేపథ్యంలో యుటియఫ్ జిల్లా శాఖ దశలవారీ పోరాట కార్యక్రమాలను రూపొందించింది.

10 కి.మీ. పరిధిలో గల పాఠశాలలన్నింటినీ విలీనం చేసి 1-10 తరగతుల వరకు ఒక పాఠశాలను గుర్తించి జిల్లాలో 2929 పాఠశాలలకు 210 క్లస్టరు పాఠశాలలకు ప్రతిపాదనలు పంపినట్లుగా విద్యాశాఖ మరోసారి ప్రకటించింది. ప్రభుత్వం విజయనగరం జిల్లానే పైలట్ ప్రోగ్రాముగా ఎన్నుకొన్నది.

క్లస్టర్ స్కూల్స్ ఏర్పాటు వల్ల పెద్ద ఎత్తున పాఠశాలల మూసివేత, అధిక సంఖ్యలో డ్రాపవుట్స్ పెరిగేదానికి దారి తీస్తుందని, భవిష్యత్ డిఎస్‌సి నియామకాలు ప్రశ్నార్థకమని, నిత్యం కూలి పనులు చేసేవారి పిల్లలను స్వంత గ్రామం నుండి దూరప్రాంతానికి పంపడానికి సిద్ధం చేసే అవకాశాలు తక్కువ అని ఈ పరిణామాలు ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరిచేదానికి, ప్రైవేట్ విద్యారంగాన్ని ప్రోత్సహించే చర్యలను యుటియఫ్ వ్యతిరేకిస్తూ పోరాటాలకు పిలుపునిచ్చింది. జిల్లాలో పార్వతీపురం ఏజెన్సీలో గత యేడాదిలో రూపాంతరం పథకం కింద 'ఎ' గ్రేడ్ పాఠశాలల పేరుతో గిరిజన ప్రాథమిక పాఠశాలల నుండి 3,4,5 తరగతుల పిల్లలను తరలించారు. మన సంఘం ప్రతిఘటించి కొన్ని చోట్ల అపగలిగాము, కొన్ని చోట్ల తరలించారు. అంత చిన్న పిల్లలు ఆ పాఠశాలల్లో ఇమడలేక వెనక్కు వచ్చారు. ఆ విద్యార్థులు ఇప్పుడు ఆ గ్రామాల్లో డ్రాపవుట్స్‌గా మారారు. క్లస్టర్ పాఠశాలలు అమలు జరిగితే ఐటిడిఏలో జరిగిన పరిణామాలే దాపురిస్తాయి.

### లేఖలు, విజ్ఞాపనలు, పోరాటాలు

జిల్లాలో మొత్తం విద్యారంగ పరిస్థితులు, భౌగోళిక పరిస్థితులు. ఈ విధానం అమలు జరిగితే లాభ, నష్టాలు, అక్షరాస్యత వంటి అంశాలతో కూడిన ఒక నోటు యుటియఫ్ జిల్లాశాఖ తయారుచేసి జిల్లాల్లో అన్ని మండలాలలో గల స్కూల్ మోనటరింగ్ కమిటీ సభ్యులకు లేఖలు అందజేసింది. ఈ సందర్భంగా మనకు కలిసొచ్చిన అంశం జిల్లా వ్యాప్తంగా పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు, ప్రధానోపాధ్యాయులకు, సర్పంచ్‌లకు 3 రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు జరగడం, ఆ శిక్షణలోనే మన నాయకులు, కార్యకర్తలు చర్చకు పెట్టడం, శిక్షణల్లోనే నిరసనలు చేపట్టడం వంటివి గ్రామాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్‌లను, స్కూల్ కమిటీ చైర్మన్‌లకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు అందజేశాము. దాదాపు 4వేలు విజ్ఞాపన లేఖలు ముద్రించి అందజేశాం. ఉపాధ్యాయుల కోసం సమగ్రమైన అంశాలతో కూడిన 12వేల కరపత్రాలను ముద్రించి పంపిణీ చేశారు. జనవరి 29వ తేదీ నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు మండల కేంద్రాలలో ధర్నాలకు పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమంకంటే ముందు ప్రచార వాతావరణం కోసం 4వేలు పోస్టర్లను ముద్రించి అన్ని మండల, పట్టణ కేంద్రాలలో ఆవిష్కరణ చేసి, అన్ని పాఠశాలల్లో అతికించడం చేసారు. మండల కమిటీల యంత్రాంగం జిల్లాలో 30 మండలాల్లో, 4 పట్టణ కేంద్రాల్లో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు అత్యంత జయప్రదంగా జరిగాయి. ఈ రెండవ దశ పోరాట కార్యక్రమంలో 1411 ఉపాధ్యాయులు, 472 ఎస్ఎంసి సభ్యులు, 9 ఎస్ఎంసి చైర్మన్లు, 93 మంది సర్పంచులు, 39 జెడ్‌పిటిసిలు, 271మంది పబ్లిక్ పాల్గొని సంఘీభావాలు ఒకవైపు, ప్రత్యక్ష పోరాటంలో రెండోవైపు యుటియఫ్‌తో గొంతు కలిపారు. 5284మంది ధర్నాలో పాల్గొన్నారు.

### విజ్ఞాపనలు

జిల్లాకు వచ్చిన ప్రముఖులు, మంత్రి వర్యులందరికీ విజ్ఞాపన లేఖలు అందించారు. ముందుగా జిల్లా పరిషత్తు, చైర్‌పర్సన్ స్వాతి రాణికి, జిల్లా కలెక్టర్ ఎంఎం రాంనాయక్‌కు అందజేశారు. జనవరి 24న బొండపల్లిలో గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి కిమిడి మృణాళినికి, జనవరి 31న పంచాయితీరాజ్ శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రులకు, ఫిబ్రవరి 7న పౌర విమానయాన శాఖమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకి, ఫిబ్రవరి 11న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞాపన పత్రాలు అందించారు. ముఖ్యమంత్రి అయ్యన్నపాత్రులు వారి మాటల్లో క్లస్టర్ పాఠశాలల ఏర్పాటుకి ప్రణాళిక తయారు చేస్తున్నామని చెప్పారు. తక్కువమంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను మూసేస్తున్నామని చెప్పారు. విజ్ఞాపన పత్రాలు ఇవ్వటం వలన పాలకుల వైఖరి, వారి మనసులో మాటకూడా బయటపడింది. తాజాగా రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ విజయనగరం జిల్లా పర్యటన సందర్భంగా తేటతెల్లం చేశారు.

### ఫిబ్రవరి 9న కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా

ఫిబ్రవరి 9వ తేదీన జరిగే "ఛలో కలెక్టరేట్"కు 1000మంది ఎస్ఎంసి లు, చైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, డైట్ విద్యార్థులు, తల్లి దండ్రులు పెద్ద సంఖ్యలో, జిల్లా నలుమూలల నుండి రైళ్లలో, ప్రత్యేక వాహనాలలో, బస్సులలో చేరుకున్నారు. క్లస్టర్ వద్దు - మా ఊరి బడి మా ఊరిలోనే ఉండాలని నినాదాలతో కలెక్టరేట్ దద్దరిల్లింది. ఎక్కువ సంఖ్యలో మహిళలు హాజరుకావడం విశేషం. విద్యార్థుల తల్లిదండ్రులు మద్దతు తెలియజేశారు. అనేక మండలాల్లో గ్రామ స్థాయిలో ముందుగానే ర్యాలీలు చేశారు. పాఠశాలల్లో మీటింగ్‌లు పెట్టారు. ఛలో కలెక్టరేట్‌కు 50% టీచర్లయితే 50% పబ్లిక్ హాజరుకావడం విశేషం.

### ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సంఘీభావాలు

ఫిబ్రవరి 9 'ఛలో కలెక్టరేట్' కార్యక్రమానికి ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.ఈశ్వరరావు, ఆపస్ రాష్ట్ర నాయకులు యు.నరసింహ, ఎస్‌సిఎస్‌టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పైడితల్లి, జనవిజ్ఞాన వేదిక నాయకులు కృష్ణాజీ, జెఏసి జిల్లా చైర్మన్ బిఆర్ ప్రభూజీ, డివైఎఫ్ఐ నాయకులు జగన్, మధ్యాహ్న భోజన పథకం సంఘ జిల్లా నాయకులు సుధారాణి, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు ముత్యాలరావు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు కె.శ్రీనివాసరావు, లోక్‌సత్తానాయకులు, భీంశెట్టి బాబ్జీ, పంచాయితీ ఛాంబర్ జిల్లా అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, సిఐటియు నాయకులు జి.అప్పలసూరి, డిబిఎస్‌యు జిల్లా కార్యదర్శి చిట్టిబాబులు మొత్తంగా 14 సంఘాలు సంఘీభావాలు తెలియజేశాము. వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్, సిపిఎం, టిడిపిలు, ఎంఎల్ఏలు 14 మండలాల్లో ధర్నా శిభిరాలకు వచ్చి సంఘీభావాలు తెలిపారు.

ఈ పోరాటంతో క్లస్టర్ అనే పేరు జిల్లా అంతటా అన్ని సెక్షన్లకు పరిచయం అయింది. భోగాపురం, గరుగుబిల్లి, సాలూరు వంటి మండలాల ప్రజాప్రతినిధుల సర్వసభ్య సమావేశాల్లో క్లస్టర్ స్కూల్స్ ఏర్పాటు ఒకవైపు చెబుతున్న ప్రభుత్వం మరోవైపు భవనాలు, మరుగు దొడ్లు, వంటగదులు నిర్మాణం ఎందుకు చేపడుతుందని, ప్రజాధనం దుర్వినియోగం అయితే సహించేదిలేదని సమావేశాల్లో తీవ్రమైన చర్చలు జరిగాయి.

క్లస్టర్ పాఠశాలల ఉద్యమంలో ప్రజలే కలిసి వచ్చారు. విధాన పరమైన అంశాలను ప్రజలలో ప్రచారం చేసే అవకాశం ఈ పోరాటం వలన వచ్చింది. టీచర్లు చేపట్టిన కార్యక్రమానికి ఎక్కడా వ్యతిరేకత రాలేదు. మూసిన బడులను కొన్నింటిని తెరిపించుకోవడం, కొత్త బడులను ఏర్పాటు చేయడం, విద్యా సమగ్ర సర్వేలు చేపట్టడం, మున్సిపల్ ప్రాంతాలలో బడుల కోసం పాదయాత్రలు, గిరిజన విద్య సమగ్రాభివృద్ధి కోసం జాతాలు, పాఠశాలలు దత్తత తీసుకోవడం వంటి అంశాలు గత యేడాది కాలంగా మన కృషిని ఇనుమడింప చేశాయి. ప్రతి మండల శాఖ, కార్యకర్త ఈ పోరాటంలో మంచి కృషి చేశారు.

అందులో భాగంగానే చైతన్యం, కదలికకు దోహదపడ్డాయి. భవిష్యత్ పోరాటాలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లవలసి ఉంది. ఎందుకంటే విద్యారంగ సంస్కరణలు అన్ని మేనేజిమెంట్లలో అమలుకు సిద్ధంగా ఉన్నాయనే సంకేతాలు కన్పిస్తున్నాయి. మున్సిపల్ స్కూల్స్‌ను చైనా బడులం టున్నారు. ఎయిడెడ్ మూసేస్తామంటున్నారు. క్లస్టర్ స్కూల్స్ ఏర్పాటు, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ అనేవి క్రమేపి విద్య నుండి ప్రభుత్వం వైదొలగడానికి చేస్తున్న ప్రణాళికలు ఉన్నాయి. కనుక అప్రమత్తతతో ముందస్తుగా ప్రతి ఘటనలు ఉధృతం చేయాల్సి ఉంది. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాగా గల విజయనగరంలో ఇటువంటి క్లస్టర్ విధానం అమలు చేసి, బడులను మూసి, బడుగు, బలహీన, వెనుకబడిన విద్యార్థులకు చదువు దూరం చేస్తే ప్రజా పోరాటాలు అనివార్యం అని విజయనగరం జిల్లా పోరాట అనుభవాలు చెబుతున్నాయి.

**గమనిక : యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను విధిగా ఎప్పటికప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ'కు మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. ప్రతినెల 28వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా / మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి.**

## విజయనగరం జిల్లా

### రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యటన

జిల్లాలో ఫిబ్రవరి 14,15 తేదీలలో విజయనగరం జిల్లాలో విద్యా శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా విద్యా సంస్థల సందర్శనలో భాగంగా భోగాపురం, డెంకాడ, రామభద్రపురం, బొబ్బిలి మండలాల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలపై పాఠశాలలను సందర్శించారు. జూనియర్ కాలేజీలు, ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కెజిబివి, ప్రాథమిక, ఎయిడెడ్, మున్సిపల్, గురుకుల మేనేజ్ మెంట్లలో రెండేసి చొప్పున సందర్శించారు. అందులో భాగంగా రామభద్రపురం మండలం ఆరికతోట ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తరగతి గదిలో పాఠ్యాంశాలకనుగుణంగా ప్రదర్శిస్తున్న టిఎల్ఎమ మెటీరియల్‌ను ఆసక్తిగా చూశారు. పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల వ్యవహారశైలి చూసి మెచ్చుకున్నారు. విద్యార్థులే తయారు చేసిన పూలగుత్తులతో సిసోడియాకు వారు ఆహ్వానం పలికారు. కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలల సమస్యలపై యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి పాఠశాలలు, ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న సమస్యలను సిసోడియా దృష్టికి తీసుకెళ్లారు.

**సిసోడియా గారికి వినతి పత్రం :** స్కూల్ అసిస్టెంట్లకు జెఎల్స్, డైట్ లెక్చరర్స్, ఎంఇఓలుగా ప్రమోషన్లు కల్పించాలని, వీటి కోసం నూతనంగా రూల్స్‌ను రూపొందించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్సు పదోన్నతులు కల్పించాలని, ఎస్‌సి, ఎస్‌టి అన్‌ట్రైన్డ్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరుతూ యుటియఫ్ జిల్లాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియాకు వినతిపత్రం అంద చేశారు. దీనికి స్పందించిన సిసోడియా అన్ని స్థాయిలలో రేషనలైజేషన్లు చేసి మాత్రమే పదోన్నతులు గురించి ఆలోచన చేస్తామని అన్నారు.

### విద్యారంగ పరిణామాలు - ప్రస్తుత సవాళ్లు అంశంపై సదస్సు

**బొబ్బిలి :** బొబ్బిలిలో ఫిబ్రవరి 22న విద్యారంగ పరిణామాలు - ప్రస్తుత సవాళ్లు అనే అంశంపై విద్యా సదస్సును జిల్లా కార్యదర్శి పి. మధుసూదనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి ప్రసంగిస్తూ పాలకులు మారుతున్న ప్రతి సందర్భంలో విద్యా విధానాలకు సంస్కరణలు చేపడుతున్నారని అన్నారు. ఈ సంస్కరణలు అమలుకు ఆంధ్రప్రదేశ్ ప్రయోగశాలగా మారిపోయిందన్నారు. ప్రస్తుత సంస్కరణలు క్లస్టర్ సంస్కరణలని అన్నారు. మనం కామన్ స్కూల్ విధానం కోరుకుంటున్నామని అన్నారు. క్లస్టర్ పేరుతో పాఠశాలలు మూసి, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌ను అమలు చేయనున్నారని అన్నారు. ఇప్పటికే క్లస్టర్లకు వ్యతిరేకంగా ఒక పోరాటం జయప్రదం అయిందని, భవిష్యత్‌లో కొనసాగింపుకు సిద్ధంగా వుండాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ప్రస్తుత విద్యా వ్యవస్థనే బలోపేతం చేయాలని రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జిల్లా అధ్యక్షులు ఎస్.మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుల సంఘం నాయకులు తిరుపతిరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు జి.వెంకటరావు, వై.స్వామినాయుడు, వి.ప్రసన్నకుమార్, జనవిజ్ఞాన వేదిక జిల్లా సహాధ్యక్షులు పి.సత్యంనాయుడు, ప్రధానోపా ధ్యాయులు డి.దాసు, సీతారాం, మహిళా నాయకులు ఇ.దేవి, జయమ్మలతో పాటు బొబ్బిలి మండల, పట్టణ, రామభద్రపురం, మక్కువ, తెర్లాం మండల నాయకత్వం కె.రామకృష్ణ, పి.సత్యనారాయణ జి.శ్రీనివాస్, కేశవరావు, పోలినాయుడు, వెంకటరమణ, అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు. సదస్సుకు ముందు బొబ్బిలి డివిజన్ ప్రాంతీయ కార్యాలయాన్ని స్థానిక గాంధీ బొమ్మ వీధిలో జిల్లా అధ్యక్షులు ఎస్.మురళీ మోహన్ ప్రారంభించారు.

# ఎమ్మెల్సీ ఎలక్షన్ క్యాంపెయిన్స్

## తూర్పుగోదావరి

### రాము సూర్యారావు సుడిగాలి ప్రచారం

తూర్పుగోదావరి జిల్లాలో గల 58 మండలాలు, 7 పట్టణాలు, 2 నగరాలకుగాను ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాము సూర్యారావు ఇప్పటికి 52 మండలాలు, 7 పట్టణాలు, 2 నగరాలలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. వీరి ప్రచారానికి ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయుల నుండి, కళాశాల అధ్యాపకుల నుండి విశేషస్పందన లభిస్తోంది.

**పిడిఎఫ్ ఎమ్మెల్సీల ప్రచారం :** పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఎంవిఎస్ శర్మ కాకినాడ నగరంలోని కళాశాలల్లో విస్తృతంగా ఫిబ్రవరి 20న రాము సూర్యా రావుకు మద్ధతుగా ప్రచారం, వి. బాలసుబ్రహ్మణ్యం మార్చి 2న రాజమండ్రి నగరంలోని కళాశాలల్లో రాము సూర్యారావుకు మద్ధతుగా ప్రచారం, వై.శ్రీనివాసులురెడ్డి రెండు దఫాలుగా ఆనపర్తి, ఒక్కరోజు, రాయవరం, రావులపాలెం, కొత్తపేట, యు.కొత్తపల్లి, గొల్లప్రోలు, పిఠాపురం మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వీరు ప్రచారంలో విద్యారంగం ప్రైవేటీకరణకు పాలక వర్గాలు చేస్తున్న చర్యలను గూర్చి, క్లస్టర్ స్కూల్స్ ప్రతిపాదనలు, మున్సిపల్ ఉన్నత పాఠశాలల కార్పోరేటీకరణ వంటి అంశాలపై వివరించినప్పుడు అధ్యాపక, ఉపాధ్యాయుల నుండి మంచి స్పందన లభించింది.

**యుటియఫ్ రాష్ట్ర అగ్ర నాయకత్వం ప్రచారం :** యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావుర శిరోవరం, తొండంగి మండలాల్లో రాము సూర్యారావుని గెలిపించాలని పలు పాఠశాలల్లోను, కళాశాలల్లోను ప్రచారం నిర్వహించారు. అమలాపురం, కాకినాడ, రాజమండ్రిలలో ప్రాంతీయంగా ఉన్నత పాఠశాలల కార్యకర్తల సమావేశాలలో పాల్గొన్నారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ఫిబ్రవరి 26న సామర్లకోట టౌన్, ఇచ్ఛాపురం, పెద్దాపురం టౌన్ కళాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

**రాము సూర్యారావుకు జెవివి మద్ధతు :** ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాము సూర్యారావుకు జనవిజ్ఞాన వేదిక తూర్పు గోదావరి జిల్లా శాఖ తన సంపూర్ణ మద్ధతును తెలియజేసింది. వారి అభ్యర్థిత్వానికి మద్ధతుగా ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను వేసి జిల్లాలో పంచారు. జెవివి జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చల్లా రవికుమార్, కేసరి శ్రీనివాసరావు, మేకా సుబ్బారావు, కెవివి సత్యనారాయణ, బి. అనంతరావులు సమావేశంలో పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా వినూత్న ప్రచారం :** జిల్లాలోని మున్సిపల్ పాఠశాలలు ఒక బృందంగాను, ఎయిడెడ్ పాఠశాలలు ఒక బృందంగాను, రెసిడెన్షియల్ పాఠశాలలు ఒక బృందంగాను, బాలికోన్నత పాఠశాలలు ఒక బృందంగాను ప్రచారం చేశారు. ఏజెన్సీ 7 మండలాలలోను ఒకేసారి మండలానికి ఇరువురు ఆఫీస్ బేరర్స్ బొప్పున సుడిగాలి ప్రచారం నిర్వహించారు.

### రాము సూర్యారావును గెలిపించాలి - ఐ.వెంకటేశ్వరరావు

**కాకినాడ :** రానున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాము సూర్యారావును ఎమ్మెల్సీ గా గెలిపించాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. కాకినాడ నగరంలోని గొడారిగుంట, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలంలోని వాకలపూడి, సూర్యా రావుపేట, పండూరు, నేమాం, తమ్మవరం, పి.వెంకటపురం ఉన్నత పాఠశాలల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషిచేసే రాము సూర్యారావును ఎమ్మెల్సీగా ఎన్నుకొంటే విద్యారంగానికి మేలు కలుగుతుందన్నారు. ఆయన వెంట యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు జి.ప్రభాకర వర్మ, జిల్లా కార్యదర్శి తోటకూర రవి చక్రవర్తి, కాకినాడ రూరల్, నగర శాఖల అధ్యక్షులు కెఎస్ఎస్ మూర్తి, ఆర్.సూర్య చక్రం పాల్గొన్నారు.

**సామర్లకోట :** ఎమ్మెల్సీ ఎన్నికలలో యుటియఫ్ అభ్యర్థి రావు సూర్యా రావును గెలిపించాలని యుటియఫ్ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా సెక్రటరీ అప్పల నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే రాము సూర్యారావును గెలిపించాలన్నారు. సర్వీస్ రూల్స్, స్థానిక సమస్యల పరిష్కారానికి సూర్యారావు కట్టుబడి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ కుటుంబ సంక్షేమ జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్.రమణ, టి.శ్రీనివాస్, జి.వెంకట్రావు, పి.గిరిధర గోపాలరావు, కెవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి

### సమాజ సేవకుడు రాము సూర్యారావు

మార్చి 22వ తేదిన జరగనున్న తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నిమోజక వర్గానికి శాసన మండలి ఎన్నికలలో యుటియఫ్ మరియు పిడిఎఫ్ ఇతర ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన సర్ సిఆర్ఆర్ విశ్రాంత ప్రిన్సిపాల్ రాము సూర్యారావు ప్రచార పర్వంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఆయన ఇప్పటికి పశ్చిమ గోదావరి జిల్లాలో 35 మండలాలు, 8 పట్టణాలులో మరియు తూర్పు గోదావరి జిల్లాలో 45 మండలాల్లో, 5 పట్టణాలల్లో ప్రచారం పూర్తి చేసారు. రాము సూర్యారావు గారిని బలపరుస్తున్న అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాల నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

రాము సూర్యారావు పర్యటనలో అడుగు అడుగునా రాము సూర్యారావు వ్యక్తిత్వాన్ని నిరాడంబరతను వారు చేసిన సామాజిక సేవను, త్యాగ నిరతిని ఉపాధ్యాయులంతా ముక్త కంఠంతో అభినందిస్తు న్నారు. రాము సూర్యారావు తన ఉపన్యాసంలో ఆది శంకరాచార్య, స్వామి వివేకానంద, అంబేద్కర్, జ్యోతిరావుపూలే, మదర్ థెరిస్సా వంటి గొప్ప వ్యక్తుల స్ఫూర్తితో చిన్నప్పటి నుండి తోటి పేద విద్యార్థులకు సహాయపడటం అలవడిందని అదే క్రమంలో అధ్యాపక జీవితాన్ని ప్రారంభించిన తరువాత తనకున్న 44 ఎకరాల ఆస్థిని, 35 సం॥ జీవితకాల జీతాన్ని వినియోగించి వేల మంది విద్యార్థులు ప్రయోజకులు గా తీర్చిదిద్దానని ప్రస్తుతం పెన్షన్‌తో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని పేదరోగులకు అవసరం అయిన అన్ని రకాల సహాయం అందిస్తున్నానని ఉపాధ్యాయ, అధ్యాపకులు తనను ఎమ్మెల్సీగా గెలిపించి శాసన మండలికి పంపిస్తే ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయ, అధ్యాపక సంక్షేమానికి నిరంతరం పాటుపడుతూ ఉపాధ్యాయ అధ్యాపక సమస్యల పరిష్కారానికి శాసన మండలి వేదికగా కృషి చేస్తున్న పిడిఎఫ్‌తో కలిసి పని చేస్తానని తెలియజేసారు.

పశ్చిమగోదావరి జిల్లా పర్యాటనలో రాము సూర్యారావుతో పాటు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లా ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కౌన్సిలర్స్ విస్తృతంగా పర్యటిస్తున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సాబ్జీ మాట్లాడుతూ రాము సూర్యారావు సహకారంతో విద్యనభ్యసిం చిన అనేకమంది ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో పనిచేస్తున్నారని వారు వారి గురువు రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ రాము సూర్యారావు గెలుపు బాధ్యత తమదేనని ఘంటాపథంగా చెప్పడం ఆశ్చర్యం, ఆనందం కలిగిస్తుందన్నారు.

ప్రచార పర్వంలో ఎదురైన సంఘటనలు హృదయాలను కదిలింప చేశాయన్నారు.

**టి.నరసాపురం ఉన్నత పాఠశాల సమావేశంలో మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ తాను ఇంటర్ చదువుతూ ఉండగా తండ్రి చనిపోవడంతో చదువు మధ్యలో మానివేశానని విషయం తెలుసుకున్న రాము సూర్యారావు తన ఇంటికి వచ్చి తనను చదివించే బాధ్యత నాదని వారి ఇంట్లోనే ఆశ్రయం కల్పించి డిగ్రీ, పిజి, బిఈడి చదివించి నా ప్రస్తుత పరిస్థితికి కారకులని ఆనాడు రాము సూర్యారావు ఆదుకుని ఉండక పోతే నేనీస్థితిలో ఉండేవాడిని కాదని కళ్ళనీళ్ళ పర్యంతం అయ్యారు.**

**అత్తిలి మండలంనందు పనిచేస్తున్న ఈశ్వర్ (మండల యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి) మాట్లాడుతూ రాము సూర్యారావుగారు తన ఫీజు కట్టి తను ఈ స్థాయికి రావడానికి ఎంతో తోడ్పడ్డారని తనలాంటి ఎంతో మందికి ఎన్నో విధాల సహాయపడిన మానవతావాది రాము సూర్యారావు అని కొనియాడారు.**

**పెంటపాడు మండలం పరిమెళ్ళ హైస్కూల్ సమయం ముగిసిన తరువాత జరిగిన సమావేశంలో ఒక స్కూల్ అసిస్టెంట్ మాట్లాడుతూ తాను డిగ్రీ చివరి సం॥ చదువుతుండగా ఫీజు కట్టే ఆర్థిక స్తోమత లేకపోవడంతో భాదపడుతూ ఉండగా తోటి విద్యార్థి ఇచ్చిన సలహామేరకు రాము సూర్యారావుని కలువగా ఫీజు కట్టడమే కాకుండా తన ఇంట్లోనే ఆశ్రయం ఇచ్చి బిఇడి వరకు చదివించారని దుఃఖాన్ని ఆపుకోలేక మాట్లాడలేకపోవడాన్ని చూసి రూమ్‌లో ఉన్న ఉపాధ్యాయులంతా కంటతడి పెట్టించిన సంఘటన అని తెలిపారు.**

ఇంతేకాకుండా అనేక పాఠశాలల్లో పలువురు ఉపాధ్యాయులు పాదాభివందనం చేసి కృతజ్ఞత చాటుకుటున్నారు. రాము సూర్యారావు మాట్లాడుతూ తన గెలుపుకు 3 అంశాలు దోహదపడుతున్నాయని అన్నారు. అవి (1) రెండు జిల్లాల్లోను ఉపాధ్యాయులు కార్పోరేట్లను వ్యతిరేకిస్తున్నారు. (2) యుటియఫ్ కార్యకర్తలు తన గెలుపుకోసం అహరహం శ్రమిస్తున్నారు. (3) అన్ని ఉపాధ్యాయ సంఘాల్లో ఉన్న తన శిష్యులు సంఘాలకు అతీతంగా సహకరిస్తున్నారని తెలిపారు. రాము సూర్యారావు గెలుపుకోసం పిడిఎఫ్ ఎమ్మెల్సీ వి.బాల సుబ్రహ్మణ్యం జిల్లాలో అధ్యాపక బృందం కలసి కళాశాలలను సందర్శించి రాము సూర్యారావును గెలిపించాల్సిన అవశ్యకతను వ్యవహరించారు. ఆర్ఎమ్ఎస్ఏ శిక్షణలో ఉన్న 1200 మంది ఉపాధ్యాయుల్లో మంచి స్పందన వచ్చింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బి.నాగేశ్వరరావు, వై.శ్రీనివాసులు నాయుడు తదితరులు కూడా జిల్లాలో పర్యటించారు. ఎమ్మెల్సీలతో పాటు పర్యటనలో జూనియర్ లెక్చలర్ నాయకులు, ప్రభుత్వ లెక్చలర్స్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.సుబ్రహ్మణ్యం, కె.మురళీ, కాంట్రాక్టు లెక్చలర్స్ నాయకులు బిజె గాంధీ, ఆక్టా నాయకులు ఎ.ఆంజనేయులు, ఎల్.వెంకటేశ్వరరావు, ఎయిడెడ్ నాయకులు సూర్యనారాయణ, సోషల్‌వెల్ఫేర్ ఉద్యోగుల సంఘం నాయకులు డిఎన్ మూర్తి, బహుజన టీచర్స్ జిల్లా నాయకులు జి.వెంకటేశ్వరరావు, విజయ్‌కుమార్‌లు, ఆదివాసి టీచర్స్ రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు, మైనార్టీ టీచర్స్ సంఘం రహమాన్, ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జోనల్ అధ్యక్షులు పిబి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### కెఎస్ లక్ష్మణరావుకి విశేష ఆదరణ

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మరియు యుటియఫ్ రాష్ట్ర అగ్రనాయకత్వం ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు జిల్లాలో విస్తృత ప్రచారం చేశారు. కృష్ణా జిల్లాలో గల 50 మండలాలు, విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ, నూజివీడు, నందిగామ, జగ్గయ్యపేట పట్టణాలలో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఉపాధ్యాయులు, లెక్చరర్స్ నుండి విశేష స్పందన లభించింది.

**పిడిఎఫ్ ఎమ్మెల్సీల ప్రచారం :** కృష్ణా–గుంటూరుర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు జిల్లాలోని 42 మండలాల్లోని ఉన్నత పాఠశాలలో లక్ష్మణరావుకి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి గుడ్లవల్లెరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, డైట్ కాలేజీలను, పిడిఎఫ్ ఫోరం వి.బాల సుబ్రహ్మణ్యం నగరంలోని కాలేజీలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. వీరి ప్రచారంలో విద్యారంగం పట్ల ప్రభుత్వ విధానాలను, క్లస్టర్ పాఠశాల విధానాలు, మున్సిపల్ పాఠశాలల కార్పోరేటీకరణ అంశాలపై వివరించి అభ్యర్థి లక్ష్మణరావు పని విధానం, ప్రభుత్వ విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని వివరించారు. ఉపాధ్యాయ, అధ్యాపక వర్గాల నుంచి విశేష స్పందన లభించింది.

**యుటియఫ్ రాష్ట్ర, జిల్లా నాయకత్వం ప్రచారం :** యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పి.లీల, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్‌పి మనోహర్ కుమార్, కెఏ ఉమామహేశ్వరరావు, సహాధ్యక్షులు కె.భగీరధి, ఎంఎస్‌సి రాజ్, కోశాధికారి ఏ.కృష్ణసుందరరావు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్స్ జిల్లాలోని అన్ని మండలాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల సందర్శించి లక్ష్మణరావు గారిని గెలపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు.

**ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు** మచిలీపట్నం టౌన్, గూడూరు, నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, ఇబ్రహీంపట్నం అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కాలేజీలు సందర్శించి విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ విద్యారంగ వికాసానికి కృషి చేస్తానని తెలిపారు.

**ఎ.కొండూరు:** పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు ఎ.కొండూరు మండలంలోని ఉన్నత పాఠశాలలనందు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని కోడూరు, పోలిశెట్టిపాడు, ఎ.కొండూరు, కెజిబివి, చీమలపాడు, రామచంద్రాపురం ఉన్నత పాఠశాలలనందు ప్రచారం నిర్వహించి తనకు తొలి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ తాను 25 సం॥లుగా రాజనీతి అధ్యాపకుడిగా పనిచేస్తూ 2007లో ఎమ్మెల్సీగా పోటీచేసి తిరిగి రెండవ పర్యాయము 2009నందు ఎమ్మెల్సీగా గెలిపించినందుకు ఉపాధ్యాయులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ స్ఫూర్తితో తాను పిడిఎఫ్ ఎమ్మెల్సీల బృందంలో చుక్కా రామయ్య నాయకత్వంలో "ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే" ధ్యేయంగా కృషి చేశానని పేర్కొన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలమైన తాము ఏ పార్టీకి అనుబంధం కాదని తాను స్వతంత్రంగా పోటీ చేస్తున్నానని తెలిపారు. గత ఎనిమిదేళ్లలో ముఖ్యంగా అప్రెంటిస్ విధానం రద్దుకొరకు 8 రోజుల ఆమరణ నిరాహారదీక్ష చేశానని 1,70, 000 మంది ఉపాధ్యాయులకు 2 నోషనల్ ఇంక్రిమెంట్లు ఇప్పించేందుకు కృషి చేశానన్నారు. అలాగే 2009లో 40000మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇప్పించిన ఫలితంగా ఉన్నత పాఠశాలలు బలోపేతం అయ్యాయని వివరించారు. 10వ వేతన సవరణ సంఘం సిఫారసులను ఇప్పించటంలో తనవంతు కృషి చేశానన్నారు. పాఠశాల టైమింగ్స్ మార్చటంలో, పిఇటి, పండిట్ అప్‌గ్రేడేషన్‌కు చేశానని తెలిపారు. తమ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి తీసుకునే మంచి నిర్ణయాలకు సహకరిస్తామని, హానికలిగించే వాటిని వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎ.సుందరయ్య, రాష్ట్ర కౌన్సిలర్ పి.శోభన్‌బాబు, అధ్యక్షులు సిహెచ్‌వి సుబ్బారావు, ప్రధానకార్యదర్శి బి.సూర్య, మండల యుటియఫ్ నాయకులు చంటి, అర్జునరావు, రామకృష్ణ, రామయ్య, మంగమ్మ, భరతకుమారి, నాగేంద్రరావు, జి.శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు రాముడు, ప్రసాద్, గోపిరాజు, రామారావులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### కె.ఎస్.లక్ష్మణరావు విజయంకై ప్రచారం

పిడిఎఫ్ అభ్యర్ధి కెఎస్ లక్ష్మణరావు విజయానికి యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18 నుండి 24 వరకు విస్తృత ప్రచారం చేశారు. 57 మండలాలు, 8 పట్టణాలలో 10 టీమ్‌లు విస్తృతంగా పర్యటించి, జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలలు సందర్శించి ప్రచారం చేశారు. ఈ టీమ్‌లకు రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ సభ్యులు ఎండి గౌస్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, జిల్లా నాయకులు ఎ.నాగేశ్వరరావు, జి.విజయసారధి, పి.ప్రేమ్‌కుమార్, సీనియర్ నాయకులు ఎన్.తాండవకృష్ణ, జి.ప్రభుదాస్, ఆర్.సాల్మాన్‌రాజ్‌లు నాయకత్వం వహించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు గుంటూరు, బాపట్ల, కర్లపాలెం, మాచర్ల, గురజాల, రెంటచింతల మండలాలలో, బొడ్డు నాగేశ్వరరావు భట్టిప్రోలు, కొల్లూరు, తెనాలి, బాపట్ల, పివి పాలెం, పొన్నూరు, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ మండలాలో, వి.బాలసుబ్రహ్మణ్యం పొన్నూరు, తెనాలి, గుంటూరు పట్టణాలలో, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి వినుకొండ, చిలకలూరిపేట పట్టణాలలో టీమ్‌లుతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఉద్యమ అభ్యర్ధి కెఎస్ లక్ష్మణరావు అభ్యర్థిత్వానికి పెద్దఎత్తున స్పందన లభించింది.

**మాచర్ల :** నిజాయితీతో, నిబద్ధత, నైతిక విలువలతో ఉపాధ్యాయ రంగంలో ఎనిమిది సంవత్సరాల నుండి ఎన్నో సమస్యల పరిష్కారానికి కె.ఎస్.లక్ష్మణరావు ఎనలేని కృషి చేశారని, 3వసారి అఖండ మెజార్టీతో గెలిపించాలని, ప్రభుత్వ విద్య కార్పోరేటీకరణ కాకుండా, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడేది పిడిఎఫ్ ఎమ్మెల్సీలే అని యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె గాలిబ్ తెలిపారు. 29 సంఘాల వారు లక్ష్మణరావు గారిని బలపరుస్తున్నారనీ, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిం దిగా యుటియఫ్ మాచర్ల శాఖ అధ్యక్షుడు ఎ.నాసర్‌రెడ్డి కోరారు. ప్రచారంలో సీనియర్ నాయకులు జి.కిరీటిరెడ్డి, పి.పట్టాభిరామారావు, ఇట్టా శ్రీనివాసరావు, ఖాదర్‌వలి, నసీర్, జెవికెఎస్ ప్రసాదు, ముస్తాఫా మొదలగు వారు పాల్గొన్నారు.

**మంగళగిరి** మండల, పట్టణంలో ఫిబ్రవరి 19న ఎమ్మె ల్సీ ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. 10 ఉన్నత పాఠశాలలు, ఐటిఐ, జూనియర్ కళాశాల, పిడి కళాశాలలను సందర్శించిన టీమ్ కెఎస్ లక్ష్మణరావుని 3వ సారి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెఎస్ లక్ష్మణరావు గెలుపు ప్రభుత్వ విద్యారంగ గెలుపుగా అభివర్ణించారు. ఈ క్యాంపెయిన్‌లో జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎన్.కుమార్‌రాజ, బి.ఆదిలక్ష్మి, స్థానిక నాకులు డిఎం కొండయ్య, కె.నాగకుసుమ కుమారి, వి.పేర్రాజు, పి.పుష్పావలి, కె. వెంకటేశ్వరరావు, బి. చిన అంకారావు, యు.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

**తాడేపల్లి :** తాడేపల్లి మండలం, పెదకాకాని మండలాల్లో ఫిబ్రవరి 20న ఎమ్మెల్సీ ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహించబడింది. 9 ఉన్నత పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాలల్లో ప్రచారం నిర్వహించి కెఎస్ లక్ష్మణరావును గెలిపించవలసిందిగా కోరు. విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలన్న పిడిఎఫ్, యుటియఫ్ నిర్ణయం పట్ల ఉపాధ్యాయుల్లో మంచి స్పందన లభించింది. క్యాంపెయిన్‌లో జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎన్.కుమార్‌రాజ, సి.చంద్రశేఖర్, యు.రాజశేఖర్, స్థానిక నాయకులు డిఎం కొండయ్య, ఎస్‌కె అన్వర్, కె.శ్రీనివాసరావు, రాంబాబు, రాధాకృష్ణ, బి.శ్రీనివాస రావు, ప్రతాపరెడ్డి, జెవివి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తూళ్ళూరు :** ఫిబ్రవరి 23న పడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు కు మద్ధతుగా తుళ్ళూరు తాడికొండ మండలాలలోని ఉన్నత పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. జిల్లా కోశాధికారి ప్రేమ్ కుమార్ లక్ష్మణరావుగారి నిజాయితీ నిబద్ధత సమస్యల పట్ల అవగాహన నిరాడంబరత అందరికీ అందుబాటులో ఉండే తత్త్వం, సాధించిన విజయాల గురించి వివరించారు. జిల్లా ఆడిట్ కన్వీనర్ రవిచంద్ర శేఖర్ మాట్లాడుతూ విద్యావంతులైన ఉద్యమ అభ్యర్థులు శాసన మండలిలో ఉంటే సమాజంతో పాటు ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి చెందుతుందని, ఇందుకై కె.ఎస్. లక్ష్మణరావు గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, సీనియర్ నాయకులు కొండయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, శ్రీనివాసరావు, రఘునాథ్, సుబ్బారావు, బెనహర్, శివబాబు, వెంకయ్య, సిహెచ్.మదన్‌మోహన్, జాన్‌బాబు, శంకర్‌సింగ్, ఏపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరిలో అనర్హుల ఓటర్లను తొలగింపుకై ధర్నా

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో వున్న అనర్హుల ఓట్లను తొలగించటానికి చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ భన్వర్‌లాల్ జారీచేసిన మెమో నం.12342/ఎలక్షన్/ఏ3/ 2014-15 ప్రకారం భీమవరం రెవెన్యూ అధికారి తాహశీల్దార్ ఎటువంటి చర్యలు చేపట్టకపోవటం పట్ల యుటియఫ్ భీమవరం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.గోపిమూర్తి, అధ్యక్షతన రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్‌సాబ్జీ మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ నెలలలో డ్రాఫ్ట్ లీస్టులో వున్న అనర్హుల ఓట్లను తొలగించటానికి చర్యలు తీసుకోవలసి యుండగా భీమవరం తాహశీల్దార్ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం వలన తుది జాబితాలో అనేకమంది చనిపోయినవారు, 2011 నవంబర్ ముందు రిటైరైన వారు ఓటర్లుగా కొనసాగుతున్నారని అన్నారు. దీనిపై చీఫ్ ఎలక్షన్ అధికారికి ఫిర్యాదు చేయగా జిల్లాలో వున్న అందరూ ఎంఆర్‌ఓలకు సదరు ఉత్తర్వులు కమ్యూనికేట్ చేసి వివరాలు కోరారు. జిల్లాలో ఎంఆర్‌ఓలు స్పందించి చర్యలు చేపట్టినప్పటికి భీమవరం తాహశీల్దార్ ఎటువంటి విచారణ చేయకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిం చడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్లుగా తెలిపారు.

తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి జోక్యం చేసుకొని ఎలక్షన్ కమీషన్ ఉత్తర్వుల ప్రకారం ఓటర్ల జాబితాలో వున్న అనర్హుల ఓట్ల విచారణ నిర్వహించి తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఎంఐ విజయకుమార్, పి.సీతారామ రాజు, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.వి. సత్యన్నారాయణ, మండల నాయకులు సిహెచ్.పట్టాభి రామయ్య, టౌన్ అధ్యక్షులు బుచ్చిరాజు, వీరవాసరం అధ్యక్షులు కుమార బాబ్జి, పాలకోడేరు అధ్యక్షులు వి.ఎన్ విజయరామరాజు, భీమవరం రూరల్ అధ్యక్షులు కనకయ్య, పి.సుధాకర్, మల్లుల శ్రీనివాస్, రామశేషు, ఏ. రాంబాబు, ఎండిఎస్ ప్రకాశరావు, బి.డేవిడ్‌రాజు, శ్రీధర్, ఎస్ఎఫ్ఐ నాయకులు కె.క్రాంతిబాబు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# క్లస్టర్ స్కూల్స్ పేరుతో పాఠశాలలు మూసివేయడాన్ని ఖండించండి ప్రజలతో కలిసి ఉద్యమించండి - యుటియఫ్

క్లస్టర్ పాఠశాలలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్య అందిస్తాం అంటూ ప్రభుత్వం తరచుగా ప్రకటిస్తోంది. మండలానికి 3 నుండి 10 పాఠశాలలు ఏర్పాటు చేసి అన్ని తరగతులకు టీచర్లు, అన్ని సౌకర్యాలు కల్పిస్తాం అంటున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం, హాస్టల్ వసతి అంటూ అరచేతిలో వైకుంఠం చూపుతున్నారు. క్లస్టర్ పాఠశాలలు మంచి పాఠశాల అంటూ మిగిలిన పాఠశాలలు మూతవేసే ప్రమాదం ఇటీవల ఎంఇఓల ద్వారా జరిపిన సర్వేలో కనబడుతోంది. ఇది పేద ప్రజలకు ఉన్న విద్యా సౌకర్యాన్ని దూరం చేయడమే.

తరగతికొక గది, ఒక ఉపాధ్యాయుడుతో పాఠశాల ఏర్పాటు చేస్తామంటే ఆహ్వానిస్తాం. ఆ పేరుతో ఉన్న పాఠశాలలు మూసివేస్తే అంగీకరించం.

క్లస్టర్ స్కూల్ విధి విధనాలు ప్రకటించాలి. విస్తృత చర్చ జరగాలి. ప్రజల్లోకి తీసుకెళ్ళాలి.

**రాష్ట్ర కమిటీ నిర్ణయించిన కార్యక్రమం :**

- తాలూకా / జిల్లా స్థాయిలో రౌండ్‌టేబుల్ సమావేశాలు
- తాలూకా / జిల్లా స్థాయిలో సదస్సులు నిర్వహించాలి.
- ఎస్ఎంసి కమిటీ సభ్యులకు లేఖలు అందజేయాలి.
- ఎస్ఎంసి సభ్యులతో కలిసి మండల / తాలూకా / జిల్లా స్థాయిలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలి.
- ఆ జిల్లాల్లో కలిసివచ్చే సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యారంగ ప్రముఖులు, విద్యాభిమానులు కలుపుకొని ఉద్యమించాలి.

ఇప్పటికే ఈ కార్యక్రమాల్లో విజయనగరంలో విస్తృతంగా జరిగాయి. అన్ని జిల్లాల్లో అదే విధంగా విస్తృత స్థాయిలో జరగాలి. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి.

### శ్రీకాకుళం జిల్లా

ఫిబ్రవరి 11న శ్రీకాకుళం జిల్లా యుటియఫ్ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనైనది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ అధ్యక్షతన జరిగింది. కలిసివచ్చే సంఘాలతో కలిసి క్లస్టర్ పాఠశాల అంశంలో భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పి.రాజశేఖర్ (పిఆర్‌టియు), ఎస్.రాజశేఖర్ (ఏపిటిఎఫ్ 1938), కె.అప్పలరాజు (డిటిఎఫ్), పి.ప్రభాకర్ (ఎస్‌టియు), ధనుంజయరావు, సత్యనారాయణ (ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎస్ అసోసియేషన్), మల్లేశ్వరరావు (ఆర్‌యుపిపి), శివప్రసాద్(ఆపస్), ఎ.రామారావు(ఏపిటిటిఏ), కె.డేనియల్ (ఎస్‌సి ఎస్‌టిటిఎఫ్), కె.రాంగోపాల్ (ఎస్‌సిఎస్‌టియుఎస్), యుటియఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి మోహనరావు, సిహెచ్.రవీంద్ర, జిల్లా కార్యదర్శి బి.శ్రీరామమూర్తి పాల్గొని మాట్లాడారు.

### కడప జిల్లా

#### క్లస్టర్ పాఠశాలలపై రౌండ్‌టేబుల్

విద్యారంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో "క్లస్టర్ పాఠశాలలు - పరిణామాలు" అనే అంశము మీద డిసిఇబి హాల్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో విద్యారంగ పరిరక్షణ వేదిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్లస్టర్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం హాస్యస్పదంగా ఉంద న్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. క్లస్టర్ పాఠశాలలు ఎలా ఉంటాయో ఆ పాఠశాలల విధి విధానాలు మౌలిక వసతులు తదితర అంశాలు తెలుపకుండానే ప్రారంభిస్తామని ప్రకటించటం తగదన్నారు. ఏవైన విద్యా విధానంలో మార్పు తలపెట్టి నప్పుడు కనీసం ఎమ్మెల్సీలు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రతిపక్ష పార్టీలతో చర్చించకుండా నిర్ణయం తీసుకోవటం తగదన్నారు. ఇప్పటికే మోడల్ స్కూల్స్, సక్సెస్ స్కూల్స్, కెజిబివిలు అతిగతి లేకుండా కొనసాగుతున్నాయన్నారు.

క్లస్టర్ పాఠశాలల ఏర్పాటు ఆలోచన విరమించుకొనే వరకు విద్యారంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలకు తీర్మానించారు. కరపత్రాలు, ర్యాలీలు, జిల్లా సదస్సులు, తాలూకా కేంద్రాలలో సదస్సులు, జిల్లా కేంద్రంలో ధర్నాలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు నాయకులు తెలిపారు.

### అనంతపురం జిల్లా

#### క్లస్టర్ స్కూళ్ళు కాదు - కామన్ స్కూళ్ళు కావాలి

యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో క్లస్టర్ స్కూళ్ళ ఏర్పాటు - పర్యవసనాలు అన్న అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు అందరూ ముక్తకంఠంతో క్లస్టర్ స్కూళ్ళు కాదు- కామన్ స్కూళ్ళు పెట్టాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మహమ్మద్ జిలాన్ అధ్యక్షతన జరిగి రౌండ్‌టేబుల్ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, డాక్టర్లు, లాయర్లు, విద్యార్థి సంఘాల నేతలు, కార్మిక సంఘాల నాయకులు, సైన్స్ ఉద్యమ నాయకులు తదితర ప్రజా సంఘాల నాయకులు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎవ్వరితో చర్చింకుండా ఏ విధాన పత్రం విడుదల చేయకుండా 10 కి.మీ. పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలన్నిం టినీ రద్దుచేసి అన్ని సౌకర్యాలతో మండలానికి 3 నుంచి 6 పాఠశాలలను క్లస్టర్ పాఠశాలలను ఏర్పాటు చేస్తాననడం వెనుక ప్రభుత్వ విద్యా రంగాన్ని ధ్వంసం చేసి, కార్పోరేట్ - ప్రైవేట్ విద్యను ప్రోత్సహించడ మేనని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు హాజరగుతున్న పిల్లలందరూ పేద- బడుగు-బలహీన వర్గాల ప్రజల పిల్లలేనని గ్రామీణ ప్రాంత ప్రజలలో ఎక్కువమంది నిరక్షరాస్యులేనని, రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేదలేనని అలాంటి వారు బడివేళలకు పిల్లలను సిద్ధంచేసి సుదూర ప్రాంతంలో వున్న క్లస్టర్ స్కూల్‌కు వాహనాలతో తమ పిల్లలను క్లస్టర్ స్కూళ్ళకు పంపలేరని, దీనితో డ్రాప్‌అవుట్స్ పెరుగుతారని, బాలికా విద్య కుంటుపడుతుందని అన్నారు.

కావున ప్రభుత్వం క్లస్టర్ స్కూళ్ళ ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, అన్ని హంగులతో కామన్ స్కూళ్ళను ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు, పాఠశాలకొక ప్రధానోపాధ్యాయుడు ఉండేలా చూడాలని, ఆంగ్లానికి, పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాధాన్యతనివ్వాలని, పిల్లలకు భోజనంతో పాటు అల్పాహారం అందించాలని డిమాండ్ చేశారు.

ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు, జిల్లా గౌరవాధ్యక్షులు నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరప్ప, కార్యదర్శులు సుధాకర్, నాగేంద్ర, జయ చంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, పెనుకొండ సుధాకర్, రూతు, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఉషారాణి,

ఉపాధ్యాయ సంఘాల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి (పిఆర్‌టియు), సూర్యుడు (ఎస్‌టియు), కులశేఖర్‌రెడ్డి (ఏపిటిఎఫ్-హెచ్), పెద్దన్న (ఎస్‌సిఎస్‌టిటియు), శివయ్య, నగేశ్ (గి.ఉ.ప), నారాయణస్వామి (బిఇడి టియు), లక్ష్మినారాయణ (పిఎస్‌హెచ్‌ఎం అసోసియేషన్), చంద్రమౌళి (ఎస్‌ఏటిటిఏ), ఎర్రిస్వామి (ఆర్‌యుపిపి), ఆదిశేషు (ఎస్‌ఎల్‌టిఏ), శంకరమూర్తి (ఏపిపిటిఏ), సుబాహన్ (డిటిఎఫ్), నాగభూషణం, ఓటులేసు (బిఎస్‌టిఏ), వెంకటస్వామి (బిసిటియు), రామచంద్ర (ఎయిడెడ్), ఇమాంసాహెబ్ (యుటియఫ్), ప్రముఖ ప్రజా వైద్యులు డా॥వీరభద్రరావు, డా॥ ప్రసూన, ప్రముఖ న్యాయవాదులు హరినాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, విద్యార్థి సంఘాల నాయకులు అంజనేయులు (ఎస్‌ఎఫ్‌ఐ), ఆకుల రాఘవేంద్ర (ఏపిఎస్‌ఎఫ్), రాధాకృష్ణ (బిసి ఉద్యోగు సంఘం), ఇంతియాజ్ (సిఐటియు అధ్యక్షులు), నాగమణి (మధ్యాహ్న భోజన కార్మికులు), గోవిందరెడ్డి (ఎస్‌టిఎఫ్), రమణయ్య (ఏపియుఎస్) తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### క్లస్టర్ స్కూళ్ల ఏర్పాటుపై సంఘాలతో చర్చించాలి

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన క్లస్టర్ స్కూళ్ళ విధానంపై ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని యుటియఫ్ ఆధ్వర్యంలో జరిగిన "రౌండ్‌టేబుల్ సమావేశం"లో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. చిత్తూరులోని యుటియఫ్ భవన్‌లో జిల్లాశాఖ అధ్యక్షులు ఎం.సోమశేఖర్ నాయుడు అధ్యక్షతన జరిగింది. సమావేశం లో యుటియఫ్, పిఆర్‌టియు, ఎస్‌టియు, ఏపిటిఎఫ్ 1938, స్కూల్ అసిస్టెంట్స్ సంఘ నాయకులు, యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్ని ప్రైవేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతామని చెబుతూ ఎవ్వరితో చర్చించకుండా, ఏ విధాన పత్రం విడుదల చేయకుండా మండలానికి మూడో, ఆరో స్కూళ్లు పెట్టి మిగతా స్కూళ్లు మూసివేస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. దీనివలన పేద పిల్లలు వీధులపాలయ్యే అవకాశముందని, టీచర్ల సంఖ్యను గణనీయంగా తగ్గించాలని చూస్తోందన్నారు. కాబట్టి ఈ ప్రతిపాదన విరమించుకొని అన్ని పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు జి.శ్రీరామమూర్తి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్. గుణశేఖర్‌రెడ్డి, డివిజన్ కన్వీనర్ క్రిష్ణమూర్తి రెడ్డి, పిఆర్‌టియు అధ్యక్షులు గిరిప్రసాద్ రెడ్డి, ఎస్‌టియు అధ్యక్షులు ఆర్.సహదేవనాయుడు, స్కూల్ అసిస్టెంట్స్ సంఘ నాయకులు సరోత్తమరెడ్డి, ఏపిటిఎఫ్ 1938 అధ్యక్షులు గోవిందస్వామి, యుటియఫ్ చిత్తూరు డివిజన్ మండలాల కార్యకర్తలు, ఆడిట్ కమిటీ కన్వీనర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### క్లస్టర్ స్కూల్స్ ప్రతిపాదనలపై రౌండ్‌టేబుల్ సమావేశం

క్లస్టర్ స్కూల్ ప్రతిపాదనలకు వ్యతిరేకిస్తూ యుటియఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాలతో మార్చి 1న జిల్లా అధ్యక్షులు డి.వీరాంజనేయులు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పూర్వ ఎమ్మెల్సీ, యుటియఫ్ సీనియర్ నాయకులు డి.రామిరెడ్డి మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి పాలకులు విద్యపై అనేక ప్రయోగాలు చేస్తున్నారు. మొదట్లో ప్రభుత్వ రంగంలోనే పాఠశాలలు నడిచేవి ఫలితాలు కూడా అద్భుతంగా ఉండేవని కాలక్రమంలో ప్రైవేటీకరణలో రెండు వ్యవస్థలుగా మారి నాణ్యమైన విద్య అందరికి అందుబాటులోకి రాకుండా పోయిందని వివరించారు. నేడు ప్రభుత్వం ప్రతిపాదించిన క్లస్టర్ పాఠశాలలు రైట్ టు ఎడ్యుకేషన్‌కి వ్యతిరేకమని, పేద, బడుగు వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. కావున ప్రజలలో విస్తృతంగా చర్చకు పెట్టి ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉప సంహరించుకొని దాని స్థానంలో కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. తొలి దశలో కడప, చిత్తూరు, విజయనగరం జిల్లాలలో ప్రవేశపెడతామంటున్నారని ఉపాధ్యాయ, విద్యార్థి, పౌర సంఘాలతో చర్చించి కామన్ స్కూల్స్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కామన్ స్కూల్ ఏర్పాటు చేసి అందరికీ నాణ్యమైన విద్యను అంద జేయాలని కోరారు. ఇంకా యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు పి.రాజ సులోచన, కోశాధికారి ఎస్.రవి, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, కొత్త పట్నం మండల ప్రధానకార్యదర్శి కె.హనుమంత రావు, ఒంగోలు రూరల్ అధ్యక్షులు సిహెచ్.చెంచు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు, ఏపిటిఎఫ్ (1938) జిల్లా కార్యదర్శి సిహెచ్‌వి చలపతి, జిల్లా హేతువాద సంఘ అధ్యక్షులు పి.రంగారెడ్డి, పీపుల్స్ అవేర్‌నెస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి, పిఇటి అసోసియేషన్ కార్యదర్శి జి.భాస్కరరావులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా

### విజయవంతమైన శిక్షణా తరగతులు

**గూడూరు :** యుటియఫ్ గూడూరు ప్రాంతీయ శాఖలైన గూడురు (టౌన్), గూడూరు, సైదాపురం, మనుబోలు మరియు చిల్లకూరు మండల శాఖల ఆధ్వర్యంలో 2015 ఫిబ్రవరి 14,15 తేదీలలో గూడూరులోని సిఎస్‌ఎం ఉన్నత పాఠశాలయందు ఉపాధ్యాయ ఉద్యమ శిక్షణా తరగతులు జరిగాయి. ఈ శిక్షణా తరగతులను సీనియర్ కార్యకర్త ఏ.కేశవులు ప్రారంభించారు. ఆడిట్ కమిటీ సభ్యులు జి.వెంకట రత్నం ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా, జిల్లా కార్యదర్శి ఎన్.నవకోటేశ్వర రావు, రాష్ట్ర కౌన్సిలర్ టి.వాసుదేవరావులు పర్యవేక్షించారు. ప్రాంతీయ శాఖల నాయకులు టి.రవి, ఎస్.మస్తాన్, జి.సుధీర్, టి.భగవాన్ బాబ్జీ, బి.శ్రీనివాసులు, కె.అనిల్‌కుమార్, బి.రామయ్య, ఏ.హరిబాబు పాల్గొన్నారు. ఫిబ్రవరి 14న రాష్ట్ర కార్యదర్శి సి.చంద్రశేఖర్ ఉద్యమ చరిత్ర బోధించారు. అనేకమంది త్యాగాలతో యుటియఫ్ అంచలంచలుగా ఎదిగి ఉద్యమ సారధిగా మారిందని, వారి వారసులు గా ఉన్న మనం నేటి ఆర్థిక విధానాలు అవగాహన చేసుకోవడం, స్వతంత్ర మరియు ఐక్యపోరాటాల ద్వారా మన హక్కుల్ని కాపాడుకోవాలని తెలియజేశారు.

హెచ్‌ఎం సంఘం నాయకులు ఎంవి చలపతి "శాస్త్రీయ అవగాహన" అంశాన్ని బోధించారు. ఈ శాస్త్రీయ అవగాహన వల్లే యుటియఫ్ మిగిలిన సంఘాలకంటే ఉన్నతంగా నిలిచిందని, పోరాటాలలో ముందుభాగాన ఉందని తెలియజేశారు. ఫిబ్రవరి 15న జిల్లా కార్యదర్శి పి.జనార్ధనం సర్వీస్ రూల్స్‌పై బోధించారు. ఎఫ్ఆర్‌లోని లీవ్ రూల్స్, పెన్షన్ లెక్కించు విధానం, ఫారాలు పూర్తి చేయడం వరకు వివరించారు. జెవివి నాయకులు జి.కామయ్య "విద్యా విధానం-పెడధోరణలు" బోధించారు. పూర్వకాలం నుండి విద్యలో వస్తున్న మార్పులు నుండి నేటి కాషాయీకరణ వరకు వివరించారు. రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.శ్రీహరి "పని విధానం" గురించి బోధించారు. హక్కులు-బాధ్యతలు రెండు నేత్రాలుగా, అధ్యయనం-అధ్యాపనం- సామాజికస్పృహ సూత్రాలుగా పెట్టుకున్న మనం నిరంతరం ప్రజా సంబంధాలు కలిగి యుండాలని, లక్ష్య సాధనకు కషి చేయాలని, అధ్యయనం చేయాలని కోరారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల నిరసనలు, ధర్నాలు

**మున్సిపల్ పాఠశాలల్లో సంస్కరణలు చేపట్టబోయేముందు విస్తృత చర్చ జరపాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నాలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఫిబ్రవరి 12,13 తేదీలలో వందలాది మున్సిపల్ ఉపాధ్యాయులు ధర్నాల్లో పాల్గొన్నారు.**

### శ్రీకాకుళం జిల్లా

ఫిబ్రవరి 11న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించబడింది. ఇచ్ఛాపురం మండల శాఖ అధ్యక్షులు బి.సూర్యనారాయణ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు ధర్నా ప్రారంభించారు. మున్సిపల్ కమీషనర్ సిహెచ్. సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.వెంకటరావు, ఇచ్ఛాపురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీనివాసరావు, ఎం.శంకర్, బి.ప్రకాష్, పి.ప్రేమ్ కుమార్, రాంప్రసాద్, భాస్కరనాయక్, సంతోష్‌రేలా, టి.జోగారామ తదితరులు పాల్గొనడం జరిగింది. శ్రీకాకుళం, ఆమదాలవలసలలో జరిగిన ధర్నాలలో రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పాల్గొని సందేశాలిచ్చారు.

### విజయనగరం జిల్లా

మున్సిపల్ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలంటూ యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఫిబ్రవరి 13న మున్సిపల్ కేంద్రాలైన విజయనగరం, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురంలలో ధర్నాలు, ర్యాలీలు జరిగాయి. మున్సిపల్ పాఠశాలలను బలోపేతం చేయాలని, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ఆలోచనలు వెనక్కు తీసుకోవాలని, సర్వీస్ రూల్స్ విడుదల చేయాలని, జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాలలో రాష్ట్ర సహాధ్యక్షులు కె. విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మురళి, కె. శేషగిరి, సహాధ్యక్షులు, కోశాధికారి ఎ.శివవర్మ, జి.నిర్మల, కె.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు పి.శ్రీనివాస్, వి.ప్రసన్న కుమార్, మున్సిపల్ యుటియఫ్ శాఖల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు రాము, సూర్యనారాయణ, ఎస్.అచ్యుతరావు, పి. సత్యనారాయణ, కె.భాస్కర రావు, ఎస్.శ్యామ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### విశాఖపట్నం

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు తేది.11.02.2015న జివిఎంసి కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద ధర్నా జరిగింది. ధర్నా శిబిరానికి జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్ రామకొండారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి డి.రాము ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల పరిరక్షణకోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ప్రైవేటు యాజమాన్యం చేతికి మున్సిపల్ పాఠశాలలను అప్పజెప్పే ప్రయత్నాలను తిప్పికొట్టడానికి మున్సిపల్ ఉపాధ్యాయులందరినీ ఏకం చేస్తామన్నారు. మున్సిపల్ సర్వీస్ రూల్స్ తక్షణమే ప్రకటించాలని, పిఎఫ్ సౌకర్యం పునరుద్ధరించాలని, విజయవాడ, విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ టీచర్లకు ఎపిజిఎల్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జివిఎంసి విలీన ప్రాంతాల్లో కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఎ.ఆర్.కె.ప్రసాద్ ధర్నాలో మాట్లాడుతూ జివిఎంసి ఉపాధ్యాయులకు సంవత్సరాలుగా బకాయిపడిన డి.ఎ.ఎరియర్స్ చెల్లించాలని, మున్సిపల్ హెడ్మాస్టర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. నగర నాయకులు ఎం.పి.శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ ఎయిడెడ్ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నక్కపల్లి, మాడుగుల, ఆనందపురం, భీమిలి, పెదగంట్యాడ, నర్సీపట్నం తదితర మండలాల నుండి ఉపాధ్యాయు మున్సిపల్ ఉపాధ్యాయులకు మద్ధతుగా ధర్నాలో పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి జిల్లా

**రామచంద్రపురం :** మున్సిపల్ పాఠశాలల్లో సంస్కరణలు చేపట్టేముందు విస్తృత చర్చ జరపాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 13న రామచంద్రాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.

ధర్నా శిబిరాన్ని పట్టణ ప్రముఖ వైద్యులు, జెవివి రాష్ట్ర గౌరవాధ్యక్షులు డా॥ సి.స్టాలిన్ ప్రారంభించారు. ముఖ్య అతిథి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలలను కార్పోరేట్లకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని, సర్వీస్ రూల్స్‌లో గుట్టుచప్పుడు కాకుండా మార్పులు తెస్తుందని, మున్సిపల్ పరిధిలోని ఇతర యాజమాన్యాల పాఠశాలల్ని తమ పరిధిలోకి తెస్తామంటోందని తెలియజేశారు. మున్సిపల్ కమీషనర్ తమ్మన నాగేశ్వరరావు ధర్నా శిబిరాన్ని సందర్శించి, ఉపాధ్యాయులకున్న 12 స్థానిక సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని, తన పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు.

ధర్నా శిబిరంలో యుటియఫ్ జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు ఎస్.అరుణకుమారి, జిల్లా కార్యదర్శి ఎంఆర్‌సి మోహన్, సిఐటియు నాయకులు పి.జానకిరామ్, పట్టణ జెవివి ప్రధాన కార్యదర్శి పి.నరసింహారావు, రామచంద్రాపురం మండలశాఖ అధ్యక్షులు పంపన వెంకటేశ్వరరావు, కె.గంగవరం మండల శాఖ అధ్యక్షులు నరసింహారావు, రాయవరం మండల శాఖ గౌరవాధ్యక్షులు కె.ఏడుకొండలు, పట్టణశాఖ గౌరవాధ్యక్షులు టి.నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు వై.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### పశ్చిమగోదావరి జిల్లా

**ఏలూరు :** మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 13న నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ధర్నా శిబిరాన్ని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు & జెఏసి సెక్రటరి జనరల్ ఐ.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో సమానంగా మున్సిపల్ ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు 2007 సం॥లో సర్వీస్ రూల్స్ తయారికై ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ నేటి వరకు అవి కార్యరూపం దాల్చలేదన్నారు.

జిల్లా యూనిట్‌గా మున్సిపల్ ఉపాధ్యాయులను కలపాలని చూడగా కొన్ని అభ్యంతరాలు యుటియఫ్ వ్యక్తం చేసి సవరణలు చేయాలని సూచించిందని తెలిపారు. యుటియఫ్ కృషి ఫలితంగా, పిడిఎఫ్

ఎమ్మెల్సీల విశేష కృషి ఫలితంగా మున్సిపల్ ఉపాధ్యాయ పోస్టులు 1250 డిఎస్సి భర్తీ చేసేందుకు ఆర్డరు ఇప్పించామన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల పట్ల చూపిస్తున్న వివక్షతను ప్రభుత్వం వెంటనే విడనాడాలన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో అకడమిక్ మేనేజ్‌మెంట్‌లో కార్పొరేట్ శక్తుల్ని చొప్పించడం తీవ్రంగా పరిగణిస్తున్నామని ఇది మున్సిపల్ ఉపాధ్యాయుల మనుగడకే ప్రశ్నార్థకంగా నిలుస్తుందన్నారు.

ఆర్‌విఎం, ఆర్‌ఎంఎస్‌ఏ నిధుల విడుదల విషయంలో కార్పోరేషన్ల పరిధిలో మ్యాపింగ్ చేసి జనావాసాలున్న చోట కొత్త పాఠశాలలు పెట్టడానికి ప్రభుత్వం ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

ధర్నాకు హాజరయిన వారిలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.శ్రీకాంత్, ఎస్.సాబ్జీ, రాష్ట్ర కౌన్సిలర్ ఈడే శివశంకరరావు, జిల్లా కార్యదర్శులు విబివి సుబ్రహ్మణ్యం, ఆర్.రవికుమార్, వి.కనక దుర్గ, నగర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.మారుతి, కెవి అప్పారావులు ఉన్నారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు మున్సిపల్ ఎంప్లాయీస్ & వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బి.సోమయ్య, గుడుపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం కమీషనర్ శ్రీకాంత్‌కి వినతిపత్రం సమర్పించారు.

**తణుకు :** ఫిబ్రవరి 13న తణుకు మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై యుటియఫ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించబడింది. ధర్నా శిబిరాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ ప్రారంభించి మున్సిపల్ సర్వీస్ రూల్స్‌ను ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తదుపరి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలను కార్పోరేట్ సంస్థలకు అప్పగిస్తే ఉద్యమిస్తామని అన్నారు. ధర్నాలో జిల్లా కార్యదర్శి జి.రవికుమార్, తణుకు పట్టణ, రూరల్, ఉండ్రాజవరం, పెరవలి, ఇరగవరం శాఖల నాయకులు పాల్గొన్నారు.

**భీమవరం :** భీమవరం పట్టణశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఫిబ్రవరి 13న ధర్నా జరిగింది. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సిహెచ్‌వి సత్యనారాయణ ప్రారంభించారు. ఆయన ప్రసంగిస్తూ మున్సిపల్ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా శిబిరాన్ని ఎమ్మెల్సీ అభ్యర్థి రాము సూర్యారావు సందర్శించి మద్దతు తెలిపారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.శ్రీకాంత్, ఎస్.సాబ్జీ, కార్యదర్శి బి.గోపిమూర్తి స్థానిక పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పాలకొల్లు :** ఫిబ్రవరి 13న పాలకొల్లు మున్సిపల్ కార్యాలయం వద్ద యుటియఫ్ పాలకొల్లు పట్టణశాఖ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సాబ్జీ ధర్నా శిబిరాన్ని ప్రారంభించారు. మున్సిపల్ పాఠశాలల కార్పొరేటీకరణకు ఆలోచన ప్రభుత్వం విడనాడాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించే సర్వీస్ రూల్స్ ప్రకటించాలని కోరారు. ధర్నా శిబిరానికి ఎమ్మెల్సీ అభ్యర్థి రాము సూర్యారావు సందర్శించి ప్రసంగించారు. జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ కార్యదర్శి రామభద్రం, స్థానిక యుటియఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నరసాపురం :** పురపాలక సంఘ కార్యాలయం ముందు ఫిబ్రవరి 13న పట్టణశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నా జరిగింది. ధర్నా శిబిరాన్ని జిల్లా కార్యదర్శి ఎంఎస్ఆర్‌కె ప్రసాద్ ప్రారంభించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రెడ్డి నారాయణ, జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ తదితరులు ప్రసంగించారు. స్థానిక శాఖ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ గారికి మెమోరాండం సమర్పించారు.

## కృష్ణా జిల్లా

**విజయవాడ కార్పోరేషన్ :** మున్సిపల్ పాఠశాలలను పటిష్టపరిచి తగిన యంత్రాంగాన్ని భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 13న నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద యుటియఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి మాట్లాడుతూ విద్యారంగాన్ని హరించే విధానాలను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. మున్సిపల్ విద్యా సంస్థలను ప్రైవేట్‌పరం చేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే చర్యలపై ఉపాధ్యాయులు ఉద్యమించాలన్నారు. మున్సిపల్ పాఠశాలలపై కార్పొరేట్ సంస్థ పెత్తనం, అకడమిక్ వ్యవహారాలన్నింటినీ విద్యాశాఖ నుంచి తప్పించడం వంటి కుయుక్తులను మానుకోవాలన్నారు. మున్సిపల్ సర్వీస్ రూల్స్‌ను పక్కాగా రూపొందించి సౌకర్యాలన్నీ కల్పించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్ పునరుద్దరించాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి పి.సంజీవరెడ్డి మాట్లాడుతూ విజయవాడ, విశాఖ కార్పొరేషన్ ఉపాధ్యాయులకు ఏపిజిఎల్ఐ వర్తింప చేయాలన్నారు. పేద పిల్లలకు విద్యను దూరం చేసే విధానాలపై ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉద్యమించాలన్నారు. అనంతరం కమీషనర్ వీరపాండ్యన్‌కు సమస్యలను వివరించారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ తన పరిధిలో ఉన్న పాఠశాలల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. మరుగు దొడ్లు, టాయ్‌లెట్స్, పారిశుధ్యం తదితర సమస్యలు పరిష్కరించేటట్లు సంబంధిత అధికారులతో మాట్లాడతానన్నారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ ఇచ్చిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శివశంకర్, మామిడి శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.మల్లికార్జునరెడ్డి, గౌరవాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాసరావు, సహాధ్యక్షులు అబిదుల్‌హక్, సిహెచ్‌వి రమణకుమారి, కోశాధికారి కె.శ్రీనివాసరావు, ఆడిట్ సభ్యులు షేక్ సైదాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

**మచిలీపట్నం :** ఫిబ్రవరి 13న బందరు పట్టణ మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కమీషనర్ ఎ.మారుతి దివాకర్ ధర్నా శిబిరాన్ని సందర్శించి తన సంఘీభావాన్ని తెలియజేశారు. ధర్నా కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కెవి ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టివి రఘుకాంత్, పి.శ్రీనివాసమూర్తి మరియు సీనియర్ నాయకులు పి.రాందేశ్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఎం. రామారావు, కె.వెంకటేశ్వరరావు, సిహెచ్.శ్రీధర్, ఆర్‌వి రమణ, సిహెచ్‌వి కృష్ణా రావు, కె.పూర్ణచంద్రరావు, సర్కార్ బేగ్ పాటు 50మంది పాల్గొన్నారు.

**గుడివాడ :** ఫిబ్రవరి 12న గుడివాడ పట్టణ మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ యలమర్తి శ్రీనివాసరావు ధర్నా శిబిరాన్ని సందర్శించి తన సంఘీభావాన్ని తెలియజేశారు. ధర్నా కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు ఎస్.పి.మనోహర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్, మురళీ ,జిల్లా కార్యదర్శి ఎన్.రాజా, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్‌కమిటి సభ్యులు జి.రమేష్ పాల్గొన్నారు.ఉపాధ్యాయులు ఎన్.ప్రభాకర్, పి.ప్రసాదరావు, చంద్రశేఖర్, అమ్మన్నబాబు లతో పాటు 50మంది పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

**మంగళగిరి :** మంగళగిరి పట్టణశాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ధర్నా శిబిరానికి పట్టణశాఖ నాయకులు టి.కోటిరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి ఎన్.కుమార్‌రాజ శిబిరాన్ని ప్రారంభిస్తూ మున్సిపల్ ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే సర్వీస్‌రూల్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. సీనియర్ నాయకులు డి.మాలకొండయ్య ప్రసంగిస్తూ మున్సిపల్ పాఠశాలలు పటిష్టమైన యంత్రాంగం రూపొందించకుండా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తే ఉద్యమిస్తామన్నారు. ధర్నాలో యుటియఫ్ కార్యవర్గ సభ్యులు యు.రాజశేఖర్, పట్టణశాఖ నాయకులు బి. చిన అంకారావు, యు.ఏడుకొండలు, సైరా నాయక్, సత్య నారాయణ, మాధవి, పద్మ, ఆంజనేయులు, రాంబాబు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

**చీరాల :** యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఫిబ్రవరి 13న చీరాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.వీరాంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులు సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రభుత్వం వాటిని పరిష్కరించడంలో విఫలమైందన్నారు. జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు అందుకుంటున్న పథకాలను మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా కల్పించాలన్నారు. మున్సిపల్ పాఠశాలలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని చూస్తున్న ఆలోచనలను విరమించుకోవాలన్నారు. మున్సిపల్ స్కూల్ ప్రధానోపా ధ్యాయులకు గజిటెడ్ హెూదా కల్పించాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల కు ప్రావిడెంట్ ఫండ్ పునరుద్ధరించాలన్నారు. మున్సిపల్ పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారం, సైకిళ్లు, ఉపకార వేతనాలు, యూని ఫాంలు అందించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ సుశీలమ్మకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.నాగేశ్వరరావు, కె.రామారావు, లూకయ్య, జానీభాషా, సుబ్బారెడ్డి, గాంధీ, ఫిరోజ్‌బేగం, బిక్షాలు, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

**నెల్లూరు :** యుటియఫ్ నెల్లూరు పట్టణశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నెల్లూరు కార్పోరేషన్ ఎదుట ఫిబ్రవరి 12న ధర్నా నిర్వహించారు. ఈ శిబిరానికి నగర అధ్యక్షుడు జాఫర్‌మొహీద్దీన్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రహ్మణ్యం శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రైవేటీకరణ సహేతుకంగా లేదు అని, అన్ని రాష్ట్ర సంఘాలతో మాట్లాడి నిర్ణయించాలని, లేనిపక్షంలో నగర జాత రూపంలో ప్రతిఘటిస్తామన్నారు. అలాగే శాసన సభలో విద్యపట్ల నిర్లక్ష్య ధోరణిపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.

ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ కూడా చర్చించిన పిదప ప్రకటించాలని, అలాగే పాఠశాల మౌలిక వసతులు మెరుగు పర్చాలని, విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎన్.వి.సుబ్బారావు, పి.వెంకట్రావ్, నగర ప్రధానకార్యదర్శి ఎంసి అచ్చయ్య, సుబ్బారావు, గయాజ్, నున్నా మధు, ఖాదర్ మస్తాన్, సనావుల్లా, రాజారావు, ధనూజ్, బిసి శోభారాణి, అబ్దుల్‌హుక్, రవికాంత్, సురేష్, మురళీధర తదితరులు పాల్గొన్నారు.

**గూడూరు :** యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 13న గూడూరు పురపాలక కార్యాలయం ఎదురుగా యుటియఫ్ గూడూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎం.నాగేశ్వరరావు అధ్యక్షతన ధర్నా జరిగింది. జిల్లా సహాధ్యక్షులు జి.జె.రాజశేఖర్ ప్రారంభోపన్యాసం చేస్తూ కార్పోరేట్ పాఠశాలలుగా మారుస్తామనే పేరుతో మున్సిపల్ పాఠశాలలను కబళించే ప్రయత్నం జరుగుతుందని ఐక్యంగా ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు.

జిల్లా కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ క్లస్టర్ పాఠశాలల పేరుతో 80% పాఠశాలలు మూయించే ప్రయత్నం జరుగుతుందని, జీతాలు ఇవ్వలేమని చెబుతూ కోట్లు ఖర్చుచేసి పాఠశాలలు నడుపుతాననడం హాస్యాస్పదంగా ఉందని, దీనివల్ల పేద పిల్లలు విద్యకు దూరమవుతారని, ఎండిఎం కార్మికులకు ఉపాధి అవకాశాలు పోతాయని అన్నారు. ఈ ధర్నా శిబిరానికి మున్సిపల్ కమీషనర్ కె.ప్రమీల విచ్చేసి మీ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. సిఐటియు నాయకులు ఏ.కేశవులు ఈ ధర్నాలో పాల్గొని మద్దతు తెలియజేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ టి.వాసుదేవరావు, కె.రాధాకృష్ణయ్య, గూడూరు టౌన్ నాయకులు టి.భగవాన్‌బాబ్జీ, జి.వెంకటరత్నం, జి.సుధీర్, కె.అనిల్‌కుమార్, ఏ.హరిబాబు, పి.పురుషోత్తమరావు, శశికళ, భారతి, ఏ.శ్రీనివాసులు పాల్గొన్నారు.

### చిత్తూరు జిల్లా

**తిరుపతి :** మున్సిపల్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తిరుపతి పురపాలక కార్యాలయం ఎదుట యుటియఫ్ తిరుపతి నగర శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13న ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. యుటియఫ్ జిల్లా కోశాధికారి యం.జనార్ధన్‌రెడ్డి ప్రారంభించగా ముఖ్య అతిథులుగా కందారపు మురళి, నవీన్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై. శ్రీనివాసులు రెడ్డి, జిల్లా యుటియఫ్ ప్రధానకార్యదర్శి ఎన్.గుణశేఖర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు జిల్లా యూనిట్‌గా చేస్తామని, సర్వీస్ రూల్స్ నెపంతో రేషనలైజేషన్ చేసి ఉపాధ్యాయ పోస్టుల్లో పెద్దఎత్తున కోత విధించే ఆలోచన ప్రభుత్వం దృష్టిలో వున్నదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే ధోరణితో వ్యవహరిస్తు న్నాయని, పేద విద్యార్థులు చదివే మున్సిపల్ పాఠశాలలను కార్పొ రేటీకరణ చేసే ఆలోచన మంచిదికాదని, భవిష్యత్తులో ఉపాధ్యాయులు ఉద్యమ బాట పడతారని, వీరి వ్యతిరేకతను చవిచూడవలసి వస్తుందని హెచ్చరించారు.

మున్సిపల్ విద్యకోసం పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, జనావాసాలున్న చోట పాఠశాలలను ప్రారంభించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా సౌకర్యాలు కల్పించాలని, పిఎఫ్ పునరుద్ధరించాలని, అన్ని హంగులున్న పాఠశాలలుగా తీర్చిదిద్దాలని వక్తలు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు కె.వరలక్ష్మి, జిల్లా కార్యదర్శి డి.నిర్మల, నగర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గోపాల్, ముని రామయ్య, బండి మధుసూదన్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, నారాయణస్వామి, విజయకుమారి, కవిత, రవికుమార్, రమణమ్మ, మోహన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కడప జిల్లా

కడప : మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కడప కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఫిబ్రవరి 12న ధర్నా జరిగింది. ఈ ధర్నాలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ఓబుల్‌రెడ్డి, బి.లక్ష్మిరాజ మాట్లాడారు. కార్పొరేషన్ పరిధిలో పాఠశాలల్లో వున్న ఖాళీలను, మెరిట్-కమ్-రోస్టర్ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలి. ప్రమోషన్స్ ఆలస్యం కావటం వలన పాఠశాలల్లో విషయ నిపుణుల కొరత ఉందన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులందరికి పిఎఫ్ ఖాతాలను తెరవాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్‌రూల్స్ లేకపోవటం వలన బదిలీలు, ప్రమోషన్స్‌లో అనేక ఇబ్బందులు వస్తున్నాయి. అందువలన సర్వీస్ రూల్స్ రూపొందించి వాటిపై ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘ నాయకులతో చర్చించి విడుదల చేయాలని కోరారు. ప్రత్యేక విద్యా విభాగం మున్సిపల్ కార్యాలయం మొదలు రాష్ట్ర స్థాయి వరకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నాలో జిల్లా కార్యదర్శులు కె.గంగన్న, డి.రూతు ఆరోగ్యమేరి, వై.రవికుమార్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ.డి.దేవదత్తం, ఆడిట్ మెంబర్ రామాంజనేయులు, మండల నాయకులు సి.వి.రమణ, రమణ, రషీ వుద్దీన్, నగరశాఖ నాయకులు లక్ష్మినారాయణ, మొయినుద్దీన్, లింగా రెడ్డి తదితులు పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు :** మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 13వ తేదీన ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు లోకేశ్వర రెడ్డి, పీతాంబరరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్ఎస్ రాజు యాదవ్, రఫీవుద్దీన్, నాగభూషణం, ప్రభాకర్, చిట్టిబోయిన శివరామయ్య, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవీంద్రుడు, ఉపేంద్ర తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

పురపాలక పాఠశాలల్లో సంస్కరణలు చేపట్టేముందు విస్తృత చర్చ జరగాలి, పురపాలక విద్య కోసం పటిష్టమైన యంత్రాంగాన్ని ప్రత్యేకంగా ఏర్పరచాలి, రాష్ట్ర, జిల్లా, మున్సిపల్ స్థాయిలో విద్యాధికారుల్ని నియమించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలకోసం విశాఖలో ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ భిక్షాటన

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నాలుగు నెలల జీతాల బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతూ విశాఖపట్నం యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ భిక్షాటన చేశారు. ఫిబ్రవరి 3న ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ మాట్లాడుతూ దేశానికి జ్ఞానభిక్ష పెట్టే ఉపాధ్యాయులకు భిక్షాటన చేసుకోవాల్సిన దుస్థితి కల్పించడం శోచనీయమన్నారు. అన్ని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు ఐక్య వేదికను నిర్మించుకోవాలని, ఎయిడెడ్ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఎ.ఆర్.కె.ప్రసాద్, జిల్లా కోశాధికారి టి.అప్పారావు, కార్యదర్శులు ఎస్.నాగరాజు, జాకిర్ అలీ, నగర కమిటీ నాయకులు ఎం.వి.శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో ఎయిడెడ్ ఉపాధ్యాయులు, నక్కపల్లి, ఆనందపురం మండలాల నుండి ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మద్దతుగా ఈ భిక్షాటన కార్యక్రమంలో పాల్గొన్నారు.

### 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు విడుదల

**విజయనగరం జిల్లా పార్వతీపురం :** విజయనగరం జిల్లా పార్వతీపురం కలెక్టర్ కార్యాల యంలో యుటియఫ్ రూపొందించిన ఎస్ఎస్‌సి మోడల్ టెస్టు పేపర్లను ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా ఫిబ్రవరి 15న ఆవిష్కరించారు. ఈ టెస్టు పేపర్లు ఉపయుక్తంగా ఉంటాయని, ఉత్తీర్ణత, నాణ్యత కోసం యుటియఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. యుటియఫ్ నాయకత్వం ఐటిడిఏ పిఓను కలిసి ఆశ్రమ పాఠశాలలకు అవసరమైన పుస్తకాలను కొనుగోలు చేయాల్సిందిగా కోరింది. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ కేశవ్‌బాలాజీ, కాకినాడ విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్నకుమార్, జిల్లా డిఇఓ జి.కృష్ణారావు, డెప్యూటీ డిఇఓ జి.నాగమణి, టి.కె.వి.సత్యన్నారాయణ, ఐటిడిఏ డిడి ఎన్. రమణరాయుడు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జిల్లా అధ్యక్షులు ఎస్.మురళీమోహన్, జిల్లా కార్యదర్శి టి.రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.భాస్కరరావు, కృపానందం, పి.లక్షుల నాయుడులు పాల్గొన్నారు.

**కడప జిల్లా నందలూరు :** యుటియఫ్ కడప జిల్లా నందలూరులో 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు ఫిబ్రవరి 18న యుటియఫ్ నాయకులు విడుదల చేశారు. స్థానిక ప్రతిభా హైస్కూల్ యందు జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న యుటియఫ్ నాయకులు రవూఫ్‌భాష, రమేష్, మస్తాన్‌రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరముల నుండి రాష్ట్రంలోని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విషయ నిపుణులచే ఈ పుస్తకం తయారు చేయబడి అతితక్కువ ధర 50/-కే విద్యార్థులకు అంద జేస్తున్నామని తెలిపారు. ఈ పుస్తకంలో ప్రతి సబ్జెక్టుకు ప్రతి పేపర్‌కు మూడేసి మాదిరి ప్రశ్నాపత్రాలు - జవాబులు ఉంటాయని, సాధారణ విద్యార్థికి సిసిఇ విధానంలో విషయం వుంటుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో సులభంగా పాస్ కావడానికి అనువుగా ముద్రించ బడినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు శామ్యూల్, కృపానందం, పిచ్చయ్య, హరినాథ్, విజయ్ పాల్గొన్నారు.

**వేంపల్లి :** యుటియఫ్ కడప జిల్లా వేంపల్లి మండలం పాములూరు పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు యుటియఫ్ మోడల్ ప్రశ్నా పత్రాలను ఆవిష్కరించారు. వేంపల్లి యుటియఫ్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న దాత వైకాపా నాయకులు రామగంగిరెడ్డి మరియు ప్రధానోపాధ్యాయులు రమణ, మహేశ్‌బాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

## ఏపియుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులకు 'ఆన్‌డ్యూటీ' ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**A B S T R A C T**

General Administration (Services Welfare) Department – Andhra Pradesh Civil Services Joint Staff Council (State level) on Staff side - Sanction of 'Other Duty' facility to the Office Bearers of the Permanent Member Associations of A.P. Civil Services Joint Staff Council (State level) for the Calendar year 2015 - Sanction – Orders - Issued.

**GENERAL ADMINISTRATION (Ser.Welfare) DEPTT**

**G.O.RT.No. 430** **Dated: 11.02.2015.**

**Read the following:-**

1. G.O.Ms.No.202, G.A.(SW) Department, dated 04.05.1999.
2. G.O.Rt.No.716, G.A.(SW.I) Department, dated 19.02.2014.
3. G.O.Rt.No.1136, G.A.(SW.I) Department, dated 20.03.2014.
4. G.O.Rt.No.1188, G.A.(SW.I) Department, dated 24.03.2014.
5. G.O.Rt.No.1476, G.A.(SW.I) Department, dated 16.04.2014.
6. G.O.Rt.No.1896, G.A.(SW.I) Department, dated 09.05.2014.
7. G.O.Rt.No.2305, G.A.(SW.I) Department, dated 30.05.2014.
8. G.O.Rt.No.2435, G.A.(SW) Department, dated 24.06.2014.
9. G.O.Rt.No.2630, G.A.(SW) Department, dated 17.07.2014.
10. G.O.Rt.No.2704, G.A.(SW) Department, dated 25.07.2014.
11. G.O.Rt.No.3721, G.A.(SW) Department, dated 13.11.2014.
12. G.O.Rt.No.3794, G.A.(SW) Department, dated 20.11.2014.
13. G.O.Rt.No.3871, G.A.(SW) Department, dated 28.11.2014.
14. From the President/General Secretary, A.P.N.G.O.s Association, Representation dated 26.12.2014 and other Seven (7) Permanent Member Associations in the A.P. Civil Services Joint Staff Council (State level).

***

**O R D E R:**

In pursuance of the orders issued in the G.O 1st read above, Government have framed certain Rules to the Constitution of the Andhra Pradesh Civil Services Joint Staff Council (State level) and accordingly, every year Government have reconstitutes the Andhra Pradesh Civil Services Joint Staff Council (State level). In the G.Os 2nd to 13th read above, Government by pending reconstitution of the A.P. Civil Services Joint Staff Council (State level) have sanctioned 'Other Duty' facility for the Office Bearers of the Member Associations of the A.P. Civil Services Joint Staff Council (State level) for the Calendar year 2014, on full time basis by keeping the post held by the Office Bearers nominated on the A.P. Civil Services Joint Staff Council vacant and allowing him/them to draw the pay and allowance from his/ their parent Department. On the same analogy, A.P. Civil Services Joint Staff Council (State level) for the calendar year 2015, may have to be reconstituted.

2. In the reference 14th read above, the President/General Secretary, A.P.N.G.O.s Association and other seven (7) Permanent member Associations in the A.P. Civil Services Joint Staff Council (State level), have requested the Government for sanction of Other Duty facility for the calendar year 2015, for the period from 01.01.2015 to 31.12.2015. The other member Associations, those who are eligible to nominate in the A.P. Civil Services Joint Staff Council (State level) on rotation basis for the calendar year 2015, have not yet represents the Government in this regard, except A.P. Panchayat Raj Class IV Employees Union.
3. Government after careful examination of the matter hereby accord sanction for 'Other Duty' facility to the Principal Office Bearers of the following Permanent Member Associations by pending reconstitution of Andhra Pradesh Civil Services Joint Staff Council (State level) for the calendar year 2015, for the period as indicated against each Member Association on full time basis, by keeping the post / posts held by him / them vacant and allow him /them to draw pay and allowances from his/ their respective parent Department:

| Sl. No | Name of the member Association in the A.P. Civil Services Joint Staff Council (State level) | Office Bearer eligible for O.D. facility | O.D. facility for the period |
|---|---|---|---|
| 1. | A.P. Non-Gazetted Officers' Association. | 1. State President.<br>2. State General Secretary. | 01.01.2015 to 31.12.2015 |
| 2. | A.P. Secretariat Association | 1. President. | 01.01.2015 to 31.12.2015 |
| 3. | A.P. Revenue Services Association | 1. State President. | 01.01.2015 to 31.12.2015 |
| 4. | A.P. Government Vehicles Drivers Central Association | 1. State President. | 01.01.2015 to 31.12.2015 |
| 5. | A.P. United Teachers Federation | 1. State President.<br>2. State General Secretary | 01.01.2015 to 13.12.2015 |
| 6. | A.P. Teachers Federation (APTF), 1938 | 1. State President<br>2. State General Secretary | 01.01.2015 to 31.12.2015 |
| 7. | State Teachers Union, A.P. | 1. State President<br>2. State General Secretary | 01.01.2015 to 01.06.2015 |
| 8. | Progressive Recognized Teachers Union, A.P. | 1. State President<br>2. State General Secretary | 01.01.2015 to 31.12.2015 |

4. In respect of other member Associations, those are included in the A.P. Civil Services Joint Staff Council (State level) on rotation basis for the calendar year 2015, the 'Other Duty' facility will be provided, after receipt of information from them.
5. The Departments of Secretariat / Heads of Departments concerned shall take necessary action accordingly.
6. Copy of this order is available on Internet and can be accessed at address http://www.ap.gov.in/goir.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**D.KADMIEL**

SECRETARY TO GOVERNMENT (SERVICES)

***

## ప్రభుత్వ పాఠశాలల్లో భాషా పండితుల పదోన్నతులకు పిజి అర్హత తొలగింపు ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Andhra Pradesh School Educational Subordinate Service Rules for the posts of teachers in Government Schools in Andhra Pradesh – Adhoc Rules – Amendment – Orders – Issued.

**EDUCATION (SER.II) DEPARTMENT**

**G.O.Ms.No.15** **Dated:07.02.2015**

**Read the following:-**

1. G.O. Ms. No. 11, School Education (Ser.II) Department, dated:23.01.2009.
2. From the Commr. & Dir. of School Education, A.P., Hyderabad, letter Rc. No. 882/D1-4/2012, dt. 07.02.2013, 28.02.2013 and 18.10.2013.

***

**ORDER:**

In the circumstances reported by the Commissioner & Director of School Education, A.P., Hyd in the reference 2nd read above, Government after careful examination of the matter, have decided to amend the adhoc rules issued in the GO 1st read above, deleting PG (optional qualification) in respect of School Assistant (Telugu, Urdu, Kannada, Oriya, Marathi, Gujarati, Tamil, Bangla, Sanskrit and Arabic).

2. Accordingly, the following notification shall be published in the Andhra Pradesh Gazettee:

**NOTIFICATION**

In exercise of the powers conferred by Section 78 and Section 99 of the Andhra Pradesh Education Act, 1982 (Andhra Pradesh Act, 1 of 1982), and proviso to article 309 of the Constitution of India, the Governor of Andhra Pradesh hereby make the following amendment to the Adhoc Rules issued in G.O.Ms.No.11, School Education (Ser.II) Department, dated: 23.01.2009.

This amendment shall come into force with immediate effect.

**AMENDMENT**

In Adhoc Rule 5, the words "or a PG Degree" occurred at column 4 (qualification) against Category 6, 8, 9, 10, 11, 12, 13, 14, 15 and 16 of Class I, shall be deleted.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**R.P. SISODIA**

SECRETARY TO GOVERNMENT

***

## జిల్లా పరిషత్ పాఠశాలల్లో భాషా పండితుల పదోన్నతలకు పిజి అర్హత తొలగింపు ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Andhra Pradesh School Educational Subordinate Service Rules for the posts of teachers in Mandal PrajaParsihad and Zilla PrajaParsihad Schools in Andhra Pradesh – Adhoc Rules – Amendment – Orders – Issued.

**EDUCATION (SER.II) DEPARTMENT**

**G.O.Ms.No.16** **Dated:07.02.2015**.

**Read the following:-**

1. G.O. Ms. No. 12, School Edn. (Ser.II) Deptt, dt. 23.01.2009.
2. From the Commr. & Dir. of School Education, A.P., Hyd., letter Rc. No. 882/D1-4/2012, dt. 07.02.2013, 28.02.2013 and 18.10.2013.

***

**ORDER:**

In the circumstances reported by the Commissioner & Director of School Education, A.P., Hyd in the reference 2nd read above, Government after careful examination of the matter, have decided to amend the adhoc rules issued in the GO 1st read above, deleting PG (optional qualification) in respect of School Assistant (Telugu, Urdu, Kannada, Oriya, Marathi, Gujarati, Tamil, Bangla, Sanskrit and Arabic).

2. Accordingly, the following notification shall be published in the Andhra Pradesh Gazettee:

**NOTIFICATION**

In exercise of the powers conferred by Section 78 and Section 99 of the Andhra Pradesh Education Act, 1982 (Andhra Pradesh Act, 1 of 1982), and proviso to article 309 of the Constitution of India, the Governor of Andhra Pradesh hereby make the following amendment to the Adhoc Rules issued in G.O.Ms.No.12, School Education (Ser.II) Department, dated: 23.01.2009.

This amendment shall come into force with immediate effect.

**AMENDMENT**

In Adhoc Rule 5, the words "or a PG Degree" occurred at column 4 (qualification) against Category 6, 8, 9, 10, 11, 12, 13, 14, 15 and 16 of Class I, shall be deleted.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**R.P. SISODIA**

SECRETARY TO GOVERNMENT

***

## 6వ రోస్టర్ పాయింట్‌కు అమెండ్‌మెంట్ ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Department for Women, Children, Disabled & Senior Citizens – Change of 6th Roster Point reserved for Blindness or Low Vision (Women) to Blindness or Low vision (Open) and 106th Roster Point reserved for Blindness or Low Vision (Open) to Blindness or Low Vision (Women) – Amendment – Orders – Issued.

**DEPARTMENT FOR WOMEN, CHILDREN, DISABLED & SENIOR CITIZENS (PROG.II)**

**G.O.MS.No. 3** **Dated:12-02-2015**

**Read the following:**

1. G.O.Ms.No.23, Dept. for Women, Children, Disabled & Sr.Citizens (DW), dt.26.05.2011.
2. Representation from the President, Visually Challenged Employees Association, Vijayawada, Krishna District. Dt.23.07.2012.
3. From the Director, Welfare of Disabled & Senior Citizens, Hyderabad, Lr.No.C2/3567/2012, dt.17.10.2012.

*****

**ORDER**:

In the circumstances reported by the Director, Welfare of Disabled & Senior Citizens, Hyderabad in the letter 3rd read above, the Government hereby make the following amendments to the G.O.Ms.No.23, Department for Women, Children, Disabled & Senior Citizens (DW), Dt:26.05.2011.

**AMENDMENTS**

In the said G.O. in para 6, -

(1) under item (iii), in the Table thereunder,

(a) In the cycle 1 to 100, under roster point 6, for the word, 'Women' the word 'open' shall be substituted.

(b) In the cycle 101-200, under roster point 106, for the word 'open', the word 'woman' shall be substituted,

(2) (a) the "*Illustration 1 for Para 6 (iv)*", shall be read as "*Illustration 2*".

(b) In the Illustration 2 so amended, in clause (a), for the expression *'in the case of 6th roster point*', the expression '*similarly in the case of 106th roster point*' shall be substituted.

(3) (a) the ' *Illustration 2*', shall be read as, *'Illustration 1 for Para 6 (iv)*'

(b) In the Illustration 1 so amended,

(i) in clause (a), the word, '*similarly*' shall be omitted.

(ii) for clause (d), the following clause shall be substituted namely:-

(d) for the other roster points reserved for three categories of persons with disabilities other than women viz., Roster points 6, 56, 156, 206 and 231 the same procedure explained above at (a) to (c) shall be followed".

2. The General Administration (Ser.D) Dept., shall issue necessary amendments to the A.P. State & Subordinate Service Rules, 1996 accordingly. p.t.o.
3. All the Departments of Secretariat, Heads of Departments and all Officers concerned are requested to implement the above orders.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**NILAM SAWHNEY**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

## పాఠశాలల పనివేళలు మార్పు ఉత్తర్వులు

## PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EUDCATION :: AP:: HYD

**Rc.No.36/A&1/2014 Dt.07.02.2015**

**Sub:** O/o Commissioner of School Education A.P. Hyd. - Right to Education Act. - 2009 - implementation of School Timings as per RTE guidelines - Modified School Timings Communicated - Reg.

**Red :** 1. CSE Rc.No.141/B1/SCERT/2014, Dt.11.08.2014.
2. Note from CM Office CMP No.70/JS/2015, Dt.14.02.2015.

***

The attention of the all Regional Joint Director of School Education and District Educational Officers in the State are infomred that in partial modification of the orders issued in the reference 1st read above the School Timings are modified as follows.

| Classes | Existing School Timings | Modified School Timings |
|---|---|---|
| Primary - I To V | 9.00 to 4.00 | 9.00 to 3.45 |
| Upper Primary - VI to VIII | 9.00 to 4.30 | 9.00 to 4.10 |
| High School VI to X | 9.00 to 4.30 | 9.30 to 4.45 |

Therefore all Regional Joint Director of School Education and District Educational Officers in the state are requested to take neceesary

**V.S.BHARGAVA**
for Commissioner of School Education

***

## మోడల్ స్కూల్ టీచర్ల పోస్టింగ్ ఉత్తర్వులు

## PROCEEDINGS OF THE DIRECTOR, RMSA/ A.P.MODELSCHOOLS, HYDERABAD.

**Rc.No.260/Bl/ APMS/RMSA/2014 Dated: 12-02-2015**

**Sub:-** A.P .Model Schools - Recruitment 2012 - TGTs Recruitment - Re-issue of places to working teachers and to newly selected teachers-Judgment in W.P.No.20285/2014 dated 23-12- 2014 - Implementation - Opening of Web pages to receive web options 18-02-2015 to 27- 02-2015 -Action to be taken - Reg.

**Ref:** 1. Revised selection list of TGTs-2014.
2. Judgment of the Hon'ble High Court of Judicature at Hyderabad for the State of Telangana and State of Andhra Pradesh in W.P.No.20285/2014 dated 23-12-2014.

***

The attention of the Principals of A.P. Mod~I Schools in the state is invited to the reference 2nd read above wherein the Hon'ble High Court of Judicature for the State of Telangana and State of Andhra Pradesh at Hyderabad have issued the following Judgment dated 23-12-2014 in the said W.P.No.20285/2014 and batch:

"…. that the respondents can fill up the vacancies in all the schools but they are directed to allot the places to the candidates In both the merit lists in accordance with their merit and also basing on the choice exercised by them. ... but the respondents are directed to follow the merit lists as well as the web options exercised by the candidates In both the merlf lists and issue fresh posting orders strictly in accordance with merit. ..."

In view of the above, all the working TG teachers in A.P. Model Schools are here by direcJed to exercise their web options from 18.02.2015 to 27.02.2015 in APMS website. If any teacher fails to exercise web option on any reason what so ever it may be, it will be at his/her risk only and th Place will be allotted from the left over vacancies and is binding on the individual to join at the allotted place.

It is also informed that the selection of places will be strictly on the rank secured in the selectiJn list only. The working teachers on receiving the fresh posting order has to get relieved at the workinglplace on 03.04.2015 an:d has to join at the place of posting immediately and the newly selected cand·dates also join at the places allotted to them on 03.04.2015. Hence, al the Principals of the A.P. Model Schools are directed to bring this information Io the notice of all work ng TG teachers in the schools immediately under acknowledgement and preserve the same in their ffice, so as to enable them to exercise web option as per judgment in W.P.No.20285/2 14 and batch dated 23.12.2014.

**Ch.Pullaiah**
Director, RMSA / APMS, Hyd

***

## మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఏప్రిల్ 30వరకు పొడిగింపు ఉత్తర్వులు

## GOVERNMENT OF ANDHRA PRADESH ABSTRACT

Health, Medical & Family welfare – Employees Health scheme and Medical Reimbursement system under APIMA Rules 1972 – Further extension – Orders – Issued.

**HEALTH MEDICAL AND FAMILY WELFARE (I.1) DEPTT**

**G.O.Rt.No.113 Dated. 28-02-2015**

**Read the following:**

1. G.O.Ms.No.159, HM&FW(I.) Dept., dt.22-12-2014.
2. Representation from the Chairman, JAC, Employees, Teachers, Workers and Pensioners, Andhra Pradesh, Dated .25-02-2015.

***

**O R D E R:**

In the Government orders 1st read above, following orders were issued in para 3 of (v) in respect of Employees Health Scheme.

"The Employees Health scheme and medical reimbursement system under APIMA Rules, 1972 shall run parallel till 28-02-2015 and the medical claims of the employees / pensioners under reimbursement system shall be processed in accordance with the APIMA Rules, 1972 and the orders issued thereunder"

2. In the letter 2nd read above the Chairman, Joint Action Committee, Employees, Teachers, Workers and Pensioners, Andhra Pradesh has requested Chef Secretary to Government to extend the above provision upto 30-4-2015 along with Employees Health Scheme in parallel.
3. Government after careful examination hereby extend the reimbursement facility as indicated para 3 of (v) in the G.O. 1st read above upto 30-4-2015.
4. All concerned are requested to take necessary action accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**L.V.SUBRAHMANYAM**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***